www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 14   సంచిక : 320   గురువారం, జూలై 31, 2025, పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad


రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## స్థానిక విజయం లక్ష్యంగా
# కాంగ్రెస్ వ్యూహం

**బిసి రిజర్వేషన్ల బిల్లు**
**గట్టెక్కితేనే నెరవేరనున్న లక్ష్యం**
**పార్టీలో ఉత్సాహం నింపేందుకు**
**నేటి నుంచి మీనాక్షి పాదయాత్ర**





రంగారెడ్డి,జూలై30: బిసి రిజర్వేషన్లు ప్రకటించినా..రాష్ట్రపతి ఇంకా ఆమోదించలేదు. దీనిపై కేంద్రాన్ని నిందిస్తూ కాంగ్రెస్ ఉద్యమకార్యాచరణకు సిద్ధం అవుతోంది. ఢిల్లీలో ఆందోళన చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. 42శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోంది. బిజెపి మాత్రం ఇది ఆమోదయోగ్యం కాదనిచెబుతోంది. అందులో ముస్లిం రిజర్వేషన్లు తొలగించాలని చెబుతోంది. మొత్తంగా ఎవరి రాజకీయం వారిది. ఎవరి ఆలోచన వారిది. ఈ క్రమంలో ఆర్డినెన్స్ పాస్ కాకుంటే.. మావ్యూహం మాకుందని సిఎం రేవంత్ పదేపదే చెబుతున్నారు. అదేంటన్నది ఇప్పుడే తెలియదు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని పట్టుదలతో కాంగ్రెస్ పనిచేస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు సందేశాలు వెళ్లాయి. మరోవైపు ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ జూలై31 గురువారం నుంచి పాదయాత్రకు సిద్ధం అవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టు-కుని ఈ నెల 31 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర, పల్లె నిద్ర, శ్రమదానం చేయడానికి త్రిముఖ వ్యూహాన్ని ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే మిగతాది 2లో...

## ఉగ్రవాదం వీడితేనే
# పాక్‌కు సింధుజలాలు

◆ కీలక ప్రకటన చేసిన విదేశాంగ మంత్రి జై శంకర్
◆సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని వెల్లడి
◆నీరు, రక్తం కలిసి ప్రవహించవని పునరుద్ఘాటన
◆నెహ్రూ హయాంలో జరిగిన తప్పిదాలను మార్చవచ్చని మోదీ నిరూపించారని వ్యాఖ్య



న్యూఢిల్లీ, జులై 30: పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని ఆయన పునరుద్ఘాటించారు. బుధవారం నాడు రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడే వరకు ఈ నిలిపివేత కొనసాగుతుందని తేల్చి చెప్పారు.సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో అధికారంలో ఉన్న పాలకులు భారత రైతుల ప్రయోజనాల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. మిగతాది 2లో...

# మరో ఎన్‌కౌంటర్...

**జమ్మూకశ్మీర్‌లో**
**ఇద్దరు ఉగ్రవాదులు హతం**

పూంచ్ సెక్టార్‌లో ఉదయం ఎన్‌కౌంటర్
ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు కాల్పులు
ఇద్దరు ముష్కరులు హతం.. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా అనుమానం


2లో.



## నింగిలోకి జిఎస్ఎల్‌వి-ఎఫ్6..

**నిసార్ ప్రయోగం సక్సెస్**

శ్రీహరికోట, జులై 30: భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో ప్రయో గాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. నిసార్ ఉపగ్రహాన్ని మోసుకెళ్తున్న జిఎస్-ఎల్‌వి-ఎఫ్6 రాకెట్ మిగతా2లో...

## రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్
# ఏర్పాటు

**కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు**
**అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు**



/హైదరాబాద్,జూలై30: రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు- చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు- చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ మిగతా2లో...

## ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలి

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్


2లో.

## తమిళనాడు బిజెపి ఉపాధ్యక్షురాలిగా ఖుష్బూ


2లో.



## 12 బాక్సుల్లో రూ.11 కోట్లు
2లో.

శంషాబాద్ సమీపంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్ లో సిట్ అధికారులు సోదాలు
ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో హైదరాబాద్ నగరంలోని సోదాలు

## భారత్‌కు సునామీ ముప్పు లేదు..

భూకంపం తీవ్రతతో రష్యా, జపాన్, అమెరికా తీర ప్రాంతాలను తాకిన సునామీ
భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు
భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని ఇన్‌కాయిస్ స్పష్టీకరణ


2లో.

# భారత్‌కు సునామీ ముప్పు లేదు..

**భూకంపం తీవ్రతతో రష్యా, జపాన్, అమెరికా తీర ప్రాంతాలను తాకిన సునామీ**

**భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు**

**భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని ఇన్‌కాయిస్ స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ, జులై 30:** రష్యాను భారీ భూకంపం కుదిపేసిన విషయం తెలిసిందే. రష్యా తీరంలోని కంచట్కా ద్వీపకల్పంలోని పెట్రోపావ్లోవ్స్క్ తూర్పు దిశగా 136 కిలోమీటర్ల దూరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రతను 8.8గా గుర్తించారు. ఈ భూకంపం తీవ్రతతో రష్యాతో పాటు జపాన్, అమెరికా తీర ప్రాంతాలను సునామీ తాకింది.ఈ క్రమంలో భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఇన్‌కాయిస్ (ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్) స్పందించింది. భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని స్పష్టం చేసింది. హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదని తెలిపింది. ఈ మేరకు ఇన్‌కాయిస్ 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్టు చేసింది. "కంచట్కా తూర్పు తీరంలో 8.8 తీవ్రతతో భూకంపం వచ్చింది. అనంతరం సునామీ తాకింది. అయితే, దీని కారణంగా భారత్‌కు సునామీ ముప్పు లేదు. హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదు" అని ఇన్‌కాయిస్ తన ట్వీట్‌లో రాసుకొచ్చింది. ఇక, ఈ భూకంపం తర్వాత రష్యా, జపాన్‌తో పాటు ఉత్తర పసిఫిక్‌లోని పలు తీరప్రాంతాలను సునామీ తాకింది. అమెరికాలోనూ హెచ్చరికలు ఇచ్చారు. హవాయి ద్వీపంలో అప్రమత్తత ప్రకటించారు.

# ఉగ్రవాదం వీడితేనే పాక్‌కు సింధుజలాలు

(మొదటి పేజీ తరువాయి)

నెహ్రూ హయాంలోని తప్పిదాలను సరిదిద్దలేమని గతంలో 60 ఏళ్లు పాలించిన వారు చెబుతూ వచ్చారని, అయితే మోదీ ప్రభుత్వం వాటిని మార్చవచ్చని నిరూపించిందని అన్నారు.ఆర్టికల్ 370 రద్దు, సింధూ జలాల ఒప్పందంపై తీసుకున్న చర్యలు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందానికి అవసరమైన మార్పులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను ఐక్యరాజ్యసమితి తొలిసారి తన నివేదికలో ప్రస్తావించిందని ఆయన గుర్తు చేశారు.

# మరో ఎన్‌కౌంటర్..

**జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం**

**/న్యూఢిల్లీ,జులై 30:**జమ్మూకశ్మీర్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. పూంచ్ సెక్టార్‌లో ఈ రోజు ఉదయం చోటుచేసుకున్న ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరులను ఆపరేషన్ మహాదేవ్ ద్వారా హత మార్చిన రోజుల వ్యవధిలోనే ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం గమనార్హం.పూంచ్ సెక్టార్‌లోని జెన్ ప్రాంతంలో కంచె వెంబడి బుధవారం ఉదయం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు వెంటనే కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో ఇద్దరు ముష్కరులు హతమయ్యారు. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించింది.కాగా, సోమవారం ఉదయం దాచిగామ్ నేషనల్ పార్క్ సమీపంలో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. ఉదయం 11.30 గంటల సమయంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించిన భద్రతాదళాలు.. మెరుపు వేగంతో కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఉగ్రవాది సులేమాన్ షాతో పాటు పహల్గాం దాడికి కారణమైన మరో ఉగ్రవాది యాసిర్ హతమైనట్లు అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో మరో ఉగ్రవాది అబూ హామ్‌జా కూడా హతమైనట్లు పేర్కొన్నారు. వీరందరూ విదేశీ ఉగ్రవాదులేనని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్ముకశ్మీర్ పోలీసులు పాలుపంచుకొన్నట్టు పేర్కొన్నారు.

# నింగిలోకి జిఎస్ఎల్వి-ఎఫ్6..

(మొదటి పేజీ తరువాయి)

విజయ వంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. నిసార్ ఉపగ్రహాన్ని అనుకున్న సమయంలో నిర్ణీత కక్ష్యలోకి జిఎస్ఎల్వి-ఎఫ్6 ప్రవేశపెట్టింది. ఈ ప్రయోగం కోసం 27 గంటల 30 నిమిషాల పాటు కౌంట్‌డౌన్ జరిగింది.'నిసార్' భూమిని అత్యంత ఖచ్చితత్వంతో స్కాన్ చేయగలగే శాటిలైట్. దీని బరువు 2,393 కిలోలు. ఇస్రో, నాసాలు సంయుక్తంగా ఈ శాటిలైట్‌ని రూపొందించాయి. 12 రోజుల్లో భూమిని నిసార్ మ్యాపింగ్ చేయగలదు. ఈ శాటిలైట్ డేటా కోసం 80 సంస్థలు ఒప్పందాన్ని చేసుకున్నాయి. ఈ శాటిలైట్‌లో 12 మీటర్ల ప్రత్యేక రాడార్ యాంటినా ఉంది. నిసార్ హై రెజిల్యూషన్ ఫోటోలను అందిస్తుంది. ఈ ఏడాదిలో నిసార్ సేవలు అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది.

# తమిళనాడు బిజెపి ఉపాధ్యక్షురాలిగా ఖుష్బూ

**తమిళనాడు, జులై 30:** ప్రముఖ నటి, బిజెపి నాయకురాలు ఖుష్బూ కు పార్టీలో కీలక పదవి దక్కింది. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యం లో పార్టీ ఆమెను రాష్ట్ర బిజెపి ఉనాధ్యక్షురాలిగా నియమించింది. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అంగీకారంతో కొత్త కార్యవర్గాన్ని నియమించినట్లు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 14 మంది నియమితులు కాగా జాబితాలో ఖుష్బూకు చోటు దక్కింది. అలాగే బిజెపి రాష్ట్రప్రధాన కార్యదర్శులుగా ఐదుగురు, కార్యదర్శులుగా 14 మందితో కూడిన జాబితాను నాగేంద్రన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ఖు ష్బూ ప్రస్తుతం జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా, బిజెపి జాతీయ ఎగ్జిక్యూటివ్ సభ్యురాలిగా ఉన్నారు.



# గొర్రెల స్కామ్‌లో మాజీ మంత్రి తలసాని

**/హైదరాబాద్,జూలై30:**రాష్ట్రంలో సంచలనం రేపిన గొర్రెల పంపిణీ స్కామ్ కేసులో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఓఎస్డీ గుండమరాజు కల్యాణ్ కుమార్‌ను ఇడి అధికారులు బుధవారం తమ అదుపులోకి తీసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 700 కోట్ల గొర్రెల పంపిణీ స్కామ్‌లో మనీ లాండరింగ్ జరిగిందన్న ఫిర్యాదులపై ఇడి సోదాలు నిర్వహించింది. హైదరాబాద్‌లో ఎనిమిది చోట్ల ఇడి సోదాలు చేపట్టింది. ఈ సోదాలలో కల్యాణ్ ఇంట్లో ఇడి అధికారులు పెద్ద మొత్తంలో నగదు , పలు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. నగదు లెక్కించడానికి నోటు లెక్కింపు మెషీన్లను కూడా వినియోగించారు.

# 12 బాక్సుల్లో రూ.11 కోట్లు

**శంషాబాద్, జులై 30:**ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిట్ అధికారులు నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు జరుపుతూ ఈరోజు వేకువజామున భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి సూచనల మేరకు 12 బాక్సుల్లో భద్రపరిచిన రూ.11 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు.కేసులో ఏ40గా ఉన్న వరుణ్ పురుషోత్తం ఇచ్చిన సమాచారం ఆధారంగా శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఉన్న సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో సిట్ అధికారులు తనిఖీలు చేసి ఈ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఏ1 రాజ్ కెసిరెడ్డి ఆదేశాల మేరకు ఏ40 వరుణ్, ఏ12 చాణక్య ఈ రూ.11 కోట్లు దాచినట్లు సిట్ విచారణ సందర్భంలో అంగీకరించారు. 2024 జూన్‌లో ఈ



మొత్తం దాచినట్లుగా అధికారులు గుర్తించారు. నిందితుల సమాచారంతో సిట్ అధికారులు హైదరాబాద్ నగరంలో పది ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నారు.

**విజయవాడ సిట్ కార్యాలయానికి వరుణ్ పురుషోత్తం**

ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఏ40గా ఉన్న వరుణ్ పురుషోత్తంను విజయవాడ సిట్ కార్యాలయానికి తరలించారు. నిన్న దుబాయ్ నుంచి వచ్చిన ఆయనను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఏపీ లిక్కర్ స్కామ్‌లో రాజ్ కెసిరెడ్డి గ్యాంగ్‌లో వరుణ్ పురుషోత్తం కీలక వ్యక్తి. ఆయనపై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ సైతం జారీ చేసింది. వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో మద్యం కుంభకోణానికి చెందిన భారీ నగదు నిల్వల విషయం వెలుగులోకి వచ్చింది. ఆయన వాంగ్మూలం ఆధారంగా హైదరాబాద్ శివారులో పట్టుబడిన రూ. 11కోట్ల నగదును విజయవాడకు చేర్చారు. మరింత సమాచారం కోసం వరుణ్ పురుషోత్తంను సిట్ అధికారులు విచారిస్తున్నారు.

# స్థానిక విజయం లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

(మొదటి పేజీ తరువాయి)

క్వార్టర్‌లో సమావేశమయ్యారు.పది ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జిలు, పార్లమెంటు వారీగా నియమితులైన ఇన్‌ఛార్జిలుగా నియమితులైన ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. పాదయాత్రలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, జన సమీకరణ, భారీ ఏర్పాట్లు-, పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు- చేయడం గురించి మీనాక్షి సూచన చేశారు. ఈ నెల 31న రంగారెడ్డి జిల్లా పరిగిలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రకు ఆమె శ్రీకారం చుట్టనున్నారు. మీనాక్షి నటరాజన్‌తో పాటు- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ నాయకులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లూ పాదయాత్రలో పాల్గొంటారు. దీనిని విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే పార్టీ నాయకులను, కార్యకర్తలు ఆమె పరుగులు పెట్టిస్తున్నారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేవాల మేరకు సెప్టెంబర్‌లోగా స్తానిక ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. అయితే మీనాక్షి పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం ఉపయోగ పడుతుందో చూడాలి.

# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు- విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు- ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ఎ÷-లాంట్స్ ఏర్పాటు- చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

# ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలి:ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్,జూలై30:**రాష్ట్రంలో ఏక్ పోలీస్ విధానం తీసుకువస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏక్ పోలీస్ విధానం అమలుచేయాలని కానిస్టేబుళ్లు గతంలో నిరసన తెలిపారని అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏక్ పోలీసు విధానం కావాలని ఆందోళన చేసిన పదిమందిని పోలీసు ఉన్నతాధికారులు డిస్మిస్ చేశారని అన్నారు. కానిస్టేబుళ్లు తల్లిదండ్రులకు, భార్య, పిల్లలకు దూరంగా ఉండి తెలంగాణ స్పెషల్ పోలీసులు పని చేశారని అన్నారు. స్పెషల్ పోలీసులకు నెలకు ఎనిమిది రోజులు లీవ్ ఉండేదని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నెలకు నాలుగు రోజులు మాత్రమే సెలవు ఇస్తామని చెప్పారని తెలిపారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్‌కు కానిస్టేబుల్స్‌ను పిలిపించి మాట్లాడలేదని, ఎలాంటి విచారణ లేకుండా పదిమంది స్పెషల్ కానిస్టేబుళ్లను డిస్మిస్ చేశారని ఆరోపించారు.పోలీసు శాఖ మిగతా శాఖలకంటే విభిన్నంగా పనిచేస్తుందని



తెలిపారు. తెలంగాణ పోలీసు శాఖకు కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, కమాండ్ కంట్రోల్ రూమ్ ను కేసీఆర్ హయాంలోనే కట్టారని అన్నారు. కానిస్టేబుళ్లను ముందుపెట్టి రాజకీయాలు చేయాలనే ఆలోచన బిఆర్ఎస్‌కి లేదని అన్నారు.

**డిస్మిస్ అయిన కానిస్టేబుళ్ల కుటుంబాలు కేటీఆర్ కలిస్తే తప్పు ఏమిటి..?**

ప్రభుత్వం డిస్మిస్ చేసిన కానిస్టేబుళ్ల కుటుంబాలను కేటీఆర్ కలిస్తే తప్పు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ మానవతా దృక్పథంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. డిస్మిస్ అయిన పదిమంది కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయలేదని, పోలీసు ఉన్నతాధికారులను దూషించలేదని అన్నారు. ఈ వ్యవహారంలో మొత్తం 39 మంది స్పెషల్ కానిస్టేబుల్స్ ను సస్పెండ్ చేశారని అన్నారు. కేసీఆర్ హయాంలో 50 వేల పోలీసు ఉద్యోగాలు ఇచ్చారని గుర్తు చేశారు. స్పెషల్ కానిస్టేబుల్స్ శ్రీమంతులు కాదన్న ఆయన పది కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఏమిటని ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. రూల్స్ ఎగ్జామిన్ చేసి డిస్మిస్ చేసిన పదిమంది స్పెషల్ కానిస్టేబుళ్లను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్పెషల్ కానిస్టేబుల్స్‌పై ఎక్కడ క్రిమినల్ కేసులు బుక్ కాలేదని, రేవంత్ రెడ్డి ప్రతిదాన్ని రాజకీయకోణంలో చూడవద్దని హితవు పలికారు. గర్భిణీ స్త్రీలు సైతం స్పెషల్ కానిస్టేబుల్స్ కోసం రోడ్డు ఎక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో సమస్యలు ఉన్న ప్రతి ఉద్యోగి తెలంగాణ భవన్‌కు రావాలని ఆయన కోరారు.

# ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**

**ఖమ్మం,జూలై30:** రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులని పొందుపరిచామని వెల్లడించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఆరువేల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని చెప్పారు. సున్నా వడ్డీతో 65 లక్షల మంది మహిళలకు రూ. 25 వేల కోట్ల రుణాలు ఇచ్చామని



చెప్పారు. గతంలో డ్వాక్రా గ్రూప్ సభ్యురాలుగా 18 సంవత్సరాలు ఉన్న మహిళలకు మాత్రమే అవకాశం ఇచ్చేవారని.. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు అవకాశం ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలకే తగ్గిస్తూ 60 సంవత్సరాల వయసుని 65వ సంవత్సరాలకు పెంచుతూ జీవో ఇచ్చిందని తెలిపారు. కోటి మంది మహిళలని కోటీ-శ్వరులు చేయటమే మన ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఐదువేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించటం లేదని.. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. పేదల ఇంటి పెద్ద కొడుకు లా తాను ప్రజలతో ఉంటానని హామీ ఇచ్చారు.

# గాజులరామారం లో రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభం





**కుత్బుల్లాపూర్, జూలై 30. (పీపుల్స్ న్యూస్ ) :** గాజులరామారం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, రాష్ట్ర యాదవ కులం పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం లు ముఖ్య అతిధిలుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాళ్లు, వారి శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న దొంగల గ్యాంగ్ అరెస్టు

**రూ.3.5 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం**



**కుత్బుల్లాపూర్, జూలై 30, (పీపుల్స్ న్యూస్ ) :** అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని మొబైల్ ఫోన్లు, వాహనాలను దొంగిలిస్తున్న ఓ దొంగల గ్యాంగ్ను జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. బుధవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్‌బీ డీఐ కనకయ్యలు వివరాలను వెల్లడించారు. కూకట్ పల్లి కి చెందిన ఆర్. వైజయంత్ అలియాస్ వరుణ్ (19), దినబంధు కాలనీ కి చెందిన ఆర్. శివ (21), అంజయ్యనగర్ కు చెందిన ఆర్. నరేష్ నాయక్ అలియాస్ నరేష్ (23) లు ఈ గ్యాంగ్‌కు చెందిన సభ్యులు మద్యం , గంజాయికి బానిసలు. ప్రతిరోజు సాయంత్రం విఘ్నాన్‌పురి కాలనీ మెట్రో స్టేషన్ వెనుక, సంగీత్ నగర్, కూకట్‌పల్లి, జగద్గిరిగుట్ట బస్టాప్ ప్రాంతాల్లో సమావేశమయ్యేవారు. మత్తులో, వారు కూకట్‌పల్లి, జీడిమెట్ల, మాధాపూర్, జెఎన్‌టియు, ప్రశాంత్ నగర్, మూసాపేట్ ప్రాంతాల్లో తిరుగుతూ ఒంటరిగా వెళ్తున్న ప్రజలను లక్ష్యంగా చేసుకొని మొబైల్ లో మాట్లాడుతున్న మహిళలపై దాడి చేసి మొబైల్ ఫోన్లు లాక్కొనేవారు. అలాగే వాహన దొంగతనాలు చిన్నతరహా దొంగతనాలకు పాల్పడేవారు. ఈ నేపథ్యంలో బుధవారం కుత్బుల్లాపూర్ మండలానికి చెందిన డీ. అఖిల అనే యువతి తన పని ముగించుకుని హాస్టల్‌కి వెళ్తుండగా, శాపూర్ నగర్ బస్‌స్టాప్ సమీపంలోని శుభం హోటల్ వద్ద, బ్లాక్ కలర్ బైక్‌పై వచ్చిన ఇద్దరు అన్యుల వ్యక్తులు ఆమెను నెమ్మదిగా వెనుక నుండి తోసి, ఆమె చేతిలో ఉన్న మొబైల్‌ను లాక్కొన్నారు. ఈ ఘటనలో ఆమె కుడి చెవికి గాయమైంది. వెంటనే జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు ఆమె చెప్పిన ప్రకారం బైక్ పై వెనుక కూర్చున్న వ్యక్తి ఎర్ర రంగు షర్టు ధరించి ఉన్నాడని గుర్తించగలదని తెలిపింది. సీనియర్ అధికారుల మార్గదర్శనంలో జీడిమెట్ల పోలీసులు ప్రాంతంలోని అనేక సీసీ టీవి కెమెరాల ఫుటేజ్ విశ్లేషించి, వారి చర్యల పద్ధతి ను పరిశీలించి, పాత కేసుల్లో ఉన్న అనుమానితులను పరిశీలించి, ఈ గ్యాంగ్‌ను గుర్తించి అరెస్ట్ చేశారు. ఈ కేసును సీసీ టీవి ఫుటేజ్ విశ్లేషణ, టెక్నికల్ సర్వైలెన్స్, అనుమానితుల డేటాబేస్ తనిఖీ ద్వారా పోలీసులు చేధించారు ఈ నిందితులు గతంలో కూడా మొబైల్ దొంగతనాలు, వాహన చోరీలు, ఇతర చిన్న నేరాలలో పాలుపంచుకున్నారు. ఈ మేరకు పోలీసులు వారి నుంచి రూ.3.5 లక్షల విలువైన (2) మోటార్ సైకిళ్లు (9) మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఈ కేసును బాలానగర్ ఏసీపీ పీ. నరేష్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో పరిష్కరించారు. ఈ కేసులో చొరవ చూపి నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు సీఐ జీ.మల్లేష్, డీఐ కనకయ్య, డీఎస్ఐ ఎన్.శ్యామ్ ప్రసాద్, ఎఎస్ఐ ఆర్.శ్రీనివాస్ రెడ్డి , కానిస్టేబుల్స్ ప్రేమ్ కుమార్, టీ. నరేష్, రాజ్ కుమార్, సుబ్బారావు, మోహన్ లను అభినందించారు.

# కర్కనాగరాజును అభినందించిన సాంస్కృతిక చైర్మన్ డాక్టర్ గుమ్మడి వెన్నెల



**కూకట్ పల్లి, జూలై 30, (పీపుల్స్ న్యూస్ ) :** ఇటీవల అనెలిప్ గ్రూప్ నుండి సోషల్ సర్వీస్ కేటగిరీ లో కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట్ కు చెందిన కర్కనాగరాజు బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025 అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం తెలంగాణ సాంస్కృతిక చైర్మన్ డాక్టర్ గుమ్మడి వెన్నెల ని మర్యాద పూర్వకంగా వారి ఆఫీస్ లో కలిసారు. అనంతరం కర్కనాగరాజును అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గుమ్మడి వెన్నెల మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవాలందించిన పలువురు ప్రముఖులకు అవార్డు అందజేయగా కార్మిక నాయకులు, పిజెఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు కర్కనాగరాజు కు బ్రాండ్ ఆఫ్ ఇండియా అవార్డు రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తను చేసిన సామాజిక సేవలను గుర్తించి తెలంగాణా రాష్ట్రం నుంచి అవార్డుకు ఎంపిక కావడం ఎంతో అభినందనీయం అని వారు తెలిపారు. పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకా అనేక సేవ కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. తను చేసిన సేవలకు తగిన గుర్తింపు అవార్డు రూపంలో వచ్చిందని ముందు ముందు అనేక అవార్డులు తెచ్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర అధ్యక్షులు వినయ్ కుమార్, కోశాధికారి బాపనపల్లి ప్రమోద్ కుమార్, కార్యదర్శి ప్రభుదాస్, అప్పలరాజు,గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు శాతారీ వినయకుమార్, ఖైరతాబాద్ అధ్యక్షులు సునీల్ కుమార్,కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ షెడ్డు... అధికారుల అడ్డు.!





గతంలో షెడ్డును కూల్చిన తిరిగి నిర్మాణం..!?



## ఒక్కో షెడ్ దగ్గర... లక్షల్లో వసూల్.. వేతనం కంటే... వసూల్ దే పై చేయి..

**కుత్బుల్లాపూర్: జూలై 30 (పీపుల్స్ న్యూస్)**

దుండిగల్, గండి మైసమ్మ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ షెడ్ల వెనుక అధికారులు ఉన్నారా..!? ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తూ వేతనాలు కంటే అక్రమ వసూళ్లే భారీగా వస్తున్నాయా..? అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ఒకటి కాదు రెండు కాదు సంవత్సరం పొడుగునా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ఇదే తంతు కొనసాగుతోందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. తాజాగా దుండిగల్ మున్సిపల్ పరిధిలోని గండి మైసమ్మ నుండి బాచుపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో సరిగ్గా కేఎల్ యూనివర్సిటీ కి ఎదురుగా సర్వేనెంబర్ 434 లో ఓ ప్రబుద్ధుడు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే భారీ సెల్లార్ను నిర్మించాడు. విషయం పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులకు తెలిసినప్పటికీ కూడా తమకేం పట్టదనట్లు వ్యవహరిస్తూ అందినంత వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న ఈ అక్రమ షెడ్డును కొద్దిరోజులు క్రితం అధికారులు పాక్షికంగా కూల్చివేతలు చేశారు. వాస్తవానికి సదరు అధికారులు అక్రమ షెడ్డును కూల్చి వేసేందుకు వెళ్లిన సమయంలోనే సదరు షెడ్ యజమానికి, అధికారులకు మధ్య ఓ రౌండ్ ఫిగర్ వద్ద (పైసలు) ఒప్పందం కుదిరినట్లు తెలుస్తోంది. ఆ కారణంతోనే సదరు షెడ్డును ఎన్ని ఫిర్యాదులు చేసిన కనీసం కదిలించలేకపోతున్నారనే విమర్శ దుండిగల్ మున్సిపాలిటీ అధికారులు మూటకట్టుకున్నారు. బాధ్యత కలిగిన అధికారులుగా వ్యవహరి ంచాల్సిన వారు , అడ్డగోలు సంపాద నలతో అక్రమ వసూలుకు పాల్పడు తున్నట్లు ప్రజలు తేల్చారు.

**అక్రమ షెడ్డు పై చర్యలు ఉండవా...?**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో గండి మైసమ్మ నుండి బాచుపల్లి వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని నిర్మిస్తున్న షెడ్డును అధికారులు అక్రమ షెడ్డుగా గుర్తించి దానిపై గతంలో కూల్చివేతల వేటు వేశారు. కాగా ప్రస్తుతం ఆ షెడ్డు ఎంతో సుందరంగా మారి వ్యాపార కార్యక్రమాలు చేసుకునేందుకు సిద్ధమవుతోంది. అంటే ఒకసారి అక్రమ షెడ్డు అని అధికారులు తేల్చిన తర్వాత... అది ఎలా సక్రమ షెడ్డు అయినదో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం దుండిగల్ మున్సిపాలిటీ అధికారులకు ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు. అధికారులకు లంచాలు ముట్ట చెబితే వాటికి అనుమతి వచ్చినట్లేనని... అదే గనుక పైసలు ఇవ్వకుండా ఒక్క రేకును ఏర్పాటుచేసిన అధికారులు దాన్ని కూల్చివేసేందుకు సిద్ధపడటం సర్వసాధారణమని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా దుండిగల్ మున్సిపాలిటీ అధికారులు తక్షణమే అక్రమ షెడ్పై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.





# సర్వాపూర్ నుండి ఉదయం 9 గంటలకు పోయే నైట్ బస్సు పాత పద్ధతి లో నే హన్మకొండ కు పోవాలి

**ఈ సర్వీస్ పైన ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం విడాలి**
**సిపిఎం నేత గుండెబోయిన రవిగౌడ్**
**సిపిఎం ఆధ్వర్యంలో సర్వాపూర్ అంబేద్కర్ సెంటర్ లో ప్రయాణికులతో ధర్నా**



**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 30 (పీపుల్స్ న్యూస్):** సర్వాపూర్ (ములుగు మండలం ఏజెన్సీ గ్రామాలకు నిరంతరం అందుబాటులో ఉండే అంకన్నగూడెం బస్సు సర్వీస్ లను వరంగల్ 2 డిపో నుండి ఇటీవల పరకాల డిపో కు మార్చడం జరిగిందని మారిన దగ్గరనుండి ఏదో ఒక సాకుతో బస్సు లను గతం లో ఉన్నా విదంగా కాకుండాఉదయం 9 గంటలకు సర్వాపూర్ నుండి హన్మకొండ పోవాల్సి ఉండగా ఆలా పోకుండా ములుగు నుండి పరకాల పోతుందని దింతో హన్మకొండ కు హాస్పిటల్ కుమరియు వివిధ పనుల నిమిత్తం పోయే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నారని సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈమెరకు బుధవారం నాడు సర్వాపూర్ అంబేద్కర్ సెంటర్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్బంగా రవిగౌడ్ హాజరై మాట్లాడుతూ గతం లో ఉన్నా విదంగానే అంకన్నగూడెం బస్సు సర్వీస్ లను నడుపాలని అన్నారు. ఎడు గ్రామపంచాయతీ ల పరిధిలో ని ప్రజలు రోజు జిల్లా కేంద్రం ములుగు కు వస్తుంటారని అలాగే హాస్పిటల్ కు దూర ప్రాంతాలకు పోవటకు ఈ నైట్ హాల్ట్ బస్ హన్మకొండకు పోతే ఉపయోగం ఉండేదనిఅన్నారు. ఆర్టీసీ అధికారులనిర్లక్ష్యం వాళ్ళ తాప కోసారి బస్సు సర్వీస్ లను మారుస్తూ ప్రయాణికులు ఇబ్బందులు పడేలా విదంగా చేస్తున్నారని అన్నారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి ఉదయం 9 గంటలబస్సు హన్మకొండ కు పోయేలా చూడాలని రవిగౌడ్ ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో గుట్ట మీది మునలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండ మీది వెంకటేశ్వర్లు గుండెబోయిన సాంబయ్య.రమేష్. గాజే రామన్న. తిమ్మాపురం సాంబయ్య.ఫుల్ సింగ్.బాలసాని ఇందిరా.రమక్క.సమ్మక్క.యాదక్క.స్వరూప30మంది పాల్గొన్నారు

# ఫామ్ ఆయిల్ పంటసాగు పై అవగాహన కల్పించాలి

**కె.ఎన్.బయో సైన్స్ ఆయిల్ ఫామ్ నర్సరీ సందర్శన చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్.**





**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 30 ( పీపుల్స్ న్యూస్ ):** ఫామాయిల్ పంట సాగుతో రైతు పెట్టుబడి తక్కువ పెట్టి ఎక్కువ ఆదాయం పొందవచ్చని రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. బుదవారం వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ దగ్గరలోని కె.ఎన్. బయోసైన్స్ ఆయిల్ ఫామ్ నర్సరీని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్. సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నర్సరీ విస్తీర్ణం ఎన్ని ఎకరాలు? నర్సరీలో ఎన్ని మొక్కలు పెంచారు? ఎన్ని నాటుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి? ఈ సంవత్సరం రైతులకు నాణ్యమైన మొక్కలు ఉన్నాయా ? తదితర విషయాలపై జిల్లా ఉద్యాన అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం రైతులకు నర్సరీలో ఒక సంవత్సరం వయస్సు మొక్కలను పెంచి ఇవ్వగా, ఇంకా 1,17,000 మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఒక మొక్క 1.2 మీటర్ ఎత్తులో, 12 ఆకులు కలిగి నాణ్యమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని జిల్లా ఉద్యాన అధికారి దండు సంజీవరావు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అవగాహన కల్పించి ఎక్కువ ఎకరాల్లో నాటించాలని ఉద్యాన అధికారులకు ఆదేశించారు. నర్సరీ నిబంధనల మేరకు నాణ్యమైన మొక్కలను రైతులకు సకాలంలో అందించాలని, నర్సరీ నిర్వాహకులకు, నర్సరీ కంపెనీ వారికి కలెక్టర్ ఆదేశించారు. అన్ని రికార్డులు సిద్ధంగా ఉంచాలని నర్సరీ ఇంచార్జీకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సరీ ఇంచార్జి ఉద్యాన అధికారి జే. శ్రీకాంత్, నర్సరీ నిర్వాహకుడు కర్ణాకర్, ములుగు, వెంకటాపూర్ ఆయిల్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ నవీన్ నాయక్, జైన్ డ్రిప్ కంపెనీ ప్రతినిధి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాణి టికెట్లపై టీటీడీ కీలక నిర్ణయం




**తిరుమల:** శ్రీవాణి టికెట్లపై టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. భక్తుల రద్దీ దృష్ట్యా శ్రీవాణి టికెట్ల కోటాను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు శ్రీవాణి కోటా కింద రోజుకు 1500 టికెట్లు ఇస్తున్నారు. ఆ కోటాను 2 వేలకు పెంచింది. ఇకపై ప్రతి రోజు కరెంటు బుకింగ్ కోటా కింద తిరుమలలో రెండు వేల టికెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 400 టికెట్లు జారీ చేయాలని టీటీడీ నిర్ణయించింది.శ్రీవాణి దర్శన సమయంలోనూ టీటీడీ మార్పులు చేసింది. శ్రీవాణి కోటా కింద ప్రస్తుతం ఉదయం మాత్రమే భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. ఇకపై సాయంత్రం కూడా దర్శనానికి అనుమతించాలని టీటీడీ నిర్ణయించింది. ఇలా రెండు పూటలు దర్శనానికి అనుమతించడం వల్ల గదులకు నెలకొన్న డిమాండ్ తగ్గుతుందని టీటీడీ అధికారులు చెబుతున్నారు.

## రాయలసీమ అభివృద్ధికి కృషి
## పీవీఎన్ మాధవ్ కీలక వ్యాఖ్యలు



**అనంతపురం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. అనంతపురం జిల్లాలో పీవీఎన్ మాధవ్ ఇవాళ(బుధవారం జులై 30) పర్యటించారు. బీజేపీ ఏపీ అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత రాయలసీమలో తొలిసారిగా ఆయన పర్యటించారు. నగరంలో చాయ్ పే కార్యక్రమాన్ని మాధవ్ నిర్వహించారు. వివిధ వర్గాలతో కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు.ఏపీలో రాయలసీమ ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతంగా మిగిలిపోయిందని పీవీఎన్ మాధవ్ చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతం నుంచి అనేకమంది ముఖ్యమంత్రులు, రాష్ట్రపతులు వచ్చినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత అభివృద్ధికి బీజేపీ కచ్చితంగా కృషి చేస్తోందని ఉద్ఘాటించారు. ఇక్కడ సాగునీటి వనరులు పెంచడం, ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి తమ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన వంటి వాటిపై కేంద్రప్రభుత్వం సాయం చేస్తోందని పేర్కొన్నారు. ఆగస్టు 30వ తేదీన సంచార జాతుల సదస్సు నిర్వహించబోతున్నామని ప్రకటించారు. ఆయా వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తామని నొక్కిచెప్పారు. దేవుని గడప కడప నుంచి తన పర్యటన ప్రారంభించానని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

## లిక్కర్ కుంభకోణంలో సంచలనం
## విచారణలో సిట్ దూకుడు




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు చోటుచేసుకుంది. హైదరాబాద్‌లో సిట్ అధికారులు సోదాలు చేసి భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ స్కాంలో 40గా ఉన్న వరుణ్ ఇచ్చిన సమాచారం మేరకు (బుధవారం జులై 30) తెల్లవారుజామున హైదరాబాద్‌లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు.ఈ కేసులో 1గా ఉన్న కేశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వరుణ్, 12 చాణక్య రూ. 11 కోట్లని 12 అట్టపెట్టల్లో దాచినట్లు అంగీకరించారు. 2024 జూన్‌లో ఈ మొత్తం దాచినట్లుగా అధికారులు గుర్తించారు. శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఉన్న సులోచన ఫార్మ్ హౌస్‌లో సిట్ అధికారులు తనిఖీలు చేసి భారీగా అక్రమ మద్యం డంపును స్వాధీనం చేసుకున్నారు. ఈ గెస్ట్‌హౌస్ సులోచన ఫార్మ్స్, ప్రొఫెసర్ తగల బాల్‌రెడ్డి, పేరు మీద ఉన్నట్లు సిట్ అధికారులు గుర్తించారు. లిక్కర్ స్కాంలో సిట్ అధికారులు దూకుడు పెంచి హైదరాబాద్ నగరంలో భారీగా సోదాలు నిర్వహిస్తున్నారు. నగదు సీజ్ చేసి వరుణ్, చాణక్యలని అదుపులోకి తీసుకుని సిట్ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఈ విచారణలో పలు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

## ఏపీ సీఐడీ మాజీ చీఫ్‌కు సుప్రీంకోర్టు షాక్




**అమరావతి:** ఏపీ సీబీసీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్ రద్దుపై సుప్రీంకోర్టు విచారణ (గురువారం) వాయిదా పడింది. సంజయ్ తరపు న్యాయవాది కపిల్ సిబాల్ గైర్హాజరవడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సంజయ్‌కి ముందస్తు బెయిల్ ఇస్తూ 49 పేజీల తీర్పును రాసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టుపై గత విచారణ సందర్భంగా జస్టిస్ అమానుల్లా ధర్మసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ దశలోనే ట్రయల్‌ను పూర్తి చేసినట్లు ఉందని ధర్మాసనం తెలిపింది.కపిల్ సిబాల్ రానందున విచారణను వాయిదా వేయాలని సంజయ్ తరపు జూనియర్ లాయర్ న్యాయస్థానాన్ని కోరారు. గతంలో కూడా ఇలాగే జరిగిందని సుప్రీంకోర్టు దృష్టికి ఏపీ ప్రభుత్వ తరపు న్యాయవాది ఏఎస్ రాజు తీసుకువచ్చారు. ఇవాళ (బుధవారం జులై 30) విచారణ వాయిదా వేయడానికి ముందు ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసు విచారణలో తీవ్ర జాప్యం కోసం ప్రయత్నిస్తున్నారంటూ ఏపీ ప్రభుత్వ తరపు న్యాయవాది ఏఎస్ రాజు సుప్రీంకోర్టుకు తెలిపారు. కపిల్ సిబాల్ రేపు(గురువారం) సుప్రీంకోర్టులో వాదనలకు హాజరు కావాలని, లేకపోతే వేరే ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని సంజయ్‌కి న్యాయస్థానం సూచించింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు రేపటికి వాయిదా వేసింది.

## వైసీపీ మాజీ మంత్రికి పోలీసులు నోటీసులు




**నెల్లూరు, జులై 30:** వైసీపీ మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు మరోసారి నోటీసులు అందాయి. ఆయనకు రెండోసారి నోటీసులు అందించారు కోవూరు పోలీసులు. వచ్చే నెల 4వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ప్రసన్న అనుచిత వ్యాఖ్యలు కేసులో అనిల్ కుమార్ యాదవ్ ఏ2గా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఈ కేసులో విచారణకు రావాలని పోలీసులు గతంలో నోటీసులు అందించారు.అరెస్ట్ భయంతో...గత నోటీసులకు స్పందించని అనిల్ కుమార్ యాదవ్.. అరెస్ట్ భయంతో విచారణకు డుమ్మా కొట్టారు.కాగా.. తనను అరెస్ట్ చేస్తారనే సమాచారంతో అలర్ట్ అయిన అనిల్.. ఈ కేసుతో తనకు సంబంధం లేదని హైకోర్టులో క్వాష్ పిటీషన్ దాఖలు. హైకోర్టు ఇచ్చే తీర్పుపై ఉత్కంఠ కొనసాగుతోంది. మరి ఈ కేసులో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అరెస్ట్ అవుతారా? లేదా? అనేది వేచి చూడాలి.

# ప్లాట్ నెంబర్ 128 లో అక్రమ నిర్మాణం

### పుష్కలంగా అధికారుల అండ దండా...
### దగ్గరుండి నిర్మాణం చేపిస్తున్న టౌన్ ప్లానింగ్..!





**కుత్బుల్లాపూర్ : జూలై 30 (పీపుల్స్ న్యూస్)** అసలే టౌన్ ప్లానింగ్ విభాగం... వారు ముడుపులు తీసుకున్న తీసుకొనట్టే వ్యవహరిస్తూ అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్న సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. తాజాగా గాజులరామారం 128 ప్లాట్ నెంబర్ బాట షో రూమ్ పక్కన ఓ అక్రమ నిర్మాణదారుడు అనుమతులకు మించి నిర్మాణం చేసినప్పటికీ గాజులరామారం పట్టణ ప్రణాళిక విభాగప అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అనుమతులు ఇస్తూ.. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచవలసిన అధికారులే సొంత ఆదాయాన్ని పెంచుకుంటున్నారనే విమర్శలు మూటగట్టుకుంటున్నారు.


**సెల్లార్ మునిగినా... అధికారులకు కనబడదా..!**

గాజులరామారం పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేస్తున్న ఓ వ్యక్తి ప్లాట్ నెంబర్ 128 నిర్మాణానికి పూర్తి సహకారం అంద జేస్తున్నట్లు తెలుస్తోంది. సదరు నిర్మాణదారుడుపై పదుల సంఖ్య లో ఫిర్యాదులు వచ్చినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహ రించారు తప్ప, ఆ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకున్న పాపాన పోలేదని ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. నిత్యం అక్రమ నిర్మాణాలపై నిఘా పెట్టాల్సిన అధికా రులు... అక్రమార్జన ఎక్కడ దొరుకుతుందా అన్నట్లు నిఘా నేత్రాలు పెట్టి గాజులరామారాన్ని చుట్టేస్తున్నట్లు తెలుస్తోంది.

**భవనం కమర్షియల్.. అధికారులు కమర్షియల్..!?**

ప్లాట్ నెంబర్ 128 బాటా షోరూం పక్కన సదరు నిర్మాణ దారుడు పట్టణ ప్రణాళిక విభాగపు అధికారుల నుండి G+2 రెసిడెన్షియల్ నిమిత్తం అనుమతి తీసుకున్నారు. కానీ సదరు నిర్మాణదారుడు మాత్రం పట్టణ ప్రణాళిక విభాగపు నిబం ధనలను తుంగలో తొక్కి, G+3 కమర్షియల్ నిర్మాణంతోపాటు , ఓ భారీ సెల్లార్ ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మించాడు. ఇటీవల ఓ గంట కురిసిన భారీ వర్షానికి నాలుగు అడుగుల మేరా వరద నీరు సెల్లార్లో సెలార్లో నిలిచాయి. అదే గనుక కార్లు బైకులు, విద్యుత్ మీటర్లు ఉండి ఉంటే ఆ ప్రమాదం తీవ్రత ఇంకా పెరిగేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు తక్షణమే అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకొని ప్రభుత్వ అధికారులుగా కొనసాగాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# వైజాగ్ స్టీల్ ప్లాంట్ సెయిల్‌లో విలీనం కాదు
# కేంద్రమంత్రి భూపతిరాజు స్పష్టీకరణ



**న్యూఢిల్లీ:** విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)లో విలీనం చేయాలనే ప్రతిపాదనను కేంద్ర ప్రభు త్వం పరిశీలించడం లేదని కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు. యూపీకు చెందిన సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ఆదిత్య యాదవ్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ, ప్లాంట్‌ను కొనసాగి ంచేందుకు ఇప్పటివరకు రూ.11,440 కోట్ల ఆర్థిక సాయం కేంద్ర ప్రభుత్వం అందించిందని తెలిపారు.ఏపీలో 13,321 గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తి.. కానీ కార్డులు లేవుఆంధ్రప్రదేశ్‌లో స్వామిత్వ పథకం కింద ఇప్పటివరకు 13,321 గ్రామాల్లో డ్రోన్ సర్వేలు పూర్తయ్యాయని.. అయితే ఒక్క ప్రాపర్టీ కార్డు కూడా జారీ కాలేదని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సహాయ మంత్రి ఎస్పీ సింగ్ భగేల్ తెలిపారు. లోక్‌సభలో తెలుగుదేశం పార్టీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. శ్రీకాకుళం (1,352 గ్రామాలు), తిరుపతి (1,045), విజయనగరం (950) జిల్లాల్లో అధికంగా సర్వేలు జరిగినట్లు చెప్పారు. విశాఖపట్నంలో అత్యల్పంగా 85 గ్రామాల్లో మాత్రమే సర్వే నిర్వహించినట్లు వెల్లడించారు.ఆర్‌జీఎస్‌ఏ కింద ఏపీకి రూ.316 కోట్ల ప్రణాళికరాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్‌జీఎస్‌ఏ) పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.316.22 కోట్ల విలువైన వార్షిక ప్రణాళికకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అందుబాటులో ఉన్న రూ.15.33 కోట్లు పూర్తిగా వినియోగించకపోవడంతో కొత్త నిధులు విడుదల చేయలేదని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు ఏపీ ప్రభుత్వం ఈ పథకం కింద రూ.4.85 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025–26) కోసం రాష్ట్రం 9 ప్రాజెక్టులను పంపినట్లు పేర్కొన్నారు.ఏపీలో 714 ఎఫ్‌పీఓలుఆంధ్రప్రదేశ్‌లో 714 రైతు ఉత్పత్తి సంఘాలు –నమోదయ్యాయని.. వీటిలో 1.70 లక్షల మంది సభ్యులు ఉన్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఈ సంఘాలు ప్రధానంగా ధాన్యం, పప్పులు, కొబ్బరి, పసుపు, మామిడి, మిరప వంటి ఉత్పత్తుల వ్యవహారాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో అత్యధికంగా 39 ఎఫ్‌పీఓలు, అనంతపురం, వైఎస్సార్ కడపల్లో 38 చొప్పున నమోదయ్యాయని చెప్పారు.ఉపాధి హామీ పథకంలో రూ.1,660 కోట్లు బకాయిఉపాధి హామీ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటికీ రూ.1,660.9 కోట్ల వేతన బకాయిలు చెల్లించాల్సి ఉందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి కమలేష్ పాస్వాన్ లోక్‌సభలో వెల్లడించారు. అదే సమయంలో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన – 3 కింద రాష్ట్రానికి 3,203.94 కిలోమీటర్ల పొడవైన 412 రహదారులు, 77 వంతెనలు మంజూరు చేసినట్లు తెలిపారు.

## ఖాతాల్లోకి నగదు ఎప్పుడంటే గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి అచ్చెన్న



**అమరావతి, జులై 30:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. బుధవారం అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. గత జగన్ రెడ్డి ప్రభుత్వం మూడేళ్ల పాటు రైతులకు ఒక్క రూపాయికే బీమా అంటూ ప్రచారం చేసినా.. వాస్తవానికి నామమాత్రపు బీమా కూడా అమలు చేయకుండా రైతులను వంచించిందని విమర్శించారు. రాష్ట్ర వాటా ప్రీమియాన్ని చెల్లించక పోవడంతో రూ.3,138 కోట్ల బీమా క్లెయిమ్లు పెండింగ్‌గా మారాయన్నారు. దీంతో రైతులకు నష్టాలు తప్ప లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బీమా చెల్లించామని అబద్ధం చెప్పిన జగన్.. పార్టీ అధినేత చంద్రబాబు నిరసనకు దిగిన తర్వాతే రూ. 590 కోట్ల నగదు విడుదల చేసి తూతూ మంత్రంగా వ్యవహరించారని ఆరోపించారు.పులివెందుల రిజర్వాయర్ నుంచి రైతులకు కాకుండా, తన బంధువులకు చెందిన భారతీ సిమెంట్ కంపెనీ, చీనీ తోటలకు నీరు మళ్లిం చడం ద్వారా వ్యవసాయాన్ని తాకట్టు పెట్టారంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యవహారశైలిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో వ్యవసాయం పక్కన పడేసి.. గంజాయి సాగుకే ప్రభుత్వ రక్షణ లభించడం వంటి దుర్భర పరిస్థితులు నెలకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గంజాయి సాగు విస్తరించినా రాష్ట్ర ప్రభుత్వం చర్చించకుండా మౌనంగా ఉండి పోయిందని.. కానీ రైతుల సమస్యలపై మాత్రం చర్యలు తీసు కోలేదని ఆయన పేర్కొన్నారు. కేంద్రం ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం కింద జమ చేసే రూ. 2,000తో పాటు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద రూ. 5,000 మద్దతుగా ఆగస్టు 2వ తేదీన నగదు జమ చేయబోతోందని ఈ సందర్భంగా రైతులకు మంత్రి అచ్చెన్న గుడ్ న్యూస్ చెప్పారు.జగన్ హయాంలో పూర్తిగా విస్మరించిన పంటల బీమా పథకాన్ని, కూటమి ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించడం రైతులకు ఇచ్చిన హామీల అమలుకు నిదర్శనమని చెప్పారు. ఇప్పటి వరకు 46.50 లక్షల మంది అర్హులైన రైతులకు ఈ పథకాల ప్రయోజనం చేకూరుతున్నదే కాక, ప్రభుత్వం ప్రతీ రైతు కుటుంబానికి సహాయం అందించే బాధ్యతతో పని చేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మరోవైపు మంగళవారం లోక్‌సభలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సైతం గత జగన్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో గత జగన్ ప్రభుత్వం మూడేళ్ల పాటు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతులకు నగదు చెల్లించ లేదన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం సకాలంలో ఆ నగదు చెల్లించిందని గుర్తు చేశారు. రాష్ట్రాలు సకా లంలో వారి వాటా ఇవ్వకుంటే.. 12 శాతం వడ్డీ కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# ప్రకాశం బ్యారేజి కృష్ణమ్మకు భారీ వరద



**కృష్ణానది :** కృష్ణానది ఎగువ ప్రాంతాల నుండి భారీ ఎత్తున వరద నీరు దిగువకు విడుదల చేయడంతో ప్రకాశం బ్యారేజ్ కి పెద్ద ఎత్తున వరద నీరు పోటెత్తుతోంది. పులిచింతల ప్రాజెక్టు నుండి మంగళవారం సాయంత్రం దిగువకు మూడు లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో బుధవారం ఉదయానికి వరద నీరంతా ప్రకాశం బ్యారేజీకి చేరుకోవడంతో ప్రస్తుతం బ్యారేజీ వద్ద గరిష్ట నీటిమట్టం నమోదైంది.ప్రకాశం బ్యారేజికి ఇన్, ఔట్ ఫ్లో 70వేల క్యూసెక్కులు ఉండగా, బ్యారేజీ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 3.07 టీఎంసీలకు చేరుకోవడంతో మిగులు జలాలను బ్యారేజీ 70గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. ఇన్ ఫ్లో 72 709 క్యూసెక్కులు ఉండగా, కృష్ణ తూర్పు మెయిన్ కెనాల్ కు 10,207 క్యూసెక్కులు, కృష్ణ పశ్చిమ మెయిన్ కెనాల్ కు 5527 క్యూసెక్కులు, గుంటూరు కెనాల్ కు 200 క్యూసెక్కులు నీటిని విడుదల చేయడంతో మొత్తం కెనాల్ కు 15,834 క్యూసెక్కులుగా ఉంది. బ్యారేజి గరిష్ట నీటిమట్టం 12 అడుగులకు చేరుకోవడంతో మొత్తం బ్యారేజీ 70 గేట్లకు గాను 15గేట్లు రెండు అడుగుల మేర, మిగిలిన 55 గేట్లను ఒక అడుగు మేర ఎత్తి దిగువకు 60,875 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.ప్రకాశం బ్యారేజ్ కి భారీ ఎత్తున వరద నీరు చేరుకోవడం, సముద్రంలోకి దిగువకు నీటిని విడుదల చేస్తుండడంతో అప్రమత్తమమైన అధికారులు ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించారు. కృష్ణానది దిగువన ఉన్న పరివాహక ప్రాంతాలలోని ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, ఎటు వంటి విపత్కర పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారు.

# ఉపాధి హామీ డబ్బులు కాజేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి డబ్బులు రికవరీ చేయాలి**
**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్**




**భూపాలపల్లి జయశంకర్ జిల్లా ప్రతినిధి జూలై 30(పీపుల్స్ న్యూస్):** చిట్యాల మండలం గుంటూరుపల్లి గ్రామపంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులలో 40 లక్షల రూపాయల వరకు అవినీతి జరిగిందని సోషల్ ఆడిట్లో తేల్చడం జరిగింది దీనికి సంబంధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ మండల అధికారి స్థానిక పంచాయతీ కార్యదర్శి పూర్తి బాధ్యత వహిస్తూ ఎవరైతే అవినీతికి పాలు పడ్డారో వారి నుండి డబ్బులు రికవరీ చేసి వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం గత ఐదు సంవత్సరాల కాలంలో ఉపాధి హామీ పనులు ఆ గ్రామంలో ఎక్కడెక్కడ జరిగినవో సమగ్రమైన విచారణ చేసి జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకొని పూర్తిస్థాయిలో విచారణ చేసి అక్రమానికి పాల్పడిన ఎవరైనా వారి మీద తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని నిరుపేద ప్రజలకు అండగా నిలబడి వారు కష్టపడి పని చేసిన వారికి వారి అకౌంట్లో డబ్బులు జమ చేయాలి అని అన్నారు సమగ్ర విచారణ జరగకపోతే చర్యలుతీసుకోకపోతే ఆ గ్రామ ప్రజలను సమీకరించి ఆందోళనకు సిద్ధం చేస్తామని తెలియజేస్తున్నాను
ఐసా జిల్లా కార్యదర్శి శిలపాక నరేష్ రాజు పాల్గొన్నారు

# సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 30 (పీపుల్స్ న్యూస్):** జిల్లాలోని వివిధ కూడలిలో జరుగుతున్న సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారు లను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని బండారుపల్లి కూడలి, గట్టమ్మ, జంగాలపల్లి కూడలీ లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించి సంబంధిత అధికారులకు వివిధ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బండారుపల్లి కూడలిలో "ఐ లవ్ ములుగు అనే సుందరీకరణ ను , గట్టమ్మ వద్ద సమ్మక్క సారక్క జాతర మరియు రామప్ప ల ప్రాశస్త్యం తెలియజేయు సుందరీకరణ పనులను, నార్లపూర్ బయ్యక్కపేట కూడలినందు కుంకుమ భరణి అంశాన్ని అలాగే తాడ్వాయి



కూడలినందు ఆదివాసీలు బాణం సంధిస్తున్నట్టు ఉండాలని అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. అన్ని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఈ ఈ



పి ఆర్ అజయ్ కుమార్, డి ఈ ధర్మేందర్, ఉన్నారు.

# శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 30 (పీపుల్స్ న్యూస్):** శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. బుధవారం ఎస్ఎస్ తాడ్వాయి మండలంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం లో జరుగుతున్న షెడ్ నిర్మాణ పనులను, క్యూలైన్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026 మహా మేడారం జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు వెడల్పు, గద్దెల ప్రాంగణంలో క్యూలైన్లు మార్పులు చేర్పుల ఏర్పాట్లు, మాస్టర్ ప్లాన్ పై ఎండోమెంట్, పోలీస్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, పూజారుల తో కలెక్టర్ చర్చించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాడువాయి పరిధిలోని మేడారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తతతో ఉండి, మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించాలని, ఫీవర్ సర్వే చేయాలని, ఇంటింటి సందర్శనలో దోమల లార్వాను కలిగిన నీటిని తొలగించాలని, ప్రతి జరపీడుతులకు మలేరియా డెంగ్యూ ఆర్డిటి రక్త పరీక్షలు చేయాలని ఆరోగ్య సిబ్బందినీ ఆదేశించారు. ఉచిత వైద్య శిబిరానికి వచ్చి వైద్య



సేవలు తీసుకున్న వారి వివరాలను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలను అందించి ప్రజల మన్ననలను పొందాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, ఎండోమెంట్ ఈవో వీరస్వామి, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, సమ్మక్క సారలమ్మ గోవిందరాజు పగిడిద్దరాజు పూజారులు, ఎం సి హెచ్ టీం డాక్టర్ కీర్తి, స్టాఫ్ నర్స్ మమత, సూపర్వైజర్ సరస్వతి ఆరోగ్య కార్యకర్త రాజ్యలక్ష్మి తిరుపతయ్య, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీసీఎం ఫైర్ రాష్ట్రంపై మోదీ- అమిత్ షా చిన్నచూపు

**చెన్నై:** నిన్నటి వరకూ బీజేపీ అగ్రనేతల అపాయింట్‌మెంట్ కోసం తీవ్రంగా ప్రయత్నించి, అది కుదరక తీవ్ర మనస్తాపంతో వున్న మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే బహిష్కృతనేత ఒ.పన్నీర్‌సెల్వం (ఓపీఎస్) తాజాగా తన అక్కసు వెళ్లగక్కారు. గతంలో ఏనాడూ కేంద్రప్రభుత్వాన్ని గానీ, బీజేపీగానీ పల్లెత్తుమాట అనని ఆయన.. తాజాగా రాష్ట్రానికి రావాల్సిన ఎస్ఎస్ఏ నిధులు ఇవ్వడం లేదంటూ ఆగ్రహం చెందారు. ఈ మేరకు ఆయన మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. కేంద్రం చర్యల వల్ల రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారుతోందన్నారు. అనేక ప్రైవేటు విద్యా సంస్థలు నిధుల సంక్షోభంలో కూరుకుపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో సమగ్ర శిక్ష అభియాన్ పథకం కింద తమిళనాడు రాష్ట్రానికి 2024- 25 సంవత్సరానికి గాను రూ.2151కోట్ల ఇవ్వాల్సి ఉంద ని, అయితే, నూతన జాతీయ విద్యా విధానం (త్రిభాషా విద్యావిధానం) అమలుకు తమిళనాడు ప్రభుత్వం



సమ్మతించకపోవడం వల్లే నిధులను నిలిపివేసినట్టు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి వెల్లడించారని ఓపీఎస్ గుర్తు చేశారు. ఈ పథకాన్ని నమ్ముకుని రాష్ట్రంలో 65 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. ఈ పథకం నిధులను నిలిపివేయడంతో అనేక ప్రైవేటు పాఠశాలలు నిధుల కొరత ఎదుర్కోవడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు శిక్షణ, పాఠశాలల్లో చేపట్టే పారిశుధ్య పనులకు స్తంభించిపోతాయన్నారు. అంతేకాకుండా, కేంద్రం మొండి వైఖరి కారణంగా విద్యా హక్కు చట్టం కింద ఈ యేడాది ప్రైవేటు పాఠశాలల్లో చేరాల్సిన 25 శాతం మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ విద్యా హక్కు చట్టంలో ఇప్పటికే చదువుతున్న విద్యార్థుల భవిష్యత్ కూడా అంధకారంలో పడుతుందన్నారు. నూతన విద్యా విధానంపై కేంద్రం పెట్టిన షరతులకు రాష్ట్రం అంగీకరించకపోవడం అనేది కేంద్ర రాష్ట్రాల సమస్య అని అన్నారు. దీన్ని ఓ సాకుగా చూపి రాష్ట్రానికి రావాల్సిన నిధులను విడుదల చేయకపోవడం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడుతుందన్నారు. అందువల్ల సమగ్ర శిక్ష అభియాన్ పథకం కింద 2024-25 సంవత్సరానికి విడుదల చేయాల్సిన రూ.2151 కోట్లను తక్షణం విడుదల చేయాలని అన్నాడీఎంకే కార్యకర్తల హక్కుల పరిరక్షణ కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నట్టు ఓపీఎస్ వెల్లడించారు..

# మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదు

## జస్టిస్ యశ్వంత్‌వర్మపై సుప్రీం వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** తన నివాసంలో నోట్ల కట్టలు దొరికిన కేసులో త్రిసభ్య విచారణ కమిటీ ఇచ్చిన నివేదికను సవాలు చేస్తూ జస్టిస్ యశ్వంత్ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు బుధవారంనాడు విచారణ జరిపింది. అనంతరం తీర్పును రిజర్వ్ చేసింది. న్యాయమూర్తులు దీపంకర్ దత్తా, ఏజీ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం కేసు విచారణ జరిపింది. జస్టిస్ వర్మ తరపు కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. న్యాయపరమైన తప్పులు జరిగినప్పుడు దానిపై చర్య తీసుకునే హక్కు భారత ప్రధాన న్యాయమూర్తికి ఉంటుందని జస్టిస్ దత్తా ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అదే విషయాన్ని ఆయన రాష్ట్రపతి, ప్రధానమంత్రికి చెప్పవచ్చని అన్నారు. జస్టిస్ వర్మ ప్రవర్తనపై కూడా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ వర్మ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని వ్యాఖ్యానించింది. విచారణ ప్యానెల్ సిఫార్సు రాజ్యాంగ విరుద్ధమని భావిస్తే విచారణ కమిటీ



ముందుకు జస్టిస్ వర్మ ఎందుకు హాజరయ్యారు? దీనిపై ఆయన ముందే సవాలు చేసి ఉండాల్సింది కదా? అని అసహనం వ్యక్తం చేసింది. జస్టిస్ వర్మను తొలగించాలంటూ విచారణ కమిటీ సరసు చేయడం రాజ్యాంవిరుద్ధమని కపిల్ సిబల్ తన వాదన వినిపించారు. ఈ తరహాలో తొలగించడం ప్రమాదకరమైన ఉదాహరణ కావచ్చని అన్నారు. కేసుకు సంబంధించి ఒక టేప్ అప్పటికే విడుదలై తన క్లయింట్ రెప్యుటేషన్ దెబ్బతిన్నందున ఆయన ప్యానల్‌ను గతంలో సవాలు చేయలేదని వివరణ ఇచ్చారు. కాగా, జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్‌కు అనుమతించాలని అడ్వకేట్ మాథ్యూస్ జె నెండుపరం చేసిన విజ్ఞప్తిపై ధర్మాసనం మండిపడింది. కోర్టును ఎఫ్ఐఆర్‌కు అనుమతించమని కోరడానికి ముందు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారా అని దీపంకర్ దత్తా ప్రశ్నించారు. అనంతరం జస్టిస్ వర్మ పిటిషన్‌ను ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఎఫ్ఐఆర్ నమోదు కోరుతూ నెడుంపర మరో పిటిషన్‌పై కూడా ఆదేశాలను రిజర్వ్ చేసింది.

# సునామీ హెచ్చరికలతో ఫుకుషిమా

## అణు కేంద్రం నుంచి వర్కర్ల తరలింపు



**టోక్యో:** రష్యాలో వచ్చిన భూకంపంతో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. దీంతో జపాన్‌లోని ఫుకుషిమా అణు కేంద్రాన్ని ఖాళీ చేస్తున్నారు. దాంట్లో పనిచేస్తున్న వర్కర్లను తరలిస్తున్నారు. 2011లో వచ్చిన సునామీతో ఆ అణు కేంద్రం దెబ్బతిన్న విషయం తెలిసిందే. అయితే ఇవాళ కామ్‌చట్కా ద్వీపంలో 8.8 తీవ్రతతో భూకంపం వచ్చింది. ఈ నేపథ్యంలో పసిఫిక్ తీర దేశాలకు అమెరికా జియోలాజికల్ సర్వే హెచ్చరికలు జారీ చేసింది. టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ .. తమ వర్కర్లకు అప్‌డేట్ ఇచ్చింది. ప్రస్తుతం ఆ అణు కేంద్రంలో ఎటువంటి నష్టం జరగలేదు. కానీ స్థానిక అధికారులు మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్ సమీపంలో ఉన్న న్యూక్లియర్ ట్యాంకర్లలో భారీగా అణు పదార్థాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్లాంట్‌కు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఫుకుషిమా ప్లాంట్‌కు కనీసం 30 కిలోమీటర్ల దూరం వరకు ఎవరూ ఉండవద్దు అని ఆదేశాలు జారీ చేశారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రస్తుతం గ్రిడ్‌లాక్ ఉంది. ట్రాఫిక్ జామ్ అవుతోంది. కోస్టల్ ప్రాంతాల్లో కీలకమైన రైలు మార్గాలను మూసివేశారు.

# నింగిలోకి నైసార్ ఉపగ్రహం షార్ నుంచి ప్రయోగించిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్16



**న్యూఢిల్లీ:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, నాసా కలిసి ప్రయోగించిన నైసార్ ఉపగ్రహాన్ని జీఎస్ఎల్‌వీ-ఎఫ్16 వాహక నౌక నింగిలోకి మోసుకెళ్లింది. ఇప్పటివరకు ప్రపంచ దేశాలు ప్రయోగించిన వాటిలో ఇదే అత్యంత ఖరీదైన ఉపగ్రహంగా నిలవనుంది. ఈ వాహక నౌకను తిరుపతి జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి విజయవంతంగా ప్రయోగించారు. నాసా, ఇస్రో కలిసి రూపొందించిన సింథటిక్ ఎపెర్చర్ రాడార్‌ఉపగ్రహం కోసం నాసా 1.16 బిలియన్ డాలర్లు సమకూర్చింది. అలాగే భారత్ 90 మిలియన్ డాలర్లు కేటాయించింది. ఈ నైసార్ ఉపగ్రహం అత్యంత శక్తివంతమైన ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్లలో ఒకటిగా నిలిచింది. దాదాపు 2392 కిలోల బరువు గల ఈ ఉపగ్రహం.. జీఎస్ఎల్‌వీ బయలుదేరిన 18:59 నిమిషాలకు భూమి నుంచి 747 కిలోమీటర్ల ఎత్తులో విడిపోనుంది

# హాంకాంగ్ లో ఘనంగా ముగిసిన కార్గిల్ విజయ్ దివస్



**హాంకాంగ్ :** దేశం కోసం ఏమైనా చెయ్యాలి అనే తన కోరిక నెరవేరలేదని, ఆర్మ్ ఫోర్సెస్ మెడికల్ కాలేజీలో సీటు దక్కలేదని, అయితే ఒక రేడియో వ్యాఖ్యాతగా, ఆ కలని సాకారం చేసుకునే అవకాశం లభిస్తుందని ఊహించలేద టోరీ రేడియో వ్యాఖ్యాత జయ పీసపాటి పేర్కొన్నారు. తన రేడియో షో పేరు జై హింద్ అని చెబుతూ ఆ పేరు ఎంచుకున్నందుకు గల కారణాలను వివరించారు. హిందీ వివిధభారతిలో వచ్చే 'జయ్ మాల' అనే సైనికుల కార్యక్రమం తనకు అత్యంత ప్రియమైన ప్రోగ్రాం కాబట్టి దానికి తగినట్టుగా ఉండాలనే ప్రయత్నంలో భాగంగా తన కార్యక్రమానికి 'జై హింద్' అని పేరు పెట్టినట్టు చెప్పారు. తన జై హింద్ కార్యక్రమం ద్వారా విశ్రాంత సైనికులను, వీర నారీలను, త్రిదళాల కుటుంబాలకు సేవలు అందచేసే స్వచ్ఛంద సంస్థలను పరిచయం చేశానని చెప్పారు. కార్గిల్ విజయ్ దివస్ వెనుక వున్న త్యాగం, భావోద్వేగాలు, ఆనందాన్ని అర్థం చేసుకొని కార్గిల్ విజయ దివస్‌ని హాంకాంగ్‌లో చేస్తున్నట్టు జయ తెలిపారు. సైనికుల జీవితాలను, వారి కుటుంబ త్యాగాలను సామాన్య పౌరులకు తెలియజేసే ప్రయత్నమే తన కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, అందుకు టోరీ రేడియో యాజమాన్యం, శ్రోతలు ఎంతో ప్రోత్సాహం ఇచ్చారని, ఆ స్ఫూర్తితో ఒక పుష్కర కాలంగా 'జై హింద్' షో చేస్తున్నానని తెలిపారు. హాంకాంగ్ ప్రవాస భారతీయులందరు, ప్రతి సంవత్సరం 'సురభి ఏ ఎహసాన్' కార్యక్రమాన్ని ఎంతగానో ఆదరిస్తున్నారని, ఈ ఈవెంట్ కోసం ఎంతగానో ఎదురుచూస్తారని జయ పేర్కొన్నారు. ఈ సంవత్సరం 'సురభి ఏక ఎహసాన్' కార్యక్రమంలో భాగంగా పిల్లలకు చిత్రలేఖనం పోటీలు, హిందీలో కవితలు, గీత రచనల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భారత తాత్కాలిక కాన్సుల్ జనరల్ సురభి గోయల్, భారతీయ గోరా? రెజిమెంట్ విశ్రాంత జవాన్లు హాజరయ్యారు. అలాగే టచ్ సెంటర్ రీజినల్ డైరెక్టర్ మిస్ కోనీ వాంగ్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సురభి గోయల్ మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమం ద్వారా భారతీయ పౌరులను ఒక తాటి పైకి తీసుకొచ్చి దేశ రక్షకుల గురించి అవగాహన కల్పించడాన్ని ఎంతగానో ప్రశంసించారు. ఈ తరం వారికి చక్కటి సందేశాన్ని అందించే కార్యక్రమ స్ఫూర్తిని అభినందించారు. అనంతరం పిల్లలు, పెద్దలు సీనియర్ సిటిజన్లు దేశభక్తి గీతాలు, నృత్యాలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులను సురభి అందజేశారు.

# ప్రాణం మీదకు తెచ్చిన ప్రేమ వ్యవహారం

**- రాజీకి వెళ్లిన విద్యార్థి హతం**
**- కారుతో ఢీకొట్టించి హత్య చేసిన దుండగులు**



**చెన్నై:** తన స్నేహితుడి ప్రేమ వ్యవహారంలో ఇరువర్గాల మధ్య రాజీ కుదిర్చేందుకు వెళ్లిన ఓ విద్యార్థి దారుణ హత్యకు గురయ్యాడు. కారుతో ఢీకొట్టించి మరీ దుండగులు అతడిని పొట్టనపెట్టుకున్నారు. అన్నానగర్ తిరుమంగళం ప్రాంతంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా... అయనావరం ముత్తమ్మన్ వీధిలో నివసిస్తున్న నితిన్‌సాయి (21) నగరంలోని ఓ కాలేజీలో చదువుతున్నాడు. రాత్రి తన స్నేహితుడు అభిషేక్‌తో కలిసి బైకుపై వెళుతుండగా తిరుమంగళం స్కూలు రోడ్డు వద్ద వేగంగా వచ్చిన కారు ఢీకొంది. ఈ సంఘటనలో నితిన్‌సాయి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. బైకు నడిపిన అభిషేక్ తీవ్రంగా గాయపడి కేఎంసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కారుతోఢీకొట్టించి హత్య చేసినట్లు తెలియడంతో పోలీసులు హత్యకేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు. నితిన్‌సాయి స్నేహితుడు వెంకటేష్ ఓ అమ్మాయిని ప్రేమించాడని, తరచూ ఆమె వెంటబడుతుండేవాడని, ఈ విషయం నచ్చక ఆ అమ్మాయి తన బాయ్‌ఫ్రెండ్ ప్రణవ్‌కు చెప్పింది.

# బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిందే : మాజీ ఎంపీ వినోద్



**హైదరాబాద్ :** బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిందే అని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చనిది రిజర్వేషన్ల పెంపు సాధ్యం కాదు అని ఆయన స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ భవన్‌లో మాజీ ఎంపీ వినోద్ మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై రాష్ట్రంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. బీసీ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపింది. ఈ లోపే ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపి నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు. సీఎం, మంత్రులు బీసీ బిల్లు ఆమోదం కోసం ఢిల్లీ వెళ్లి ధర్నా చేయాలని కేబినెట్‌లో నిర్ణయించారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలు జరుగుతాయా..? జరగవా..? అని అందరూ చర్చించుకుంటున్నారు. ఆర్డినెన్స్ ఎపుడూ ఆమోదానికి నోచుకోదని మాకు ముందే తెలుసు. కాంగ్రెస్, బీజేపీ కలిసి బీసీలను ఎందుకు మోసం చేయాలని చూస్తున్నాయని మాజీ ఎంపీ వినోద్ కుమార్ ప్రశ్నించారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండరాదని ఇందిరా సహానీ కేసులో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చనిది రిజర్వేషన్ల పెంపు సాధ్యం కాదు. తొమ్మిదో షెడ్యూల్‌లో కీలక అంశాలను చేర్చడం అనేది రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సంవత్సరం తర్వాత నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పటి నుంచి ప్రారంభం అయింది. మాది మొదట్నుంచి తొమ్మిదో షెడ్యూల్‌లో బీసీ రిజర్వేషన్ల పెంపును చేర్చాలని మా వాదన. నిన్న మా బీసీ లీడర్లు కూడా అదే చెప్పారు. మోదీ, రాహుల్ తలచుకుంటే పార్లమెంటులో రిజర్వేషన్ల పెంపును గంటలో ఆమోదించవచ్చు. మోదీకి చిత్తశుద్ధి లేదు. రాహుల్ గాంధీ అడగరు. రాహుల్ గాంధీ ప్రతిపక్షనాయకుడిగా పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల కోసం ప్రైవేట్ బిల్లును ప్రవేశ పెట్టవచ్చు అని వినోద్ కుమార్ తెలిపారు. బీజేపీ కొత్త అధ్యక్షుడు రాంచందర్ రావు బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని సీఎంగా చేస్తామంటున్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచని వారు బీసీని సీఎం చేస్తారా..? రాజ్యాంగం 243 డికి సవరణ చేస్తే బీసీల రిజర్వేషన్లు పెంచవచ్చు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే ఈ పని చేయవచ్చు. జీవో, ఆర్డినెన్స్‌ల ద్వారా బీసీ రిజర్వేషన్ల పెంపు సాధ్యం కాదు. గతంలోనే కేసీఆర్ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీ తీర్మానం కేంద్రానికి పంపారు. కేసీఆర్ పంపిన తీర్మానం, రేవంత్ రెడ్డి పంపిన బిల్లును పార్లమెంటులో చర్చించి ఆమోదించవచ్చు అని వినోద్ కుమార్ సూచించారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో ధర్నాలు చేయాల్సిన అవసరం లేదు. రాహుల్ గాంధీతో మాట్లాడి మోదీపై ఒత్తిడి పెంచవచ్చు. ధర్నాలు డ్రామాలు కాదు.. రాహుల్‌ను వెంట తీసుకుని రేవంత్ పీఎం దగ్గరకు వెళ్ళాలి. 243 డి కింద రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన ఎన్నో బిల్లులను పార్లమెంటు చట్టాలుగా చేసింది. కేసీఆర్ హయంలో పంపిన తీర్మానంతో రేవంత్ రెడ్డి పంపిన బిల్లును కలిపి పార్లమెంటు ఆమోదించాలి. బీసీలకు న్యాయవ్యవస్థలో కేసీఆర్ రిజర్వేషన్లు లేకున్నా ఎన్నో అవకాశాలు కల్పించారు. అడ్వొకేట్ జనరల్ పదవిని బీసీలకు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే. చిత్తశుద్ధి ఉంటే చట్టాలతో పని లేదని కేసీఆర్ నిరూపించారు. మోదీ, రాహుల్ గాంధీ తలచుకుంటే పార్లమెంటులో ఆమోదించవచ్చు అని వినోద్ కుమార్ అన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు నిరసన సెగ



**హైదరాబాద్ :** ఇల్లందు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు నిరసన తెగ తగిలింది. మహబూబాబాద్ జిల్లా గార్లలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాంపురం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం ఎందుకు చేపట్టడం లేదని ఎమ్మెల్యే కనకయ్యను స్థానికులు నిలదీశారు. వెంటనే స్పష్టమైన హామీ ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేశారు. గార్ల మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్యను స్థానికులు మున్నేరువాగుపై అడ్డుకుని, నిరసన వ్యక్తం చేశారు. బ్రిడ్జి మంజూరు కాకపోతే మీతో పాటు కలిసి బ్రిడ్జి నిర్మాణం కోసం ఉద్యమాలు చేస్తా అని చెప్పి అక్కడ్నుంచి ఎమ్మెల్యే కనకయ్య నిష్క్రమించారు. బ్రిడ్జి నిర్మాణం చేయకపోతే అధికార పార్టీ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వబోమని గ్రామస్థులు హెచ్చరించారు.

# సీఎం రేవంత్‌కు గురుకుల విద్యార్థుల గోస కనిపించకపోవడం అమానవీయం : హరీశ్‌రావు



**హైదరాబాద్ :** ప్రశ్నించిన వారిపై, ప్రతిపక్షాలపై జులుం ప్రదర్శించే సీఎం రేవంత్ రెడ్డికి తమ సమస్యలు పరిష్కరించాలంటూ పాదయాత్ర చేస్తున్న ఈ గురుకుల విద్యార్థులకు ఏమని సమాధానం చెబుతావు? అని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. పరిపాలన గాలికి వదిలేసి, అనునిత్యం రాజకీయాలు చేసే రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి గురుకుల విద్యార్థుల గోస కనిపించకపోవడం అమానవీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తరగతి గదుల్లో ఉండాల్సిన భావి భారత విద్యార్థులను నడిరోడ్డు ఎక్కించిన దుర్మార్గ చరిత్ర ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది. చదువుకోవాల్సిన పిల్లలను పట్టెడు అన్నం కోసం, తాగు నీళ్ళ కోసం పాదయాత్రలు చేసే దుస్థితి కల్పించింది నీ అసమర్ధ పాలన అని హరీశ్‌రావు మండిపడ్డారు. అన్నందుకు పోలీసులను పెట్టి, బలవంతంగా డీసీఎంలలో విద్యార్థులను తరలించిన నీచమైన చరిత్ర ఈ ఇందిరమ్మ రాజ్యానిది అని ధ్వజమెత్తారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్లు, సమస్యలపై జాతీయ మానవ హక్కుల కమిషన్ నివేదిక అడిగినా ప్రభుత్వంలో చలనం కలుగదా? రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కళ్ళు తెరువు.. మీ పాలనలో రోజు రోజుకీ పతనమవుతున్న గురుకుల వ్యవస్థను గాడిన పెట్టు. జోగులాంబ గద్వాల్ జిల్లా, అలంపూర్ చౌరస్తా నుంచి పాదయాత్రగా వెళ్లి జిల్లా కలెక్టర్‌కు విద్యార్థులు ఇవ్వాలనుకున్న ఫిర్యాదుకు తక్షణం పరిష్కారం చూపించు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసం మరోసారి పాదయాత్ర డ్రామాలు మొదలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీ.. గురుకుల విద్యార్థులు చేస్తున్న పాదయాత్రల మీద ముందు దృష్టి సారించాలి అని మీనాక్షి నటరాజన్‌కు హరీశ్‌రావు సూచించారు.

# నిరీక్షణకు తెర వారికి భారీ శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం




తెలంగాణ రాష్ట్రంలోని ఫీల్డ్ అసిస్టెంట్లకు రాష్ట్ర ప్రభుత్వం ఒక శుభవార్త ప్రకటించనుంది. గతంలో వివిధ కారణాలతో విధుల్లోంచి తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు.. వారిని తొలగించిన సర్క్యులర్‌ను రద్దు చేసి.. తిరిగి విధుల్లోకి తీసుకునే సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఇది తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లలో ఎంతో సంతోషాన్ని నింపింది. తొలగింపు కారణాలు. గత ప్రభుత్వ హయాంలో ఫీల్డ్ అసిస్టెంట్లను కొన్ని కారణాలతో విధుల్లోంచి తొలగించారు. ప్రధానంగా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకింద పనిచేసే ఈ ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీల హాజరు నమోదు, పని ప్రదేశాల పర్యవేక్షణ వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తారు. అయితే.. హాజరు నమోదులో అక్రమాలు, అవినీతి ఆరోపణలు, పని తీరులో లోపాలు వంటి కారణాలతో వారిని తొలగించారు. అంతేకాకుండా.. కొన్ని సందర్భాల్లో రాజకీయ కారణాలు కూడా వారి తొలగింపునకు దారితీశాయని అప్పట్లో విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా.. ఫీల్డ్ అసిస్టెంట్స్ అసోసియేషన్ నేతలతో మంత్రి సీతక్క సమావేశం నిర్వహించారు. ఈ చర్చలలో పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ప్రస్తుతం ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇస్తున్న జీతాలలో తేడాలు ఉన్నాయని, వాటిని కూడా సవరించి ఒకే విధమైన వేతనాన్ని అమలు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ వేతన సవరణ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే పరిచే అవకాశం ఉంది. బదిలీలు, బీమా సౌకర్యాలపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చలు. అలాగే.. ఫీల్డ్ అసిస్టెంట్ల బదిలీలపై కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఒక తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. వీటితో పాటు.. వారికి హెల్త్ ఇన్సూరెన్స్, వ్యక్తిగత, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించేందుకు ఇన్సూరెన్స్ కంపెనీలతో మాట్లాడి చర్యలు చేపడతామని ఆమె తెలియజేశారు. ఈ బీమా సౌకర్యాలు, వారికి, వారి కుటుంబాలకు ఆర్థిక భద్రతను అందిస్తాయి ప్రభుత్వం తీసుకున్న ఈ సానుకూల నిర్ణయంతో.. ఇన్నాళ్లుగా తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని నిరీక్షిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.

# రేవంత్ రెడ్డి గద్దె దిగితే తప్ప శాంతి భద్రతలు అదుపులోకి రావు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్ :** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గద్దె దిగితే తప్ప శాంతి భద్రతలు అదుపులోకి రావు అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్న నేపథ్యంలో మండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి చారి నేతృత్వంలో సైబరాబాద్ పోలీసు కమిషనర్‌కు బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. మైనంపల్లి హన్మంతరావు, రోహిత్ కుమార్ ఇద్దరు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఫోన్లు చేసి చంపుతామని బెదిరిస్తున్నారు. రోడ్డు మీద 300 వాహనాలతో ట్రాఫిక్ చేసి న్యూసెన్స్ చేశారు. బూతులు మాట్లాడుతున్న వారిపైన కేసులు పెట్టడం లేదు. తెలంగాణ గూండాల పాలయ్యింది. వీళ్ళు బెదిరిస్తున్న పోలీసులు పట్టించుకోవడం లేదు. మైనంపల్లి గూండాగిరి రాజ్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. రౌడీ షీట్ ఓపెన్ చేసి గుండా యాక్ట్, పీడి యాక్ట్ కేసులు పెట్టాలి. డీజీపీ వీటిపైన దృష్టి పెట్టాలి. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక వీళ్ళను వదిలిపెట్టం అని ఆర్ఎస్పీ హెచ్చరించారు. ముఖ్యమంత్రి చేతిలోనే హోంశాఖ కూడా ఉంది. అయినా కూడా రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయి. రక్షించాల్సిన పోలీసులు, ప్రశ్నించిన వారిపైన కేసులు పెడుతున్నారు. రేవంత్ రెడ్డి గద్దె దిగితే తప్ప శాంతి భద్రతలు అదుపులోకి రావు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# బీజేపీ నేతలకు మంత్రి తుమ్మల కౌంటర్



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర బీజేపీ నేతలకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కౌంటర్ ఇచ్చారు. పంటల కాలాలు, ఎరువుల కేటాయింపు, సరఫరాలపై బీజేపీ నేతలు అవగాహన పెంచుకోవాలని ఎద్దేవా చేశారు. బీజేపీ నేతలు చేస్తున్న రాజీనామ సవాళ్లు రాజకీయల కోసం కాకుండా ఎరువుల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవడానికి వాడాలని హితవు పలికారు. తమ ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ కోసం కేటాయించిన ఎరువులు గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. కానీ రాష్ట్ర బీజేపీ నాయకులు మాత్రం అరిగిపోయిన గ్రామ ఫోన్ లాగా పదే.. పదే.. 2024-25 యాసంగి గురించి మాట్లడటం వారి అవివేకానికి అద్దం పడుతుందని విమర్శించారు. కేంద్రం సప్లై చేసిన యూరియా రాష్ట్రంలో పక్కదారి పట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్? రావు ఆరోపించారు. బ్లాక్? మార్కెట్ కు తరలివెళ్లిందని నిరూపిస్తే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజీనామా చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. ఎరువుల కొరతకు సంబంధించి కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విమర్శలు పూర్తిగా అసత్యమని అన్నారు.

# పౌష్టికాహారంలో నిర్లక్ష్యం. ప్రధానోపాధ్యాయురాలికి మెమో జారీకి కలెక్టర్ ఆదేశం



**జోగులాంబ గద్వాల :** విద్యార్థులకు మెనూ(ప్రకారం నాణ్యమైన ఆహారం అందించకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం గద్వాల్ మండలంలోని గోనుపాడు గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, త్రాగునీరు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఇప్పటి నుంచే ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందరభంగా వారి హాజరును స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు పూర్తి శ్రద్ధతో చదువుపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన తనిఖీలో మెనూ ప్రకారం భోజనం అందించకపోవడంతో, ప్రధానోపాధ్యాయురాలికి మెమో జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు మెనూ ప్రకారం ప్రతి రోజు పౌష్టికాహారం ఇవ్వాలని, ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండేలా చూడాలన్నారు. వంట కోసం తాజా కూరగాయలు, నాణ్యత గల సరుకులు మాత్రమే వినియోగించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన, రుచికరమైన ఆహారం, ఆరోగ్యం అందించాలని, నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. విద్యార్థుల హాజరును సాంకేతికంగా పర్యవేక్షించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను నిత్యం వినియోగించాలని అన్నారు. యుడైస్ ఎంట్రీలు సమయానికి అప్‌డేట్ చేయాలని సూచించారు.

# రిమ్స్ లో ఎంబీబీఎస్ విద్యార్థి ఆత్మహత్య



**ఉమ్మడి ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని రాజీవ్ గాంధీ మెడికల్ సైన్స్ ఇన్స్టిట్యూట్ (రిమ్స్) లో ఎంబిబిఎస్ సెకండ్ ఇయర్ విద్యార్థి సాహిల్ చౌదరి(23) హాస్టల్ గదిలో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. 2023-24 బ్యాచ్ కు చెందిన సాహిల్ రాజస్థాన్ లోని జైపూర్ జాట్ తెగకు చెందిన విద్యార్థిగా గుర్తించారు. రిమ్స్ బాయ్స్ హాస్టల్ లో ఉండి ఎంబీబీఎస్ చదువుతున్న సాహిల్ తన హాస్టల్ గదిలో నుండి సహచర విద్యార్థులు బయటకు వెళ్లగానే ఇవాళ గదికి తలుపులు బిగించి ఫ్యాన్ కు ఉరివేసుకొని ఘాతుకానికి పాల్పడ్డాడు. హాస్టల్ గదిలోని విండో కర్టెన్లను తాడుగా మల్చుకుని ఫ్యానుకు బిగించి ఉరివేసుకున్నట్టు తెలుస్తోంది. వెంటనే మెడికో విద్యార్థులు సాహిల్ ను ఎంసీయూఐకి తరలించగా.. అప్పటికే శ్వాస ఆగిపోయినట్టు డాక్టర్లు నిర్ధారించారు. కాగా ఆగస్టు 2 వతేదీ నుండి ఎంబీబీఎస్ సెకండ్ ఇయర్ పరీక్షలు ఉండడంతో ఆ సమయం సమీపిస్తున్న నేపథ్యంలో మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని విద్యార్థులు అనుమానం వ్యక్తం చేశారు.

# మూడేళ్ల తర్వాత నల్లగొండ కాంగ్రెస్ నాయకులను నేనే సర్కస్ ఆట ఆడిస్తా : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



**హైదరాబాద్ :** మూడేళ్ల తర్వాత నల్లగొండ కాంగ్రెస్ నాయకులను నేనే సర్కస్ ఆట ఆడిస్తానని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. ఎంత ఎగిరినా మూడేళ్లే కదా.. ఆ తర్వాత మీకు మేము చూపిస్తాం బిడ్డా సర్కస్ ఆట అని ఘాటుగా వ్యాఖ్యానించారు జగదీశ్ రెడ్డి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై తుంగతుర్తి నియోజకవర్గంలోని పాటిమట్ల గ్రామంలోని లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మోత్కూరు, అడ్డగూడూరు మండలాల బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మోత్కూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ అమీర్, మహేశ్వరం హనుమంతు, వెంకట్‌తో పాటు పలువురు నాయకులకు జగదీశ్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి ప్రసంగించారు. 2018లో నల్గొండ నాయకులను ఓడగొట్టే బాధ్యత తీసుకున్నా, అందరిని ఓడించిన.. ఇప్పుడు వీళ్లందరినీ సర్కస్ ఆడించే బాధ్యత తీసుకుంటా, వీళ్ళతో ఆడిస్తా. కాంగ్రెస్ నాయకుల ఉడతా ఊపులకు మేము భయపడం. కేటీఆర్ రేవంత్ రెడ్డిని హౌలే అంటే బండి సంజయ్ ఒకటే ఏడుస్తున్నాడు. బండి సంజయ్‌కి ఏం సంబంధం అసలు? కాంగ్రెస్ మంత్రులు ఏమో మేము అనలేకపోయినా కేటీఆర్ అన్నాడు అని సంతోష పడుతుంటే.. బీజేపీ మంత్రులు ఏమో ఏడుస్తున్నారు. రేవంత్ రెడ్డిని హౌలే అంటేనే మీకు అంత కోపం వస్తుంది కదా.. అలాంటిది తెలంగాణ కోసం చావు అంచులదాకా వెళ్లిన కేసీఆర్‌ని లాగులో తొండలు వేస్తా, గుడ్లు పీకి గోలీలు ఆడుతా, పేగులు తీసి మెడలో వేసుకుంటా, ఉరి తీస్తా, పెట్రోల్ పోసి సంపుతా అన్నప్పుడు కేటీఆర్ హౌలే అని అంటే తప్పేముంది అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. మోదీ తెలంగాణలో ఈడీ రైడ్స్ కేసీఆర్ మీద బీఆర్ఎస్ పార్టీ మీద చేయిస్తున్నాడు. తమిళనాడులో అక్కడి స్టాలిన్ ప్రభుత్వం మీద ఈడీ రైడ్స్ అవుతున్నాయి.. కానీ ఇక్కడ తెలంగాణలో రేవంత్ ప్రభుత్వాన్ని మోదీ కాపాడుతున్నాడు. మోదీ శత్రుత్వం చూపించాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం మీద, రేవంత్ రెడ్డి మీద చూపించాలి కానీ ఇక్కడ వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ మీద చూపిస్తున్నాడు అని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.

# ప్లాంటేషన్ పోడుకు వెళ్తున్న జేసీబీల అడ్డగింత



**కారేపల్లి, జూలై 30 :** ప్లాంటేషన్ పోడులో ఫారెస్ట్ అధికారులు పనులు ప్రారంభించారు. కాగా ప్లాంటేషన్ పోడుపై పోడుదారులు, ఫారెస్ట్ మధ్య వివాదం సాగుతూ ఉద్రిక్తలకు దారితీసి కేసు పెట్టుకునే వరకు వచ్చింది. ఈ క్రమంలో ఫారెస్ట్ అధికారులు వివాదాస్పద ప్లాంటేషన్ పోడులో మంగళవారం నుండి పనులు ప్రారంభించారు. ఖమ్మం రూరల్ ఏసీపీ పరిధిలోని పోలీస్ సిబ్బంది సీఐ తిరుపతిరెడ్డి, కారేపల్లి, కామేపల్లి ఎస్ఐల ఆధ్వర్యంలో బందోబస్తు మధ్య ఫారెస్ట్ అధికారులు బుధవారం కూడా పనులు చేయడానికి జేసీబీలతో ప్లాంటేషన్ పోడుకు వెళుతుండగా పోడుదారులు అడ్డుకున్నారు. జేసీబీలను అడ్డుకుని తమకు ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే ప్లాంటేషన్‌లో పనులు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు, ఫారెస్ట్ అధికారులు పోడుదారులతో మాట్లాడారు.

# పోలవరం నిర్వాసితుల పరిస్థితి దారుణం

### •ఏటా హామీలే తప్ప ఆదుకునే ప్రయత్నం లేదు •వరదలు ముంచెత్తినా పట్టింపు లేని పాలకులు

**ఏలూరు,జూలై30:** ఉమ్మడి ఏపిలో పోలవరం మొదలయినా, రాష్ట్రం విడివడి 12 ఏళ్లు దాటినా పోలవం నేటికీ కలగానే మగిలింది. పాలకుల చిత్తశుద్ధి లోపం, అవినీతి, కాంట్రాక్ట్ సంస్థల మోసాల కారణంగా పోలవరం నిర్మాణ కాలం పెరుగుతూనే ఉంది. ఇప్పుడు 2027 నాటికి పూర్తి చేస్తామని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రకటించింది. జగన్ ఐదేళ్ల కాలంలో దానితో ఆడుకున్నారు. ఇకపోతే దశాబ్దాలుగా పోలవరం ప్రాజెక్టు అనేక పార్టీలకు ఎన్నికల హామీగా ఉంటోంది. గత ప్రభుత్వం కూడా 2019 నాటికే ప్రాజెక్టు పూర్తి చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పింది. కానీ దానికి తగ్గట్టుగా పనులు చేయలేకపోయింది. ఐదేళ్లు దాటిన వైసిపి ప్రభుత్వం కూడా హామీని నిలబెట్టుకోలేదు. 2021 నాటికే పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లిస్తామని చెప్పినా నెరవేరలేదు. కానీ ఇప్పుడు దానిని మరో ఏడాదికి పొడిగించింది. ఓ దశలో ఎప్పటికిపూర్తవుతుందో అన్న సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పునరావాస ప్యాకేజీ పెద్ద సమస్యగా మారింది. వీరికి పరిహారం ఇస్తే ఖాళీ చేయడానికి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు సిద్దంగా ఉన్నారు. ప్యాకేజీ ఇవ్వకుండా ఖాళీ చేయకూడదని ఎ.పి హైకోర్టు కూడా ఆదేశించింది. మొత్తంగా పోలవరం ప్రాజెక్టు వ్యవహారం పెద్ద ప్రహసనంగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపు కోవడానికి యత్నిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానిని నిలదీసి, నిధులు రాబట్టడంలో విఫలమవుతోంది. బాధితులు మాత్రం నిలువు నీళ్లలో, ఇప్పుడు వరదల సమయంలో చీకట్లో కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సంగతి ఆ తర్వాత ప్రస్తుతం వరదల సమయంలో సహాయక చర్యలు చేపడదామనే ఆలోచన కూడా ప్రభుత్వాలకు రావడం లేదు. దీంతో కొద్దిపాటి వరదలకే ఊళ్లన్నీ జలమయమవుతున్నాయి. కాఫర్ డ్యామ్ మూసేశాక బ్యాక్ వాటర్ మూలంగా వంద గ్రామాలు జలదిగ్బంధంలో ఇరుక్కుంటున్నాయి. మాట తప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు మూలంగా మన్యం వాసులు బాధితులుగా మిగిలారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు సహా అందరూ నానా ఇబ్బందులు పడుతున్నారు. సహజంగా జులై మధ్య నుంచి ఆగస్టు ఆఖరు వరకూ గోదావరికి ఉధృతంగా వరద తాకిడి ఉంటుంది. ఈసారి సీజన్ ప్రారంభంలోనే వరదల ప్రభావం కనిపిస్తోంది. ఇది రాబోయే నెల రోజుల పాటు మరింత తీవ్రంగా ఉండే ప్రమాదం ఉంది. అదే జరిగితే నిర్వాసితులు అనేక అవస్థలు పడాల్సి వస్తుంది. గతంలో గోదావరికి పెద్ద వరదలన్నీ ఆగస్టులోనే వచ్చాయి. కాబట్టి వచ్చే నెల పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అత్యంత కష్టకాలం. ఇప్పటికే అవకాశం ఉన్నవారంతా ఒడ్డుకు చేరారు. కానీ గిరిజనలకు మాత్రం కాలనీలు సిద్ధం చేయక, ప్యాకేజీ అందక వరదల్లోనే గడపాల్సిన దుస్థితి దాపురించింది. ఇప్పుడు వరదల్లో వారికి రవాణా సదుపాయాలు కూడా లేవు. నిత్యావసర సరుకులు కూడా అందుబాటులో ఉంచలేదు. గత ఏడాది ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ఏర్పడిన సమస్యలపై ముంపు బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో అధికారులు తప్పిదాన్ని అంగీకరించారు. ఈసారి కూడా గత ఏడాది అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్నట్టు లేదు. ఉద్దేశ పూర్వకంగానే ఇలా వ్యవహరిస్తున్నారు. ఆహార పదార్థాలు, కిరోసిన్ వంటివి అందుబాటులో ఉంచడం మీద శ్రద్ధ పెట్టడంలేదు. ఇప్పటికైనా యంత్రాంగం కదలాలి. నిర్వాసితులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలి. పడవలు ఏర్పాటు చేసి రవాణా సదుపాయం కల్పించాలి. వరద సహాయక చర్యలు సమగ్రంగా చేపట్టాలి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పునరావాస ప్యాకేజీ అమలుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. దానికి భిన్నంగా సాగితే పోలవరం నిర్వాసితుల ఆగ్రహాన్ని ప్రభుత్వం చవిచూడాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం జాతీయ హోదా ఉన్న ప్రాజెక్టుని నిర్మాణ వ్యయంపై పరిమితులు విధించడం మానుకోవాలి. గత కొన్నేళ్లుగా వరద బాధలను, నిర్వాసితులను ఆదుకోవాల్సిన అవసరం గురించి మొత్తుకుంటున్నా పాలకులు మిన్నకున్నారు. చట్టాన్ని ప్రభుత్వమే యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ రాష్ట్ర ప్రజల అవసరాల కోసం సర్వం వదిలిపోతున్న వారి జీవితాలతో ఆడుకుంటున్నట్టు కనిపిస్తోంది.



## సానుకూల దృక్పథం ఆరోగ్యానికి శ్రీరామరక్ష (ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల,జూలై30:** పాజిటివ్ థింకింగ్..అంటే సానుకూల దృక్పథం అని అర్థం. అంటే మనం ఎల్లవేళలా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలి. దీనిని అలవాటు చేసుకోవాలి. అప్పుడు ఆరోగ్యం మన ఆధీనంలో ఉంటుంది. మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరించారు.రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని సూచించారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరం లోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. .మన శరీరం లోకి వెళ్లిన నీరు 4 గంటల్లో బయటికి వెళ్లిపోవాలి, లేకపోతే జబ్బులు తప్పవు. మన శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగగ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం.అందుకే ఋషులు అంటారు... 'మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటున్న మూర్ఖులం... నిజానికి మనం రోజూ కొద్దీ కొద్దీగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్టా పెరిగినట్టా... మనం ప్రతి రోజూ...నెగెటివ్ ఎనర్జీలతో కొద్ది కొద్దిగా మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి.



## భవిష్యత్ సోలార్ విద్యుత్‌దే !

ఇంధన వనరులు తరగిపోవడం, జలవిద్యుత్ ప్రాజెక్టులు ఖరీదైనవిగా మారడంతో ఇప్పుడు సోలార్ విద్యుత్‌పై దృష్టి పడింది. కేంద్రం కూడా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. అందుకు తగ్గట్లుగా వ్యక్తిగత ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీలు ఇస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్‌పై పరిశోధనలు పెరగాలి. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు సోలార్ పవర్ ఉత్పత్తిపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అలాగే సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ తమ ప్రాధాన్యంగా చెబుతున్నారు. ఇది సాకారమైతే మంచి ఫలితాలు వస్తాయి. అలాగే సోలార్ ఎనర్జీ ఉత్పత్తితో పాటు నిల్వ చేసుకునే అవకాశాలపైనా పరిశోధనలు జరగాలి. కేంద్ర రాష్ట్రాలు కలసి ఈ దిశగా అడుగులు వేయాలి. సోలార్ విద్యుత్‌పై జాతీయ విధానాలకు ప్రయత్నాలు చేయాలి. తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా గ్రామాలకు వెలుగులు విరజిమ్మాలి. అయితే ఇది జాతీయ సమస్య. దీనిపై జాతీయ విధానం రావాలి. సంప్రదాయ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ ఖరీదైనదిగా చెబుతున్నారు. కానీ అధ్యయనం, పరిశోధనలు చేస్తే దీనిని చౌకగా తాయరు చేసే విధంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఈ క్రమంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చౌకగా ఉత్పత్తి చేసి దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం వెలుగులు నింపేలా చేయవచ్చు. ఇది పాలకుల చిత్తశుద్ధి, సమర్థతపై ఆధారపడి ఉంటుంది. నిరంతర విద్యుత్ అందితేనే ప్రగతి వేగం పుంజుకుంటుంది. భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉంటుంది. నిజానికి మనదేశంలో అనేక సహహజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించాలి. నిరంతర విద్యుత్ సాధిస్తే దానికి అనుబంధంగా అనేక విధాలుగా దేశం పురోగమిస్తుంది. సోలార్‌తో నడిచే వాహనాలు కూడా రాగలవు. ఎలక్ట్రిక్ వాహనాలు మెల్లగా వస్తున్నాయి. దీని మార్కెట్ కూడా



పెరుగుతోంది. దీంతో సోలార్ విద్యుత్ పెరిగితే అప్పుడు పెట్రో ఉత్పత్తులపైనా భారం తగ్గుతుంది. దేశంలోనే సోలార్ ఉత్పత్తుల కు మంచి ఆదరణ ఉంటుంది. నిజానికి రోడ్లు, మంచినీరు, విద్యుత్ అన్ని గ్రామాలకు ఇవ్వగలిగితే అంతకుమించిన అభివృద్ధి మరోటి ఉండదు. మనదేశంలో వనరులకు కొదవ లేదు. సోలార్ అందుబాటులోకి వస్తే ...కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత పెరుగుతుంది. అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని కూడా చేపడుతున్న కంపెనీలు ముందుకు రాగలవు. పారిశ్రామిక సెజ్‌లలో ప్రత్యేక రాయితీలు కల్పించవచ్చు. దీంతో పెట్టుబడి దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలను ప్రోత్సహించాలి. ఆ దిశంగా మన ఐఐటిలు పరిశోధనలు జరపాలి. దీనిపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేకిన్ ఇండియా అంటున్న ప్రధాని మన ఐఐటిల్లో సోలార్ విద్యుత్ పరిశోధనలకు పెద్దపీట వేయాలి. అంతే కాకుండా ఉన్న పరిశ్రమలను సోలార్‌తో నడిపించే అవకాశం ఉన్నవాటికి అదనంగా విస్తరించుకోవడానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలి. టెస్లా, మహింద్రా, టాటా సహా అనేక కంపెనీలు విద్యుత్ వాహనాలు విడుదల చేస్తున్నాయి. వీటికి ఛార్జింగ్ సమస్యలు ఉన్నాయి. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా తదితర యూరోప్ దేశాల్లో ఉన్నట్లుగా దారిపొడవునా ఛార్జింగ్ స్టేషన్లు రావాలి. అప్పుడే విద్యుత్ వాహనాలకు గిరాకీ పెరుగుతుంది. తద్వారా కర్బన ఉద్గారాల విడుదల తగ్గతుంది. దేశంలో తొలి సారిగా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ ధృవీకరణ పొందిన ఉత్పాదనతో ఎలక్ట్రిక్ వాహనాల ను విడుదల చేసింది. గుమ్మడిదల మండలం అన్నారం పారిశ్రామికవాడ లోని సోలార్ ప్రీమియర్ మాడ్యుల్ పరిశ్రమ రాయితీలను సద్వినియోగం చేసుకోవడానికి అదనంగా మరో సోలార్ యూనిట్‌ను విస్తరించింది. పెట్టుబడులు పెట్టి ఉన్న పరిశ్రమను అదనంగా విస్తరించింది. దీంతో అదనంగా 200 మెగావాట్ల విద్యుత్ తయారుచేయనుంది. అంతే కాకుండా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసి విడుదల చేశారు. అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. సోలార్ ఉత్పత్తి పెరిగితే పెట్రోల్, డీజిల్ వాహనాలకు స్వస్తి పలకనుంది. ఈ -వాహనాలు వస్తే వాయు కాలుష్యం తగ్గి పర్యావరణం ను రక్షించే విధంగా మారనుంది. సోలార్ పరిశ్రమలను స్థాపించే వారికి రాయితీలను విస్తరిస్తామని కూడా ప్రభుత్వాలు ప్రకటించాయి. సంగారెడ్డి పరిశ్రమ వ్యాపార విస్తరణలో భాగంగా వచ్చే ఐదేండ్ల కాలంలో ఈయూనిట్ సామర్థ్యాన్ని వెయ్యి మెగావాట్ల పెంచనున్నారు. దీంతో రాష్ట్రంలో నీటి విద్యుత్‌కు తోడుగా సోలార్ విద్యుత్ రానుంది. ఇందు కోసం రూ. 12 వందల కోట్ల పెట్టుబడితో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు కానుంది. పైలట్ ప్రాజెక్ట్‌గా పరిశ్రమలో సోలార్ వాహనాలు, అదనంగా సోలార్ విద్యుత్‌ను తయారు చేయనున్నారు.

## అంతరిక్ష రంగంలో అప్రతిహతంగా భారత్

అంతరిక్ష రంగంలో అప్రతిహతంగా భారత్ దూసుకెళుతోంది. గత రెండు దశాబ్దాలుగా ఈ రంగంలో భారత్ అద్భుత విజయాలతో ప్రపంచ దేశాలను ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఇస్రో శాస్త్రవేత్తలు తక్కువ ఖర్చుతో చంద్రయాన్ సిరీస్ ప్రయోగాలు విజయవంతం చేసి అంతరిక్ష చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. భారతదేశం, అమెరికా సంయుక్తంగా నిసార్ అనే ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ ఉపగ్రహం భూమిపై సంభవించే ప్రకృతి వైపరీత్యాలను మరింత ఖచ్చితంగా అంచనా వేయడంలో సహాయపడుతుంది. అలాగే భూమిపై నిఘా ఉంచడానికి ఉపయోగపడుతుంది. ఈ ప్రయోగాన్ని బుధవారం శ్రీహరికోట నుండి చేపట్టనున్నారు. ఈ మిషన్ ద్వారా రెండు దేశాల మధ్య అంతరిక్ష సహకారం మరింత పెరుగుతుంది. విపత్తు నిర్వహణ, వ్యవసాయ రంగాలలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయని భావిస్తున్నారు.ఇటీవల యాక్సియం-4 మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన ఇస్రో- నాసా ఇప్పుడు మరో బృహత్తర ప్రయోగానికి



సిద్ధమయ్యాయి. భూమిపైన సంభవించే ప్రకృతి వైఫరీత్యాలను మరింత కచ్చితంగా అంచనా వేసేందుకు, భూమిపై పక్కా నిఘాను ఉంచే నిసార్ ఉపగ్రహ ప్రయోగాన్ని చేపట్టేందుకు సిద్ధం అయ్యాయి. ఈ ప్రయోగాన్ని శ్రీహరికోట నుంచే ప్రయోగించనున్నారు. ఈ ప్రయోగంతో భారత్- అమెరికా అంతరిక్ష సహకారం మరింత పెరగడమే కాకుండా విపత్తుల నిర్వహణ, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి. నిసార్ అంటే నాసా ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్ అని అర్థం. ప్రస్తుతం భూమిపై జరుగుతున్న మార్పులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి నాసా -ఇస్రోలు ఈ నిసార్ ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధం అవుతున్నాయి.ఈ చారిత్రాత్మక మిషన్.. భూఉపరితలం, మంచు పర్వతాలపై జరుగుతున్న చిన్నచిన్న మార్పులను గతంలో ఎన్నడూ లేనివిధంగా పూర్తి వివరాలతో నమోదు చేయనుంది. వ్యవసాయం, ప్రకృతి వైపరీత్యాల పర్యవేక్షణ, సముద్రపు మంచు, హిమానీనదాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి హై రిజల్యూషన్ ఫోటోలను షేర్ చేస్తుంది. అంతరిక్ష పరిశోధనల్లో శక్తిమంతమైనవిగా పేరున్న రెండు దేశాలు కలిసి ప్రయోగం చేపడితే అదే నిసార్. భారత్, అమెరికా కలిసి చేపట్టిన నిసార్ ఉపగ్రహం ప్రయోగం గురించి ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. అత్యాధునిక టెక్నాలజీ వినియోగిస్తున్న ఈ శాటిలైట్ ప్రయోజనాలు కూడా అదే స్థాయిలో ఉన్నాయి. ప్రకృతి విపత్తుల నిర్వహణ, భూవాతావరణంలో మార్పుల అధ్యయనం, సముద్రాల అధ్యయనంలో ఊహించని మార్పులు చోటుచేసుకోనున్నాయి.

## పుట్లూరు మండల శాశ్విత తాసిల్దార్ను నియమించండి మహాప్రభు సిపిఎం ప్రజాసంఘాల డిమాండ్



**అనంతపురం** :పుట్లూరు మండలంలోని స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ లో రెగ్యులర్ ఎమ్మార్వో లేక రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు సమస్యలు చెప్పుకోవాలంటే ఎవరికి చెప్పుకోవా లో దిక్కు తెలియని స్థితిలో మండల ప్రజలు రైతులు ఉన్నారు ఎమ్మార్వో ఆఫీస్ లోకి పోతే తాసిల్దార్ లేడు మేమేం చేయలేము అని చెప్తా ఉన్నారు వెంటనే స్థానికంగా ఎమ్మార్వో ని ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తీర్చాలని సిపిఎం పార్టీగా కోరుతూ ఉన్నాం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సూర్య మాట్లాడుతూ దాదాపు రెండు నెలలు కావస్తున్నా కూడా స్థానికంగా ఎమ్మార్వో లేదని క్యాస్ట్ ఇన్కమ్ మరియు రైతులు ముటేషన్కు సంబంధించి సమస్యలను పరిష్కరించుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారు వెంటనే పుట్లూరు మండలానికి తాసిల్దారును ఏర్పాటు చేసి సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాం ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి ప్రజలు రైతులు గోడు ఎవరికి చెప్పుకోవాలో అని వాపోతున్నారు ఇంతవరకు ప్రజా పాలకులు గాని అధికారులు కానీ ఎవరు పట్టించుకోలేదు కావున వెంటనే కలెక్టర్ గారు ఆర్డీవో వెంటనే స్పందించి ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీగా కోరుతున్నాం ఇట్లు పాల్గొన్న నాయకులు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సూరి నాయకులు టి పెద్దయ్య,జి వెంకట చౌదరి,బి భాస్కర్ రెడ్డి,కే నాగభూషణ,జే పెద్దయ్య, వీటి కులాయప్ప, టి.ఆదినారాయణ, రామంజిల రెడ్డి, సుబ్బరాయుడు, నల్లప్ప,తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లకు కు వ్యతిరేకంగా ఆగస్టు 5వ తేదీన విద్యుత్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్



**ఏలూరు జిల్లా** : స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఆగస్టు 5వ తేదీన విద్యుత్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని ప్రజా వేదిక డిమాండ్ బుధవారం ఎర్రగుంటపల్లి గ్రామంలో సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ ఆధ్వర్యంలో మూడవరోజు సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ సీని యర్ నాయకులు జంగా రామచంద్రారెడ్డి సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ నాయకులు డి రంగనాథ్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల విధానాన్ని వ్యతిరేకించిన నారా లోకేష్ ఇప్పుడు ఆదానికి భయపడి స్మార్ట్ మీటర్ల బిగింపు విధానాన్ని అవలంబిస్తున్నారని దీనికి వ్యతిరేకంగా ఆగస్టు 5వ తేదీన జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి అన్నారు ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి సత్యనారాయణ వాసు సిపిఐ మండల కార్యదర్శి తోర్లపాటి బాబు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య కౌలు రైతులు సంఘం జిల్లా కార్యదర్శి దంతా కృష్ణ రైతు సంఘం నాయకులు తాడిగడప మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే స్వంత నిధులు 50లక్షలతో వాల్మీకి సర్కిల్ అభివృద్ధికి భూమిపూజ చేసిన మంత్రి కొలుసు, ఎమ్మెల్యే అమిలినేని





**అనంతపురం** :ఎమ్మెల్యే సొంత నిధులతో ఎమ్మెల్యే సంత నిధులతో 50 లక్షలతో వాల్మీకి సర్కిల్ అభివృద్ధి కోసం 2.20 కోట్లతో డ్రైనేజి కాలువ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కొలుసు, ఎమ్మెల్యే అమిలినేని కళ్యాణదుర్గం పట్టణంలోని వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి వాల్మీకి మహర్షి కాంస్య విగ్రహం ఏర్పాటు, సర్కిల్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తన స్వంత నిధులు వెచ్చించి చేపడుతున్న అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన గృహ నిర్మాణ, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుజిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, పార్టీ అబ్జర్వర్ నాగేశ్వర్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు, వాల్మీకి సోదర, సోదరీమణులు అనంతరం కళ్యాణదుర్గం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో నూతనంగా నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి కాలువ పనుల కోసం 15వ ఆర్థిక సంఘం నిధులు 2.20 కోట్ల రూపాయలతో చేపట్ట నున్న కాలువ పనులకు శంకుస్థాపన చేసిన గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుద

## తిమ్మారెడ్డి బస్టాండ్ నుండి సిరుగుప్ప చెక్ పోస్ట్ వరకు గుంతలపడ్డ R&B రోడ్డును బాగు చేయాలి CPM డిమాండ్



**ఆదోని** :తిమ్మారెడ్డి బస్టాండ్ నుండి సిరుగుప్ప చెక్పోస్ట్ వరకు ఆదోని – మాధవరం రోడ్డు పూర్తిగా గుంతలమయం అయిందని, వర్షం వస్తే గుంతల్లో నీళ్లు నిలిచిపోయి వాహనాలు తిరగలేని పరిస్థితి ఉన్నప్పటికీ రోడ్డును బాగు చేయడం లేదని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఐ కే ఫ్యాక్టరీ ఎదురుగా రోడ్డుపై ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే వెంకటేశులుమాట్లాడుతూ కుటమి ప్రభుత్వం సంక్రాంతి లోగా రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు ఉండాలని చెప్పారని, ప్రస్తుతం శ్రావణమాసం మరియు దసరా రాబోతున్నా రోడ్లు మాత్రం బాగు చేయడం లేదని, కూటమి నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే మరియు కుటమి నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వం గుంతలమైన రోడ్లను బాగు చేయాలని లేని పక్షంలో రోడ్డు దిగ్బంధన కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ, మండల కార్యదర్శులు లక్ష్మన్న, లింగన్న, పట్టణ, మండల కార్యదర్శి వర్గ సభ్యులుపి ఎస్ గోపాల్, తిప్పన్న, %దీ%. వీరారెడ్డి పట్టణ నాయకులు నాగరాజు, వెంకటేష్, మండల నాయకులు, వెంకటేష్, వీరేష్, రమేష్, మల్లయ్య, వీరన్న, మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఆధునిక “సూపర్ ఫ్రూట్ : అవకాడో

**(31 జూలై “జాతీయ అవకాడో దినం” సందర్భంగా)**

అవకాడో అనే ఆధునిక అమృత ఆహారం నేడు అద్భుత పోషక విలువలతో “సూపర్ ఫ్రూట్”గా ప్రసిద్ధిగాంచింది. అమెరికా లాంటి పాశ్చాత్య దేశాల్లో విస్తారంగా వినియోగిస్తున్న అవకాడో పండ్లు నేడు భారతదేశంలోకి అడుగిడి అందరికీ అమృత ఆహారంగా మన మెనూలో చేరింది. అవకాడో అనేది కూరగాయల వర్గానికి చెందినది కాదని, అది ఒక పండు అని తెలుసుకోవాలి. అవకాడో పండ్లను సలాడ్, టోస్ట్, స్మూథీస్, స్ప్రెడ్, రుచికరమైన పండుగా పలు రూపాల్లో ఉపయోగించడానికి అలవాటు పడుతున్నాం. ఇటీవల విశేష ఆదరణ పొందిన ఈ అద్భుత పండ్ల పోషక విలువలను ప్రజలకు తెలియజేయడానికి ప్రతి ఏట 31 జూలై రోజున “జాతీయ అవకాడో దినం” పాటించుట 2018 నుంచి పాటించుట ఆనవాయితీగా మారింది.

**అవకాడో ఫ్రూట్ పోషక విలువలు:**
ఆరోగ్యకరమైన, రుచికరమైన అవకాడో పండ్లలో అత్యంత ముఖ్యమైన పోషక విలువలు ఉంటాయి. అర్టి పండ్లలో కన్న అవకాడో పండ్లలో అధిక పొటాషియం ఉంటుంది. చెట్టు నుంచి తెంపిన తర్వాతనే అవకాడో పండుతుంది. ఆకలి పెంచడానికి మంచి అపటైజర్గా పని చేస్తుంది. 2015లో అమెరికా దేశంలోనే దాదాపు 4.25 బిలియన్ల అవకాడో పండ్ల అమ్మకాలు జరిగాయి. గుండె ఆరోగ్యాన్ని పరిరక్షించే అవకాడోలో మంచి కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇన్సులిన్ నిరోధకతను సరి చేయగల అవకాడోలో విటమిన్ సి, ఈ, కె లాంటివి సమృద్ధిగా ఉంటాయి. అల్జీమర్స్ వ్యాధి కట్టడికి అవసరమైన ఒమెగా 3 ఫాటీ ఆమ్లాలు అవకాడోలో ఉంటాయి. అవకాడో ఉన్న ఓలిక్ ఆసిడ్ వల్ల చర్మం తేమతో ఎర్రబారకుండా, ఇర్రిటేషన్ కలిగించకుండా చర్మ ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది.జాతీయ అవకాడో దినం వేదికగా ఈ సూపర్ ఫ్రూట్ పోషక విలువలను అవగాహన పరచడం, పలు కొత్త రకాల అవకాడో రెసిపీలు, అవకాడో వంటల పోటీలు, మన భోజనంలో అవకాడోను నిత్యం చేర్చడం, అవకాడో ప్రేమికుల అభిప్రాయాలను తెలుసుకోవడం లాంటి ప్రచార కార్యక్రమాలు చేపట్టవచ్చు.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# పావులు కదపడంలో ప్రపంచ మేటి దివ్య దేశ్ముఖ్

**(భరతమాత ముద్దు బిడ్డ దివ్యదేశ్ముఖ్ “ఫిడే మహిళా చెస్ ప్రపంచ కప్ విజేత”గా నిలిచిన శుభ సందర్భంగా)**

19-ఏండ్ల దివ్య చదరంగ చరితం, అద్భుత విజయాల భరితం. అంచనాలకు మించి రాణించింది. భారతాన్ని మురిపించింది. తన వ్యక్తిగత విషయాల్లో పలు చేదు అనుభవాలను సహించింది. అద్వితీయ ప్రతిభను ప్రదర్శించింది.కీలక దశల్లో ఒత్తిడిని జయించింది. చదరంగ 'భారత యువరాణి'గా కీర్తి కిరీటాన్ని సగర్వంగా భారతీయుల జయజయధ్వానాల మధ్య చేజిక్కిం చుకుంది. “ఫిడే మహిళా చెస్ ప్రపంచ కప్” ఉత్కంఠభరిత ఫైనల్లో మన దేశానికి చెందిన రెట్టింపు వయస్సు (38 ఏండ్లు), అపార అనుభవం కలిగిన గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపితో తలపడి, తన సత్తాను చాటి టై-బ్రేకర్లో తొలిసారి ఫిడే చాంపియన్షిప్ చేజిక్కించుకున్న భారతీయ మహిళగా రికార్డు నెలకొల్పడమే కాకుండా 50,000 డాలర్ల నగదు గెలుచు కోవడంతో పాటు అరుదైన పద్ధతిలో కావాల్సిన నార్మ్ను సొంతం చేసుకొని “గ్రాండ్ మాస్టర్” హోదాను పొందిన దివ్య దేశ్ముఖ్ మన భారతీయ యువత చదరంగ సత్తాను ప్రపంచానికి రుచి చూపింది.


**'గ్రాండ్ మాస్టర్' హోదా పొందిన 4వ భారతీయ మహిళగా దివ్య దేశ్ముఖ్:**
09 డిసెంబర్ 2005న నాగపూర్లో జన్మించిన దివ్య కేవలం మూడేళ్లలోనే తన చదరంగ ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తూ అందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. నాగపూర్కు చెందిన మరాఠీ కుటుంబంలో ఇరువురు గైనకాజి స్టులైన డా: నమ్రత – డా: జితేంద్ర దేశ్ముఖ్ దంపతులకు జన్మించిన దివ్య “భవన్స్ భగవాన్దాస్ పురోహిత్ విద్యా మందిర్ సిబిఎస్ఈ-పాఠశాల”లో విద్యాభ్యాసం పూర్తి చేసింది. 12వ తరగతి తర్వాత దూర విద్యలో చదువులను కొనసాగిస్తూనే చదరంగ బోర్డుపై పావులు కదపడంలో రాటుదేలి పోయింది.గ్రాండ్ మాస్టర్ (జిఎం) హోదా పొందిన 88వ భారతీయు రాలిగా, 4వ భారత మహిళగా హంపి కోనేరు, వైశాలి రమేష్బాబు, హారిక ద్రోణవల్లి త్రయం సరసన 4వ భారతీయ మహిళగా నిలిచింది. కోనేరు హంపి జిఎం హోదా పొందిన 2002లో దివ్య జన్మించనే లేదు. భారత తొలి జిఎంగా 1988లో విశ్వనాథన్ ఆనంద్? నిలువగా, అతి చిన్న వయస్సులో జిఎం హోదాను పొందిన వాడుగా డి. గుకేష్ నిలవడం గత భారత ఘన చదరంగ చరిత్రగా రికార్డుల్లో నిక్షిప్తం అయ్యింది. నిజానికి జిఎం టైటిల్ పొందడానికి మూడు జిఎం నార్మ్లతో పాటు 2,500లకు మించి ఫిడే రేటింగ్ను కూడా పొంది ఉండాలి. కాని దివ్య జిఎం హోదా పొందడానికి ప్రముఖ చెస్ టోర్నీల్లో చాంపియన్షిప్ పొంది ఉండాలనే నిబంధనను పూర్తి చేసేందుకు ఫిడే వూమెన్స్ వరల్డ్ కప్ గెలుచుకొని అరుదైన పద్ధతిలో జిఎం హోదాను మన దివ్య పొందడం హర్షదాయకం.

**దివ్య దేశ్ముఖ్ చదరంగ ఘన చరిత్ర:**
తొలుత బ్యాడ్మింటన్ ఆటను ఆడిన దివ్య తన 4వ ఏట తండ్రి చొరవతో చదరంగం వైపు ఆకర్షితురాలై, తన 5వ ఏట తొలి చెస్ బహుమతి పొందింది. 2005లో జన్మించిన దివ్య తన 7వ ఏటి నుంచే చదరంగ పోటీల్లో పాల్గొనడం ప్రారంభించడం విశేషం. 2012లో ఏసియా స్కూల్ చాంపియన్షిప్తో పాటు పాండుచ్చేరిలో అండర్-7 నేషనల్ చాంపియన్షిప్, 2013లో ఏసియా యూత్ చెస్ చాంపియన్షిప్, 2014లో వరల్డ్ అండర్-10 గర్ల్స్ చెస్ చాంపియన్షిప్, ఏసియా యూత్ చాంపియన్షిప్, స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చాంపియన్షిప్, 2015లో కామన్వెల్త్ గేమ్స్, 2016లో ఏసియా యూత్ చాంపియన్షిప్, 2017లో అండర్-14 వరల్డ్ కెడెట్స్ చెస్ చాంపియన్షిప్, ఏసియా యూత్ చాంపియన్షిప్, కామన్వెల్త్ గేమ్స్, నేషనల్ అండర్-13 గర్ల్స్ చాంపియన్షిప్, 2019లో కామన్వెల్త్ చాంపియన్షిప్, 2020లో ఫిడే ఆన్లైన్ చెస్ ఒలంపియాడ్ లాంటి పలు చాంపియన్షిప్లను స్వంతం చేసుకుంది. 2021లో 21వ భారతీయ చదరంగ ఆటలో 21వ వూమెన్ గ్రాండ్ మాస్టర్ను చెజిక్కించుకుంది. 2022లో నాగపూర్లో నిర్వహించిన పోటీల్లో సీనియర్ నేషనల్ వూమెన్స్ చెస్ చాంపియన్షిప్,2023లో ఏసియా వూమెన్స్ చెస్ చాంపియన్ షిప్, 2024లో వూమెన్స్ అండర్-20 వరల్డ్ చాంపియన్షిప్, చెస్ ఒలంపియాడ్ లాంటి స్వంతం చేసుకొని అనతి కాలంలోనే పలు టోర్నీల్లో తన సత్తాను చాటడం ప్రారంభించింది. 2022లో మహారాష్ట్ర చెస్ అసోసియేషన్ నుంచి రూ: 50,000 నగదు బహుమతిని పొందింది. పెంపుడు కుక్కల పట్ల అభిమానాన్ని ప్రదర్శించే దివ్య దేశ్ముఖ్ జుట్టు విరబూసిన శైలిలో కనిపిస్తుంది. 10వ ఏటనే దివ్య జాతీయ చాంపియన్షిప్ పొంది, వివిధ ఏజ్ కేటగిరీల్లో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని విజేతగా నిలవడం పరిపాటిగా మార్చుకుంది.ఓటమి తప్పదనుకున్న చోటనే విజయ పుష్ప పరిమళాలను వెదజల్లింది. చదరంగ పావులు కదపడాన్ని ఉగ్గుపాలతో ఒంటపట్టించుకుంది. ప్రత్యర్థి ఎవరైనా చిత్తు చేయగల నైపుణ్యాన్ని కూడగట్టుకుంది. 19 ఏండ్ల దివ్య దేశ్ముఖ్ రానున్న రోజుల్లో భారత చదరంగ క్షేత్రంలో యువతకు మార్గదర్శకం చేస్తూ, అనేక అంతర్జాతీయ చెస్ టోర్నీల్లో విదేతగా నిలుస్తూ, దేశ క్రీడా స్ఫూర్తిని ప్రపంచానికి టాటాలని కోరుకుందాం.

డా : బుర్ర మధుసూదన్ రెడ్డి

# తహాఫుజ్ ఖత్మే నబువ్వత్ ఆధ్యాత్మిక సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**హుజురాబాద్ లో ఒక రోజు వర్క్ షాప్ ను విజయవంతం చేయండి**
**తహాఫుజ్ ఖత్మే నబువ్వత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పిలుపు**



**కరీంనగర్.**:-మజ్లిస్ తహాఫుజ్ ఖత్మే నబువ్వత్ ఆధ్యాత్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆగస్టు 9,10వ తేదీల్లో నిర్వహించే ఒక రోజు ఆధ్యాత్మిక సదస్సు (క్రియాశీలక వర్క్ షాపును) విజయవంతం చేయాలని తహాఫుజ్ ఖత్మే నబువ్వత్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మోహి యోద్దీన్ ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. హుజురాబాద్ పట్టణంలోని జామియా మస్జిద్ ఆవరణలో ఈఆధ్యాత్మిక సదస్సుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువతను ఇస్లాం నుంచి తప్పుదారి పట్టించి, ముస్లిం విద్యావంతులను ప్రలోభాల గురిచేసే ఇస్లాం వ్యతిరేక వర్గాల నుంచి మేల్కొలపడనికి, ముస్లిం సమాజాన్ని అప్రమత్తం చేయడానికి,ఈమాన్ విశ్వాసాన్ని సురక్షితంగా ఉంచడానికి ఈ వర్క్ షాపు ఎంతో దోహదపడుతుందని వివరించారు. ఇస్లాంలో ప్రవక్తల పరంపర ముగింపు..ముస్లిం యువత మేలుకొలుపు అనే అంశంపై వర్క్షాప్ ను, ఆగస్టు 9వ తేదీ శనివారం సాయంత్రం అసర్ నమాజ్ నుంచి మొదలై ఆగస్టు10వ తేదీ ఆదివారం ఇషా నమాజ్ వరకు కార్యక్రమం హుజురాబాద్ జామియా మస్జిద్లో నిర్వహించబడుతుం దన్నారు.ఈ వర్క్షాప్లో, ప్రస్తుత యుగంలో విశ్వాసాన్ని ప్రేరేపించే ప్రలోభాలు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా ఫిత్నా ఖాదియానీ, ఫిత్నా షకిలిత్, ఫిత్నా ఫయాజిత్, ఫిత్నా గోహర్ షాహి, ఫిత్నా ముంకరీన్ హదీస్, ఫిత్నా ఇంజనీర్ మహమ్మద్ అలీ మీర్జా అనే వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా, ప్రస్తుత సమాజంలో ఇస్లాం పేరుమీద చేస్తున్న ఇస్లాం వ్యతిరేక దురాఘతాలను ముస్లిం సమాజానికి, యువతకు, విద్యావంతుల కు కూలంకషంగా వివరించడానికి ఈ వర్క్ షాపును ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రాల్లో మతభ్రష్టత్వం గురించి మాట్లాడే ప్రముఖ పండితులు ఈ మతభ్రష్ట ప్రలోభాల నుండి తమ విశ్వాసాన్ని ముస్లింలు ఎలా కాపాడుకోవాలో పూర్తిస్థాయిలో వివరిస్తారన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండవసారి హుజురాబాద్ వేదికగా ఈబృహత్తర అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ముఫ్తీ ఘియాస్ తెలిపారు. ముస్లింల విశ్వాసాలను రక్షించడం, ప్రలోభాలకు గురై ఈమాన్ నుంచి ముస్లింలు ఏవిధంగా వైదొలుగుతున్నారో..ప్రజలకు తెలియజేయడం ఈ వర్క్ షాప్ ముఖ్యఉద్దేశమన్నారు. మజ్లిస్ తహాఫుజ్ ఖత్మే నబువ్వత్ కరీంనగర్ కమిటీ, ముస్లిం సోదరులందరూ, ముఖ్యంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని జమ్మికుంట,హుజురాబాద్, వీనవంక, చల్లూర్, శంకరపట్నం, ఎల్కతుర్తి, ఇల్లందకుంట, సైదాపూర్, చిగురు మామిడి హుస్నాబాద్ ప్రాంత ముస్లిం ఉపాధ్యాయులు, విద్యావంతులైన యువకులు, ఐటి, ప్రభుత్వ ఉద్యోగులు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, వైద్యులు, న్యాయవాదులు, వ్యాపారవేత్తలు, మీ విశ్వాసం, ప్రస్తుత, భవిష్యత్ తరాల ఈమాన్ ను, ఇస్లాంను పరిరక్షించే ఈ బృహత్తర యజ్ఞంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు హాఫిజ్ అహ్మద్ హిఫ్జి, కలీమ్ షరీఫ్, అబ్దుల్ రాఫె, తౌహీద్, మౌలానా షేక్ నయిమ్ హుస్సామి ముఫ్తి షాకిరోద్దీన్, హాఫిజ్ ఇమ్రాన్ బేగ్, హాఫిజ్ ఫహీం, మౌలానా సోహెల్, మౌలానా నజీర్ ఖురేషి, మౌల్వీ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా శైలజనాథ్ తెలుగుదేశం నాయకులు చుట్టూ తిరిగినరోజులు మర్చిపోయారా: సింగనమల మండల తెలుగుదేశం నాయకులు



**అనంతపురం** : అయ్యా శైలజ నాథ్ 2024 ముందు తెలుగుదేశం పార్టీ టికెట్ కావాలని సింగనమల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు చుట్టు తిరగడం మర్చిపోయారా శైలజనాథ్ తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ఇవ్వలేదని ఎన్నికల తర్వాత వైసిపి పార్టీలోకి చేరి తెలుగుదేశం విమర్శించడం నీకు తగదు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుని విమర్శించే స్థాయి నీది కాదయ్య శైలజనాథ్ ఎన్నికల ముందు జగన్ అవినీతిపరుడని అని తమరు విమర్శించారు. ఇప్పుడు జగన్ నీతి నీతివంతుడయ్యాడా. మా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విమర్శించే అర్హత నీకు లేదు తెలుగుదేశం పార్టీ అనేది ఒక సముద్రం లాంటిదని అలాంటి పార్టీని విమర్శించడం నీకు తగదు. నియోజకవర్గ అభివృద్ధికి శాసన సభ్యురాలు బండారు శ్రావణి కృషి చేస్తుంటే ఓర్వలేక తెలుగుదేశం పార్టీని విమర్శించడం దిగజారుడు తనమేనని.నియోజకవర్గంలో ఉపాధి హామీపై తమరు రాద్ధాంతం చేస్తున్నారు. కానీ గత మీ ప్రభుత్వంలో ఉపాధి హామీల అవినీతి జరగలేదా?అయ్యా శైలజనాథ్ మా సింగనమల మండలంలో మీ వైసీపీ ప్రముఖ నాయకుడుగా చెప్పుకునే ఒక వ్యక్తి ఇసుక మాఫియా చేస్తున్నాడని నీకు కనిపించలేదా నారా చంద్రబాబునాయుడు సింగపూర్ కు పరిశ్రమలో తేవడానికి వెళితే సింగపూర్ కి నారా చంద్రబాబునాయుడు ఊరేదగన్నడం నీకు ఆ స్థాయి లేదు మరోసారి ఇలాంటి విమర్శలు చేసేటప్పుడు ఆలోచించి మాట్లాడాలని తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గుత్తా ఆదినారాయణ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి సింగల్ విండో అధ్యక్షుడు గుర్రం లక్ష్మీనారాయణ సీనియర్ తెలుగుదేశం నాయకులు గోరంట్ల మారుతీ నాయుడు తరిమెల పెద్దిరెడ్డి మాసుల చంద్రమోహన్ కొయ్యగూర పెద్దన్న దండు విజయ్ కుమార్ ఖాదర్ వలీ గురుగుంట్ల నారాయణస్వామి కల్లుమడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్లను సీజ్ చేసిన ఆర్డీఓ కేశవ నాయుడు



**శింగనమల** :అనంతపురం జిల్లా శింగనమల మండలంలోని తరిమెల గ్రామ సమీపం పెన్నానది నుండి అక్రమంగా టిప్పర్ల ద్వారా ఇసుకను తరలిస్తుండగా అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు దాడులు నిర్వహించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను సీజ్ చేసి గార్లదిన్నె పోలీస్ స్టేషన్ తరలించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ శింగనమల తహాశీల్దార్ శేషారెడ్డి ఆధ్వర్యంలో అర్ధరాత్రి పెన్నానదిలో తనిఖీలు నిర్వహిస్తుండగా తరిమెల సమీపం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలపై దాడులు నిర్వహించి ఆ వాహనాలను సీజ్ చేసినట్లు తెలియజేశారు.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

## ఆదోని పట్టణంలో ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి అంకురార్పణ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి



**ఆదోని :** ఆదోని నియోజక వర్గం లో కపటి గ్రామం నందు మోహన్ రెడ్డి ట్రేడర్స్ ఫామ్ హౌస్ ఎదురుగా ఇస్కాన్ టెంపుల్ నిర్మించడానికి మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి గారు 58 సెంట్లు స్థలాన్ని విరాళంగా ఇవ్వడం జరిగింది. అలాగే మోహన్ రెడ్డి గారు ఇతరులు స్థల దాతలు కలిసి 120 సెంట్లు ఇవ్వగా మొత్తం 1.78 సెంట్లలో దేవాలయాన్ని నిర్మించుటకు ఇస్కాన్ దేవాలయం పెద్దలకి ఈ స్థలాన్ని అప్పగించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే కోరగా దేవాలయాన్ని త్వరగా పూర్తి చేయాలని కోరడమైనది. దేవాలయ నిర్మాణంలో పట్టణంలోని ప్రముఖులు వ్యాపారవేత్తలు అందరూ భాగ్యస్యములై నిర్మించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధుసూదన్ గారు, ఇస్కాన్ కిరణ్, చంద్రశేఖర్, సురేష్, విశ్వహిందూ పరిషత్ నాయకులు బసవన్న గౌడ్, ప్రతాప్ స్వామి, విరుపాక్షి స్వామి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి,అశోక్ నంద రెడ్డి, సుబ్బారెడ్డి, గుర్రెడ్డి, నారాయణ, భాస్కర్, దేవదాస్ తదితరులు పాల్గొన్నార

## త్వరలో నగరపాలక మరో పెట్రోల్ పంప్ ప్రారంభం




**కర్నూలు :**19వ వార్డు జొహరపురం రోడ్డున నగరపాలక సంస్థ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ పనులు దాదాపు పూర్తి అయ్యాయని, వచ్చే వారంలో పంప్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన పెట్రోల్ పంప్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే బుధవారపేటలో వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. బుధవారపేట శ్రీ దామోదరం సంజీవయ్య పార్కులో సౌకర్యాలపై స్థానికులను ఆరా తీశారు. నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఈఈ నరేష్, ఏఈ జనార్ధన్, పారిశుద్ధ్య తనిఖీదారులు రమేష్, హుస్సేన్, మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు

## వేములపాడు లో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం



**యాడికి .:**తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండలం వేములపాడు గ్రామంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్న ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ చంద్రబాబు కార్యక్రమం ఈ కార్యక్రమంలో ప్రజల నుండి విశేష స్పందన చంద్రబాబు గారు ముఖ్యమంత్రి అయినప్పుడు నుండి మాకు ఏ పథకాలు రాలేదు జగనన్న ప్రభుత్వంలో అన్ని పథకాలు వస్తుండే అని ప్రజలు జగనన్నను గుర్తు చేసుకుంటున్నారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సర్పంచ్ ఓంకారమ్మ ఆధ్వర్యంలో మండల నాయకులు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెన్నపూస వెంకటారామిరెడ్డి,మండల కన్వీనర్ సంజీవ రాయుడు,సాంబశివ, రసూల్, శామీర్ మల్లికార్జున, యుగేంద్ర, చాకలి వీరాంజనేయులు లాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పుట్లూరు మండల కస్తూర్బా హై స్కూల్ నందు మంచినీటి సరఫరా కల్పించండి



**అనంతపురం** :బిజెపి శింగనమల నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ, సింగనమల నియోజకవర్గం, అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. విషయం ఏమనగా సింగనమల నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని మండల కేంద్రాల్లో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ స్కూల్స్ , మోడల్ స్కూల్స్, ఎస్సీ, బీసీ హాస్టల్లో ఉన్నటువంటి అనాధ విద్యార్థిని విద్యార్థులకు సంవత్సరానికి రెండుసార్లు హెల్త్ చెకప్ చేయాలని మరియు వారికి ప్రత్యేక సౌకర్యాలు కలిపించాలని, అలాగే పుట్లురు మండలంలో ఆర్ డబ్ల్యూ ఎస్ డిపార్టుమెంటు ద్వారా తాగునీటి సౌకర్యం కోసం ఉన్న వంగనూరు నుండి పుట్లూరు మరియు నిట్టూరు నుండి పుట్లూరు వస్తున్న నీరు 9 గంటలు బోర్లు ఆడటం వలన,నీరు పుట్లూరు కి అందడం లేదు. నిట్టూరు మరియు వంగనూరులో 24 గంటలు మోటార్లు ఆడడానికి తగిన ట్రాన్స్ఫార్మర్లు అమర్చడానికి విద్యుత్ శాఖకు ఆదేశించవలసిందిగా ఎమ్మెల్యే బాండారు శ్రావణి కి విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లొమాడ రాము,మండల, రామిరెడ్డీ నరసింహారెడ్డి,రాజశేఖర్ రెడ్డి,సంజీవరెడ్డి,అధ్యక్షుడు కృష్ణ మోహన్,ఉపాధ్యక్షుడు ఎంవి సుబ్బయ్య,జంగంఅయ్యప్ప ,ఈశ్వరయ్య,రమేష్, గంగదర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ రాష్ట్ర రథసారధిబిజెపి పివిఎన్ మాధవన్ ను కలిసిన పుట్లూరు బిజెపి నాయకులు



**అనంతపురం :** అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా ఆయన పలు కార్యక్రమాలలో వివిధ క్షేత్రాల సమావేశం, చాయ్ పే చర్చ, శ్రీ కొండప్ప విగ్రహానికి పూలమాల సమర్పణ, శ్రీకృష్ణ కళా మందిర్ నుండి లలిత కళా పరిషత్ వరకు ర్యాలీ, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలలో బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో సింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులు రెడ్డి , లొమాడా రాము, స్వరూప్, రాంబాబు, సంజీవరెడ్డి, వీరభద్ర, ఎంవి. సుబ్బయ్య, ఈశ్వరయ్య,తాడిపత్రి అధ్యక్షులు శేషానంద్ రెడ్డి, కృష్ణమోహన్, చెన్న రంగనాయకులు అనంతపురం వెళ్లి పాల్గొనడం జరిగినది.

## రైతుపాత అప్పులకు రైతు సంక్షేమ ఫలాలు జమ చేయద్దండి, ఏపీ రైతు సంఘం

**అనంతపురం :** వన్టైట్కం సెటీల్మెంట్బకాయిలు రైతులు కట్టాల్సిన పర్సంటిజ్ ఆర్ బి ఐ గైడ్ లైన్స్ ను బ్యాంకు నోటీస్ బోర్డులో ఉంచాలిఏపి రైతుసంఘముఅద్వర్యములో రైతాంగ సమస్యలపైన కల్లూరు స్టేట్ బ్యాంక్ మేనేజరు అంజిబాబు కి వినతిపత్రము ఇవ్వడముజరిగింది ఈసంధర్బంగా జిల్లారైతుసంఘముఅద్యక్షులు డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ

బ్యాంకులపరిదియందు చాలామంది రైతులు ,కౌలురైతులు ,పేద లబ్ధిదారులు ఉన్నారు మరి ముఖ్యంగా గత 5,6 సంవత్సరాలుగా వర్షాలు లేక చాలామంది రైతులు,కౌలు పంటలు సాగు చేసి నష్టపోవడం జరుగుతున్నది కావున , తల్లికివంధనము,విద్యార్థుల పీజురీయింబర్స్ ,ఉఫాదీహమీ శ్రామికుల కూలి నగదును పాతబకాయుల పేరుతో బ్యాంకులబదీలిప్రక్రియఅపాలి,వన్ టైమ్ సెటిల్ మెంట్ చేసినరైతులకు తక్షణమే స్కేలుఅప్ పైనాన్స్ ప్రకారము రైతులకుబుణాలు అందించాలి,బంగారుబుణాలు వడ్డిమాత్రముకట్టించుకోని రెన్యూవల్ చేయాలి,చాలామంది పేద రైతులు చేతివృత్తుల వారు ఉన్నారు వారిజీవన భృతికోసము ప్రత్యామ్నాయంగా బ్యాంకునుండి పాడి పశువులు, గొర్రెలకు మేకలకు ,రుణాలు ,ఇచ్చిఅదుకోవాలిఎందుకనగా పంట గిట్టుబాటు ధరలు లేక పంటలు సరిగా పడక ఇబ్బందులు పడుతున్నందున కనీసం బ్యాంకుల ద్వారానైనా అర్హులందరికీ రుణాలు మంజూరు చేయాలి వారి జీవన పరిస్థితులు మెండుగా ఉంటాయి కావున ఒకప్రక్క ప్రయివేట్ పైనాన్స్ వడ్డీవ్యాపారుల దగ్గర కంతులుకట్టలేక వారివేదింపులువల్ల జీవితాలు బుగ్గిపాలయ్యాయి వీటిని దృష్టిలో పెట్టుకొనిపాడిపశువులకు షెడ్లనిర్మాణాలకు,పశుపోషకాలకు చేతివృత్తుల వారికిఅన్నివర్గాల వారికి విరివిగా బుణాలు పి ఎం జి బి ద్వారా విరివిగా లబ్ధిదారులకుఅందించాలి, ఎటువంటి పూచీకత్తు లేకుండా 10లక్షలవరకు అన్నిరకాలబుణాలుఅందించాలని ప్రతి బ్యాంకు ఖాతాదారునికి ఇన్సూరెన్స్ కవరేజ్ కల్పించాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ద్వారా కోరడమైనది.ఈ కార్యక్రమంలో గార్లదిన్నె సిపిఐ మండల కార్యదర్శి రాముడు సీపీఐమండల సహాయ కార్యదర్శిరామకృష్ణ, రైతుసంఘము నాయకులు, నల్లప్ప, శంకర,నారాయణస్వామి,ముత్యాలు,సురేష్ ,అదెన్న రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.





## బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి బీ.సీ.ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు

**అందోని :**ఆదోని డివిజన్ బీ.సీ. ఫెడరేషన్ ఆధ్వర్యం లో స్థానిక కార్యాలయం నందు రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు మరియు బీ.సీ.నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం దాదాపుగా 18 నెలలు కావస్తున్న ఇంతవరకు ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు హామీ మేరకు బీ.సీ.లకు రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు హామీ ఇచ్చారు.కావున బీ.సీ.లకు వెంటనే రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి.అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో బీ.సీ.లకు పొ రుగు రాష్ట్రమైన తెలంగాణ యందు బీసీలకు 42% రిజర్వేషన్లు ఏర్పాటు చేయడమైనది. కావున ఆంధ్రప్రదేశ్ నందు అధిక శాతం ఉన్నటువంటి బీ.సీ.లకు, స్థానిక సంస్థలలో 50% రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలి, అలాగే బీ.సీ. హాస్టల్స్ కు



నూతన భవనాలు ఏర్పాటు చేయాలి. మరియు ఉన్న వాటికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. మరియు బీ.సీ. విద్యార్థులకు, ప్రతి విద్యార్థికి కూడా హాస్టల్ సీటు కల్పించే విధంగా ఏర్పాటు చేయాలి.అలాగే కేంద్రంలో ప్రధాన మంత్రి వర్యులు నరేంద్ర మోడీ గారు ఓ.బీ.సీ.లకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి,అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలి. అని డిమాండ్ చేయడమైనది.ఈ సమావేశంలో డివిజన్ ఉపాధ్యక్షులు, ధనాపురం శేషన్న, రిటైర్డ్ ఎమ్మార్వో పి.షేక్ శావలి,డివిజన్ గౌరవ సలహాదారులు బండారి రాజేశ్వరరావు, ఆదోని పట్టణ అధ్యక్షులు డాక్టర్ వీరేష్, తాలూకా గౌరవ సలహాదారులు, కపటి వీరభద్ర, బి రాముడు, జాయింట్ సెక్రెటరీ, బి వెంకటేష్, పట్టణ గౌరవ సలహాదారులు, రిటైర్డ్ టీచర్ రామలింగప్ప, నల్లారెడ్డి,బెస్త ప్రకాష్ , పట్టణ జాయింట్ సెక్రెటరీ, బి.చిన్న ఈరప్ప, దీపక్ కుమార్, పగడాల కిరణ్ కుమార్,కత్తి ప్రసాద్, ఈ.సీ. మెంబర్ తరుణ్ కుమార్,కౌతాళం మండల అధ్యక్షులు j.వీరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల సమన్వయం అవసరం - సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్!

### నందవరం మండల స్థాయి సమీక్షా సమావేశం

**నందవరం మండలం :**నందవరం మండలంలోని ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించేం దుకు అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ శ్రీ మౌర్య భరద్వాజ్ సూచించారు. బుధవారం నందవరం తహశీల్దార్ కార్యాలయం లో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలతో కలిసి ఆయన సమీక్షా సమావేశం లినిర్వహించారు.సభలో మాట్లాడుతూ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గ్రామాల్లో తలెత్తుతున్న సమస్యలను ప్రజా ప్రతినిధులు ముందుకు తెస్తూ, అధికారులు సమయానుకూల చర్యలు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. పులిచింత గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పైపులైన్ మరమ్మత్తుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. సమ్మర్ స్టోరేజ్ పాయింట్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలో రిసర్వే చేసిన ప్రాంతాల్లో 381 జాయింట్ ఎల్‌పీఎంలు ఉన్నాయని, భూసంబంధిత రికార్డులు సరిపోకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. జాయింట్ ఎల్‌పీఎంలు ఇద్దరు పక్షాలు కార్యాలయానికి వచ్చి అంగీకార పత్రాలు ఇస్తే వెంటనే సమస్యలను పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు.కోర్టు కేసులు ఉన్న భూ వివాదాలపై మాత్రం తీర్పు వెలువడే వరకు చర్యలు తీసుకోవడం సాధ్యం కాదని పేర్కొన్నారు.గతంలో ఇంటి పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులకు ఇప్పటికీ భూమి పొజిషన్ చూపించని ఘటనలు ఉన్నాయని గుర్తించి, తహశీల్దార్‌కు పూర్తి విచారణ జరిపి పొజిషన్ చూపించాలని ఆదేశించారు. ఇంకా ఇంటి స్థలం లేని వారు సచివాలయం ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని



సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో స్మశానవాటికల కొరత ఉందని గుర్తించి, తగిన స్థలాలను గుర్తించి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశం లో రెవెన్యూ, పంచాయతీ రాజ్, గ్రామ అభివృద్ధి శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## ఎస్ఎఫ్ఐ గార్లదిన్నె మండల నూతనకమిటీ ఎన్నిక

### ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఉపాధ్యక్షులు తరిమేల గిరి, సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్య ప్రకాష్

**గార్లదిన్నె :**విద్యార్థి ఉద్యమ వేగుచుక్క ఎస్ఎఫ్ఐ మండల మహాసభను బుధవారం నాడు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తరిమేల గిరి, జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్యప్రకాష్ మాట్లాడుతూ! గార్లదిన్నె మండలంలో విద్యారంగంలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. విద్యార్థులు నిరంతరం బస్సులు సమయానికి రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే ఆటోలలో ప్రయాణించాల్సిన దుస్థితిలో ఏర్పడుతున్నాయన్నారు. మండలంలోని మోడల్ స్కూల్ కు ప్రహరీ గోడ కూడా లేకపోవడం వల్ల నిరంతరం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో సమస్యలు విలయతాండవం చేస్తున్నది అన్నారు. ఒకే రూమ్లో తరగతులు నిర్వహించడం అక్కడే పడుక, భోజనశాల ఇలాంటి అనేక సమస్యలతో మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు



ఇక్కట్లు అలాగే మండల కేంద్రంలో బాలికల వసతి గృహం లేక తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటూ గడపాల్సిన పరిస్థితులు ఇటువంటి అనేక సమస్యలపై భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు విద్యార్థి సమస్యల కోసం నిరంతరం ఎస్ఎఫ్ఐ పనిచేస్తుందని అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఎస్ఎఫ్ఐ నూతన



మండల కార్యదర్శిగా మనోజ్, అధ్యక్షులుగా బన్నీ, ఉపాధ్యక్షులుగా సురేంద్ర, గని, సహాయ కార్యదర్శిగా శివ, జై కిరణ్ అదేవిధంగా మండల కమిటీ సభ్యులను మొత్తం 11 మందిని ఎన్నుకున్నామన్నారు. భవిష్యత్తు విద్యార్థి ఉద్యమ నిర్మాణంలో వీరు మరింత కృషి చేసేలా ఉద్యమిస్తారని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యశ్వంత్ సంతోష్ ,వినీల్ కుమార్, హర్ష, బాబు, కిరణ్, ఉదయ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి నవోత్సవాలు జయప్రదం చేయాలంటూ ఆదివాసి సంక్షేమ పరిషత్ పిలుపు.

**చింతూరు :** ఆగస్టు ఒకటి నుంచి జరగనున్న ఆదివాసి నవోత్సవాలు జయప్రదం చేయాలంటూ కోరుతూ బుధవారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్.(274/16). ఆధ్వర్యంలో కొత్తూరు. నారాయణపురం ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణిస్తూనే రాజ్యాంగంలో ఆదివాసుల కోసం కల్పించబడ్డారు చట్టాల కొరకు హక్కుల కొరకు తెలియవలసిన బాధ్యత ఉందని ఆయన విద్యార్థులకు ఉద్దేశించి మాట్లాడారు. ఆదివాసి ఉన్నత చదువుల్లో రాణిస్తేనే అభివృద్ధి చందగలరని అలాగే రాజ్యాంగం ద్వారా ఆదివాసులు కల్పించబడిన చట్టాలు అమలు అయితేనే ఆదివాసులు మనుగడ ఉంటుందని ఆయన అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9న ఐక్యరాజ్యసమితి గుర్తించిందని. ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం కూడా ఆదివాసులు సామాజిక రాజకీయాల హార్దికంగా అభివృద్ధి చెందాలని ఆదివాసి సంస్కృతి పరిరక్షించాలని ఆదివాసి చట్టాలు ప్రతి దేశంలో పగడబందిగా అమలు జరగాలని తద్వారా ఆదివాసుల హక్కు పొందగలరని ఆదివాసులు హక్కుల పరిపూర్ణంగా అందినీతి ఉద్యోగ ఉపాధి రాజకీయ పొలాలు పొందగలరని తద్వారా అభివృద్ధి చెందుతారని ఈ యొక్క ప్రపంచ ఆదివాసి దినోత్సవం ముఖ్య ఉద్దేశమని ఆయన తెలియజేశారు. నేటి విద్యార్థులే రేపటి భవిత భారత పౌరులని. ఆదివాసి విద్యార్థులు ఉన్నత చదువులు రాణిస్తూ జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న అన్ని పాఠశాలలో ఆదివాసి చట్టాల హక్కులు. సంస్కృతి నీ పాఠంశాల్లో చేర్చారని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే విద్యార్థులు చదువుకుంటేనే చదువుతోపాటు తమ జాతి మనుగడ కోసం ఆశితం కోసం రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం చైతన్యమై ఉద్య మించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాలలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. కొజ్జా శ్రీను తెలిపారు.



# వైస్సార్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ని సందర్శించడం జరిగింది

**బహుజనుల విద్యార్థుల హాస్టల్ బాధలు కూటమి ప్రభుత్వానికి కనిపించవా?**
**- కూటమి ప్రభుత్వంలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు త్రాగడానికి నీరు కూడా లేని పరిస్థితి**
**- మెనులో లేని భోజనం పెడుతున్న దుస్థితి**
**- కనీస సౌకర్యాలు కల్పించలేని సర్కార్**
**- ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల మీద దయ చూపుని కూటమి సర్కార్**
**- ప్రశ్నించే పవన్ కళ్యాణ్ విద్యార్థులు పక్షాన ప్రశ్నించకుండా ఎందుకు మౌనంగా ఉన్నారు**




**గార్లదిన్నె** అనంతపురం జిల్లా గుత్తి మండలంలో వైయస్సార్ విద్యార్థి విభాగం గుత్తి అధ్యక్షుడు ఇమ్రాన్ ఆధ్వర్యంలో గిరిజన హాస్టల్ సందర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ విచ్చేసి హాస్టల్ ని సందర్శించారు విద్యార్థులతో వారి సమస్యల గురించి మాట్లాడారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్ల బహుజనుల పిల్లల బాధలను చూడకుండా కళ్ళు మూసుకున్నదని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు భోజన సౌకర్యంలో నాణ్యత లేదని మెనులో ఉన్నది ఒకటి అక్కడ విద్యార్థులు తింటున్నది ఒక్కటి, మేస్, కాస్మోటిక్ చార్జీలు ప్రస్తుతమున్న ధరలకు అనుకూలంగా పెంచకుండా మొద్దు నిద్ర నిద్రపోతుందని విద్యార్థులకు సరిపడా వర్కర్స్ ను నియమించకుండా విద్యార్థులను ఇక్కట్లకు గురి చేస్తున్నదని వారు కూటమి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు మారుమూలన ఉన్నటువంటి హాస్టల్ల విద్యార్థులు స్కూల్ కి వెళ్లడానికి వారి హాస్టల్ నుంచి బస్సు కావాలని గత సంవత్సరాల కాలంగా అడుగుతున్న బస్సును కూడా వేపించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉన్నదని విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేవని ఆరోగ్యం చెడిపోతున్న వైద్యులు ఏఎన్ఎం హాస్టల్ని సందర్శించలేదని విద్యార్థులకు ఇవ్వవలసిన ట్రంక్ పెట్టె, గ్లాసులు, చాపలు,దుప్పట్లు ఇంకా ప్రభుత్వం ఇవ్వకుండా సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నదని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు జగదీష్ రాహుల్ రెడ్డి, మణి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# తంబళ్లపల్లె నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతన కమిటీలు బలోపేతం చేయండి




**మదనపల్లి:** అన్నమయ్య జిల్లాతంబాలపల్లి నియోజవర్గం కురుబ కోట మండలం ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నూతననాయకత్వాన్ని బలోపేతం చేయండి అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ కోట డానియల్ మాదిగ అన్నమయ్య జిల్లా ఇన్చార్జి డానిల్ మాదిగ డే కుమార్ ఆధ్వర్యంలో అంగళ్లో ముఖ్య నాయకులు సమావేశం భవిష్యత్ కార్యాచరణకు ప్రతి మాదిగ పల్లిలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగిరేట్లుగా చూసుకోవాలి గ్రామ కమిటీ నిర్మాణాల్లో భాగస్వాములు అవ్వాలి మన లక్ష్యం కోసం మందకృష్ణ మాది గ నాయకత్వంలో దళిత పి డి త వర్గాల కు కలిసి రావాలని పిలుపునిచ్చారు ఆయన ద్వారానే వెలకట్టలేని ఆత్మగౌరాన్ని దక్కిందని ఎమ్మార్పీఎస్ నాయకత్వంతో పాటు అన్ని సామాజివర్గాలు కలుపుకొని ఎం ఎస్ పి నాయకత్వాన్ని కూడా బలోపేతం చేసి సమాజంలో వీటి తో వర్గాల సమస్యలపై మందకృష్ణ మాదిగ సారథ్యంలో పోరాటాలకు సిద్ధం కావాలన్నారు ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు పాల్గొన్నారు సీనియర్ నాయకులు సిటిఎం సుధాకర్ మాదిగ కుమార్ మాదిగ యాపల నరసింహులు మాదిగ ఈశ్వరయ్య మాదిగవినోద్ కుమార్ మాదిగ మంచాల రాజు మాదిగ వేణు మాదిగ పాల్గొన్నారుద

# ఐదేళ్లలో 500 కోట్లు పెట్టి ప్యాలెస్ కట్టుకున్నాడు కానీ రాజధానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు మంత్రి పార్థసారథి




**అనంతపురం** పరిపాలన అంటే కేవలం 175 ఎమ్మెల్యే, 25 ఎంపీ సీట్లు అనుకున్నాడే కానీ ఐదు కోట్ల ప్రజల సంక్షేమం అభివృద్ధి అన్న మాట విస్మరించాడుఐదేళ్లు బటన్లు నొక్కాను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను అనేవాడుపరిశ్రమలు పెట్టిన వారిని బెదిరించి ఇతర రాష్ట్రాలకు తరలిపోయేలా చేశాడు తప్ప ఏనాడు ఒక్క పరిశ్రమ తీసుకురావాలని ఆలోచించలేదు. లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందజేసిన మంత్రి, ఎమ్మెల్యే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేస్తాంకళ్యాణదుర్గం నియోజకవర్గం అంటే తెలుగుదేశం పార్టీకి బలమైన నాయకులు, కార్యకర్తలు ఉండటమేఎమ్మెల్యే అమిలినేనితెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఎప్పుడు అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాళ్ళు పట్టుకునైనా బీటీపీ పూర్తి చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని కళ్యాణదుర్గం పట్టణం ప్రజావేదికలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకునేందుకు సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా విస్తృత స్థాయి సమావేశం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, పార్టీ పరిశీలకుడు నాగేశ్వర్ యాదవ్ లు పాల్గొన్నారుఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు అమలు చేసిన హామీలు అందుతున్న తీరును నేరుగా ప్రజల ద్వారానే తెలుసుకోవాలని ప్రతి ఒక్కరిని గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వారికి ఉన్న సమస్యలు ఇప్పుడు అందుతున్న పథకాల తీరును తెలుసుకునేందుకు సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో మూడు రాజధానులు అన్నారు కనీసం ఒక్క రాజధానిలో కూడా ఒక్క రూపాయి ఖర్చు పెట్టి అభివృద్ధి చేయలేదని, 500 కోట్లు ఖర్చు చేసి తన కుటుంబ విలాసాలా కోసం ఋషి కొండలో పెద్ద ప్యాలెస్ నిర్మించాడన్నారు.ఐదేళ్లు ప్రభుత్వ పరిపాలన అంటే 175 మంది ఎమ్మెల్యేలు, 25 మంది ఎంపీలు అనుకున్నాడే తప్ప 5కోట్ల మంది ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించాడని, బటన్లు నొక్కి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను అని ఐదేళ్లు చెప్పుకునేవాడు అన్నారు.రాయలసీమకు చెందిన వ్యక్తి అందులో ముఖ్యమంత్రి స్థానంలో ఉండి కూడా రాయలసీమలో ఉన్న ఒక్క సాగు, తాగునీటి ప్రాజెక్టులపై కనీస అవగాహన లేదని, నడు కూటమి ప్రభుత్వంలో రాయలసీమ ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి 3800 కోట్లతో హంద్రీనీవా ప్రాజెక్ట్ కాలువ వెడల్పు చేసి, సిమెంట్ లైనింగ్ వేసి నీటిని విధుల చేశారని, స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాను అన్నడే కానీ ఏనాడు దాని గురించి ఆలోచించలేదన్నారు.. పోలవరం పూర్తి చేసి కృష్ణా డెల్టాకు, ఉత్తరాంధ్రకు నీరిచ్చి మిగులు జలాలను రాయలసీమకు ఇవ్వాలనుకున్న వ్యక్తి చంద్రబాబు నాయుడని, కానీ నాడు జగన్ ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రి తొడగొట్టి, మీసాలు మెలేసి 2021 నాటికి పోలవరం పూర్తి చేస్తాము అన్నాడు, ఆయన తరువాత వచ్చిన నీటి పారుదల శాఖ మంత్రి అసలు పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేము అన్నాడు అంటే వారికి పోలవరం గురించి అవగాహన లేదన్నారునాడు పరిశ్రమలు తరలిపోయేలా చేస్తే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుమంత్రి నారా లోకేష్ అనేక దేశాలు తిరిగి రాష్ట్రానికి అవసరమైనా పరిశ్రమలు, పెట్టుబడులు తీస్తున్నారన్నారు. కళ్యాణదుర్గం ప్రాంత జీవనాడి అయిన బీటీపీకి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన నిధులు లేటు అవుతాయన్న ఎమ్మెల్యే అమిలినేని ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కాలువ పనులను తన స్వంత నిధులతో చేస్తుండటం చాలా గొప్ప విషయమన్నారు ఎమ్మెల్యే ఏమిలినేని మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఏ ప్రాంతంలో కూడా లేనంతగా ఇక్కడ తెలుగుదేశం పార్టీకి బలమైన నాయకులు, కార్యకర్తలు ఉన్నారని ఎప్పుడు వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారుఅర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పింఛన్లు, ఇంటి స్థలాలు, ఇల్లు వచ్చేలా చూస్తానని తెలిపారురాష్ట్రంలో కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.బీటీపీ ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాళ్ళు పట్టుకునైనా పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు నీరు అందిస్తానని అన్నారు.. ఇక్కడ మేము చేస్తున్న అభివృద్ధి చూసి ఈ ప్రాంతంలో వైసీపీ సానుభూతి పరులైన అనేకమంది సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీలోకి వస్తామని అడుగుతున్నారని పార్టీ ఆదినాయకత్వం ఒప్పుకుంటేనే పార్టీలోకి చేర్చుకుంటామని తెలిపారు

# దేవులపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాతూరి రామచంద్రరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



**ఏలూరు జిల్లా :** కుటుంబజంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లి గ్రామంలో చింతలపూడి నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ఇటీవల స్వర్గస్తులైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాతూరి రామచంద్రరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఏ ఇబ్బంది ఉన్నా నేను ఉన్నాను అని ధైర్యం చెప్పడం జరిగింది. పాతూరి రామచంద్రరావు గారి లాంటి నాయకుణ్ణి కోల్పోవడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని అన్నారు.

# తూవ్వచులక రాయుడుపాలెం, కొనిజర్ల రోడ్డు 4 కోట్ల తో అభివృద్ధి



**ఏలూరు జిల్లా**
:గత మూడు దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోని తువచల్క పంచాయతీరాజ్ రహదారిని మన గౌరవ శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ గారు నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్నారు.లింగపాలెం నుండి టి సి హెచ్ ఆర్ పాలెం మీదుగా కొనిజర్ల ధర్మాజీగూడెం వెళ్లే పంచాయతీరాజ్ రహదారిని అభివృద్ధి చేయాల్సిందిగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తో మాట్లాడి నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేయించారు.ఇందుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తి అయినది. మరో వారం రోజుల్లో రహదారి అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయి. 30 ఏళ్ల కాలంలో అభివృద్ధికి నోచుకోని ఎవరూ పట్టించుకోని అనేక రహదారుల అభివృద్ధి ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆధ్వర్యంలో జరగడం పట్ల ప్రజలు హర్షతిరేకం వ్యక్తం చేస్తున్నారు

# ప్రహరీ లేకపాయే ....పాడు పనులకు నిలయమాయే..

**దయనీయంగా జడ్పీ హైస్కూల్ దుస్థితి ...**








**గార్లదిన్నె**:గార్లదిన్నె మండల పరిధిలోని ఇల్లూరు గ్రామం గురించి పెద్దగా పరిచయం చేయవలసిన అవసరం లేదు. ఇది మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి స్వగ్రామం కావడంతో దేశం మొత్తం పరిచయం చేయనవసరం లేని గ్రామంగా చెప్పవచ్చు. అలాంటి గ్రామంలో ఉన్నటువంటి ఒక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడం వల్ల అనేక అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతోందని అక్కడి పరిస్థితులతో పాటు గ్రామస్తులు కూడా చెబుతున్నారు. చీకటి పడిందంటే ఆ దారిలో వెళ్లే మద్యం ప్రియులకి ఈ పాఠశాల ప్రాంగణం చక్కటి అనుకూల ప్రదేశంగా మారుతోంది. తాగుబోతులు విచ్చలవిడిగా మద్యం తాగి పాఠశాల ప్రాంగణంలోనే మద్యం బాటిల్లను పడవేయడం జరుగుతోంది. మద్యం తాగి బాటిళ్లను పాఠశాల గ్రౌండ్ లోనే పడేస్తుండడంతో వాటి గాజు పెంకుల వల్ల విద్యార్థులకు గాయాలు అయిన పరిస్థితులు కూడా చాలా ఉన్నాయి. అంతే కాకుండా నిర్మాణస్యంగా ఉండే ప్రదేశము, గ్రామ శివారులలో ఉండే ప్రాంతం కావడంతో మరిన్ని అసాంఘిక కార్యక్రమాలకు రాత్రిపూట అడ్డాగా మారుతుంది ఈ పాఠశాల. గతంలో ఇక్కడ వ్యభిచార కార్యక్రమాలు జరిగిన దాఖలాలు కూడా లేకపోలేదు. వాటిని గమనించిన అక్కటి వాచ్మెన్ మరియు స్థానికులు మందలించడం కూడా జరిగింది. విద్యా బోధన చేసి రేపటి పౌరులను తీర్చిదిద్దే పాఠశాలలో ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగడం చాలా బాధాకరమైన విషయమని స్థాని కులు చెప్పుకుంటున్నారు. అధికారులలో ఈ విషయంపై స్పందన మాట పక్కన పెడితే కనీసం కన్నెత్తి చూడటానికి కూడా తీరికలేని విధంగా కనిపిస్తున్నారు. పక్కనే ఉన్నటువంటి పాత కల్లూరు గ్రామం నుంచి కూడా విద్యార్థులను కల్లూరు లోని జడ్పీ హైస్కూల్ కు పంపాలంటే 44వ జాతీయ రహదారి దాటుకోవలసిన పరిస్థితి ఉండడంతో అక్కడ ప్రమాదాలు జరిగే భయంతో ఇల్లూరు పాఠశాల వైపు గ్రామస్తులు మొగ్గు చూపుతున్నప్పటికీ,ఈ పాఠశాలలో జరిగే అసాంఘిక కార్యక్రమాలు మరియు పాఠశాల పై ఉన్నటువంటి దుష్ప్రచారాల వల్ల సదారు గ్రామస్తులు కూడా ఈ పాఠశాల వైపు పిల్లలను చేర్పించడానికి మొగ్గు చూపడం లేదు. ఇల్లూరు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా పాఠశాలకు విద్యార్థులు వస్తూ ఉంటారు కానీ పాఠశాల పరిస్థితుల వల్ల తల్లిదండ్రులు భయాందోళనకు గురయ్యే పరిస్థితులు కూడా లేకపోలేదు. పాఠశాలకు విశాలమైన గ్రౌండ్ ఉండడంతో ప్రహరీ లేకపోవడం వల్ల ఈ విశాలమైన ప్రదేశం అనేక సాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతోం దని ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని త్వరితగతిన పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# ఎమ్మిగనూరుకు రైలు మార్గం కోసం కేంద్రమంత్రికి ఎమ్మెల్యే వినతి



**ఎమ్మిగనూరు :** ఢిల్లీలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ తో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మరియు కర్నూలు ఎంపీ బి. నాగరాజు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు మీదుగా కర్నూలు నుంచి హొస్పెట్ వరకు ప్రతిపాదిత కొత్త రైలు మార్గానికి గల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం కోసం వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఇదే అంశంపై సీఎం చంద్రబాబు నాయుడు రాసిన లేఖను మంత్రి అశ్విని కి అందజేశారు. మంత్రాలయం స్టేషన్ రోడ్డు లైనును అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక పర్యాటక ప్రదేశాలను ప్రోత్సాహమిచ్చినట్లు అవుతుందని తెలిపారు. ఈ రైల్వే లైను వల్ల పరిశ్రమల విస్తరణ మరియు కొత్త పెట్టుబడుల ఆకర్షణ, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి, ప్రాంతీయ నిరుద్యోగిత తగ్గించడంతో పాటు స్థానికుల జీవనప్రమాణాలు మెరుగుపడతాయని ఆ లేఖలో వివరించారు. అదే విధంగా ఎమ్మిగనూరు, ఆదోని చుట్టూ పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య, విద్య, రవాణ మరియు అత్యవసర సేవలు విరివిగా అందుబాటులోకి వస్తాయని కోరారు

# ఆముదంతో ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా..? ఇన్ని రోజులూ చెప్పలేదే..!

పూర్వకాలంలో మన పెద్దలు ఆముదాన్ని ఎక్కువగా ఉపయోగించేవారు. ఆముదంలో అనేక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. మన పెద్దలు ఆముదాన్ని వాడేవారు కనుక వారు ఆరోగ్యంగా ఉండేవారు. ఆముదాన్ని పలు ఆయుర్వేద ఔషధాల తయారీలోనూ ఉపయోగిస్తారు. అయితే ఆముదాన్ని రోజూ 1 టీస్పూన్ మోతాదులో రాత్రి పూట తీసుకోవాలి. దీంతో అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఆముదాన్ని తాగడం వల్ల పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు. ఆముదం తాగితే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మల బద్దకం తగ్గుతుంది. మరుసటి రోజు సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకానికి ఆముదం చక్కని ఔషధంగా పనిచేస్తుంది. దీన్ని తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. ముఖ్యంగా పేగుల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. జీర్ణ సమస్యలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.నొప్పులు, వాపులకు.. ఆముదంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. దీన్ని కాస్త వేడి చేసి రాయడం వల్ల వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్, కండరాల నొప్పులు, స్త్రీలకు వచ్చే రుతు సమయ నొప్పులను తగ్గించడంలో ఆముదం చక్కగా పనిచేస్తుంది. దీన్ని కాస్త వేడి చేసి రాస్తే చాలు ఆయా సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆముదంలో ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఆముదం చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. చర్మానికి కావల్సిన తేమను సహజసిద్ధంగా అందిస్తుంది. దీని వల్ల పొడి చర్మం ఉన్నవారికి మేలు జరుగుతుంది. చర్మం కాంతివంతంగా మారి మృదువుగా కనిపిస్తుంది. యవ్వనంగా ఉంటారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు సైతం తగ్గిపోతాయి. పగిలిన చర్మం లేదా పెదవులపై రాస్తుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.శిరోజాల సంరక్షణకు..ఆముదం జుట్టుకు కూడా సంరక్షణను అందిస్తుంది. ఆముదాన్ని తరచూ జుట్టుకు బాగా పట్టించి కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా చేస్తుంటే శిరోజాలు రాలిపోవడం తగ్గుతుంది. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా ఆరోగ్యంగా ఉంటుంది. శిరోజాలు నల్లగా మారుతాయి. ప్రకాశిస్తాయి. గాయాలు, పుండ్లను మానేలా చేయడంలోనూ ఆముదం పనిచేస్తుంది. ఆముదంలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. కనుక దీన్ని రాస్తుంటే చర్మ ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి. చర్మంపై వచ్చే వాపులు తగ్గిపోతాయి. ఆముదంలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఆముదాన్ని నోట్లో పోసుకుని పుక్కిలించి ఉమ్మేయాలి. దీన్ని ఆయిల్ పుల్లింగ్ అంటారు. ఇలా చేస్తుంటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి.ఎంత మోతాదులో తాగాలి..? 12 ఏళ్ల కన్నా ఎక్కువ వయస్సు ఉన్నవారు ఆముదాన్ని రోజుకు 15 ఎంఎల్ మోతాదులోనే తాగాలి.

# లింగపాలెం మండలం నరసన్న పాలెం వైఎస్ఆర్సిపి గ్రామపార్టీ అధ్యక్షులుగా కుక్క పల్లి సత్యనారాయణ



**ఏలూరు:**ఏలూరు జిల్లా లింగపాలెం మండలం నరసన్న పాలెం వైఎస్ఆర్సిపి గ్రామ పార్టీ అధ్యక్షులుగా కుక్క పల్లి సత్యనారాయణను ఎంపీపీ ముసునూరి వెంకట లక్ష్మి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్ను కోవడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ వైఎస్ఆర్సిపి నాయకు లు అభిమానులు కార్యకర్తలు శు భాకాంక్షలు తెలిపారు.

# గంభీర్ గరం గరం క్యూరేటర్‌పై విరుచుకుపడ్డ భారత చీఫ్ కోచ్

**నీకు దిక్కున్న చోటు చెప్పుకోపో అంటూ ఫైర్**
**ఓవల్‌లో టీమ్ఇండియా జోరుగా ప్రాక్టీస్**



**లండన్ :** భారత్, ఇంగ్లండ్ మధ్య అండర్సన్-టెండూల్కర్ టెస్టు సిరీస్ హాట్‌హాట్‌గా సాగుతున్నది. ఇరు జట్ల ప్లేయర్లు ఇప్పటికే నువ్వెంత అంటే నువ్వెంత అన్న తరహాలో మాటల తూటాలతో రెచ్చిపోతుంటే తాజాగా మరో వివాదం సిరీస్‌కు ఆజ్యం పోసింది. ఇంగ్లండ్‌తో మాంచెస్టర్ టెస్టును అద్భుత పోరాటపటిమతో డ్రా చేసుకున్న టీమ్ఇండియా సిరీస్ ఆశలను నిలుపుకుంది. గురువారం నుంచి ఇరు జట్ల మధ్య ఆఖరిదైన ఐదో టెస్టు మొదలుకానుంది. ఇందుకోసం మంగళవారం టీమ్ఇండియా కియా ఓవల్ మైదానంలో ప్రాక్టీస్‌కు వచ్చింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-2తో వెనుకంజలో ఉన్న గిల్‌సేన ఐదో టెస్టులో గెలిచి సిరీస్‌ను డ్రా చేయాలన్న పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలో ప్రాక్టీస్‌పై సిరీయస్‌గా దృష్టి పెట్టిన భారత క్రికెటర్లు ఓవల్ మైదానంలో చెమటోడ్చారు. అయితే ఇక్కడి వరకు బాగానే ఉంది. సాధారణంగా మ్యాచ్‌కు ముందు ఆయా జట్లకు కేటాయించిన ప్రాక్టీస్ పిచ్‌లపై సాధన చేస్తాయి. ఓవల్ మైదానంలో ఏర్పాటు చేసిన నెట్ ప్రాక్టీస్ సెషన్‌లో ఏర్పాట్లపై టీమ్ఇండియా చీఫ్‌కోచ్ గౌతం గంభీర్‌కు స్టేడియం చీఫ్ క్యూరేటర్ లీ ఫోర్టిస్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. భారత క్రికెటర్లు ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో అక్కడి వచ్చిన ఫోర్టిస్ ప్రధాన పిచ్ దగ్గరకు 2.5 మీటర్ల దూరంలో ఉండమంటూ ఆదేశించడం వివాదానికి కారణమని బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్ మీడియా భేటీలో పేర్కొన్నాడు. ప్రధాన పిచ్ దగ్గరగా వెళ్లవద్దని చెప్పడంపై తాము ఎలాంటి ఫిర్యాదు చేయడం లేదని కోటక్ స్పష్టం చేశాడు. అయితే ఫోర్టిస్ వ్యవహారశైలిపై చిర్రెత్తుకొచ్చిన గంభీర్ అతని వైపు వేలు చూపిస్తూ 'మేము ఏం చేయాలో అయ్యాడు. ఇద్దరి మధ్య మాటల తూటాలు పేలుతున్న క్రమంలో అక్కడే ఉన్న సితాంశు కోటక్ వివాదాన్ని సద్దుమణిగించే ప్రయత్నం చేశాడు. ఫోర్టిస్‌ను అక్కడి నుంచి పక్కకు తీసికెళ్లి సర్దిచెప్పుతున్న క్రమంలో గంభీర్ మళ్లీ కలుగజేసుకున్నాడు. దీనిపై ఫిర్యాదు చేస్తానన్న ఫోర్టిస్ మాటలకు గంభీర్ కోపంతో ఊగిపోయాడు. 'వెళ్లు ఎక్కడికి వెళ్లి ఫిర్యాదు చేసుకుంటావో చేసుకోపో. నువ్వు మాకు చెప్పనక్కరలేదు. నువ్వు సాధారణ గ్రౌండ్స్‌మెన్‌వి అంతే. అంతకుమించి ఏం లేదు' అంటూ గంభీర్ మాట్లాడిన వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. వీరి మధ్య జరుగుతున్న వివాదాన్ని అక్కడే ఉన్న సహాయక కోచ్‌లు డస్కెటె, మోర్నీ మోర్కెల్ చూస్తూ ఉండిపోయారు. ప్రాక్టీస్ సెషన్ ముగిసిన తర్వాత గంభీర్ రూమ్‌కు వెళ్లిపోగా, ఫోర్టిస్ స్పందిస్తూ 'ఇరు జట్లకు ఇది కీలక మ్యాచ్. అతను(గంభీర్) ఒకింత కోపంగా ఉన్నాడు' అంటూ వ్యాఖ్యానించాడు. ఫుల్ ప్రాక్టీస్‌కీలకమైన ఐదో టెస్టు కోసం టీమ్ఇండియా క్రికెటర్లు ప్రాక్టీస్‌లో మునిగిపోయారు. ఆప్షనల్ ప్రాక్టీస్ కావడంతో కొంత మంది విశ్రాంతి తీసుకోగా, మరికొందరు సీరియస్‌గా ప్రాక్టీస్ చేశారు. సిరీస్ డ్రా చేయాలనుకుంటే మ్యాచ్ కీలకమైన నేపథ్యంలో తుది జట్టు కూర్పుపై ఆసక్తి నెలకొన్నది. నాలుగో టెస్టులో అంతగా ఆకట్టుకోలేకపోయిన శార్దుల్ ఠాకూర్‌తో పాటు యువ పేసర్ అన్షుల్ కంబోజ్‌ను తప్పించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మంగళవారం ప్రాక్టీస్ సెషన్‌లో లెఫ్టార్మ్ పేసర్ అర్ష్‌దీప్‌సింగ్ ఫుల్ ఫిట్‌నెస్‌తో కనిపించగా, గాయం నుంచి తేరుకున్నట్లు కనిపించిన ఆకాశ్‌దీప్ అటు బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు. సింగ్‌కు తోడు చైనామెన్ స్పిన్నర్ కుల్దీప్‌యాదవ్ ప్రాక్టీస్‌లో బిజీగా గడిపాడు. రెగ్యులర్ వికెట్‌కీపర్ రిషబ్ పంత్ స్థానంలో తుది జట్టులోకి రానున్న ధ్రువ్ జురెల్ రాక దాదాపు ఖరారైంది. ప్రాక్టీస్ సెషన్‌లో జురెల్‌కు గంభీర్ సలహాలు, సూచనలు ఇస్తూ కనిపించాడు. ఇదిలా ఉంటే శార్దుల్ స్థానంలో కుల్దీప్, అన్షుల్‌కు బదులుగా ఆకాశ్‌దీప్, అర్ష్‌దీప్‌సింగ్‌లో ఎవరో ఒకరు తుది జట్టులోకి వచ్చే అవకాశం కనిపిస్తున్నది. ఇంతకుమించి భారీ మార్పులేమి ఉండకపోవచ్చు. మాంచెస్టర్ టెస్టులో సెంచరీలతో రాణించిన గిల్, జడేజా, సుందర్‌తో పాటు బుమ్రా, సిరాజ్ ప్రాక్టీస్‌కు దూరంగా ఉన్నారు.

# ఇలా ఇన్వెస్ట్ చేయండి రెండేళ్లలోనే రూ. 10 లక్షలు పొందండి



మీరు తక్కువ సమయంలోనే పెద్ద మొత్తంలో డబ్బు పొందాలని చూస్తున్నారా. అందుకోసం ఓ చక్కటి ప్లాన్ ఉందని ఆర్థిక నిపుణులు తెలిపారు. దీని ప్రకారం మీరు రెండేళ్లలోనే రూ.10 లక్షలు పొందవచ్చు. అది ఎలా అనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. మీరు కొత్త కారు కొనుగోలు, పెళ్లి ఖర్చులు లేదా అత్యవసర నిధులు ఏర్పాటు చేసుకోవడం కోసం ఈ మొత్తాన్ని వినియోగించుకోవచ్చు.దీని కోసం నెలకు..రెండు సంవత్సరాల్లో రూ. 10 లక్షలు రాబట్టడం కొంచెం కష్టం అనిపించవచ్చు. కానీ సరైన ప్లానింగ్, డిసిప్లిన్‌తో మీరు ఈ లక్ష్యాన్ని చేరుకోవచ్చు. దీని కోసం మీరు నెలకు రూ. 40,000 ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది.1. మ్యూచువల్ ఫండ్‌లలో పెట్టుబడి నెలసరి పెట్టుబడి: రూ. 20,000సాధారణ రాబడి: దాదాపు 12మొత్తం పెట్టుబడి: రూ. 4.8 లక్షలు (రెండేళ్లకు)వచ్చే రాబడి : రూ. 61,300మొత్తం విలువ: దాదాపు రూ. 5.41 లక్షలుమ్యూచువల్ ఫండ్లలో రాబడులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ఇవి మార్కెట్‌కు సంబంధించినవి కావడంతో కొంత హెచ్చుతగ్గులు అయ్యే ఛాన్సుంది. అందుకే దీర్ఘకాలిక దృష్టితో ఇన్వెస్ట్ చేస్తే రిస్క్ తక్కువగా ఉంటుంది.2. బంగారంపై పెట్టుబడినెలసరి పెట్టుబడి: రూ. 20,000ఊహించదగిన రాబడి: సుమారుగా 10% మొత్తం పెట్టుబడి: రూ. 4.8 లక్షలు (రెండేళ్లకు)వచ్చే లాభం అంచనా: రూ. 50,903 మొత్తం విలువ: దాదాపుగా రూ. 5.31 లక్షలు బంగారం సురక్షితమైన పెట్టుబడి సాధనంగా గుర్తింపు పొందింది. దీని ధరలలో కొంత హెచ్చుతగ్గులు ఉండవచ్చు కానీ దీర్ఘకాలంలో లాభాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది.డిసిప్లిన్‌తో పెట్టుబడిఒక్కోసారి ఖర్చులు పెరగవచ్చు. అయినా సరే, ప్రతినెలా డబ్బు సేవ్ చేయడంలో క్రమశిక్షణ పాటించాలి. దీనికోసం మీ బ్యాంక్ అకౌంట్ నుంచి ఆటో డెబిట్ సెటప్ చేసుకోవాలి.మార్కెట్ మార్పులకు భయపడకండిమార్కెట్ తాత్కాలికంగా పడిపోతే భయపడవద్దు. వెంటనే ఇన్వెస్ట్‌మెంట్లను తీసేయకండి. ఇది సాధారణమే. కానీ మీరు పెట్టుబడి చేసిన స్కీములు కచ్చితంగా మంచి ఫలితాలను అందిస్తాయి.గమనిక: ఇన్వెస్ట్‌మెంట్ స్కీంలలో పెట్టుబడులు చేయాలని సూచించడం సమాచారం మాత్రమే అందిస్తుంది. మీకు ఆసక్తి ఉంటే నిపుణుల సలహా సూచనలు తీసుకోవడం మంచిది.

# రియల్టీతో బ్యాంకుల రుణానుబంధం



న్యూఢిల్లీ: రియల్ ఎస్టేట్ రంగానికి బ్యాంకుల రుణ వితరణ గత నాలుగేళ్లలో రెట్టింపై 2025 మార్చి నాటికి రూ.35.4 లక్షల కోట్లకు చేరింది. రియల్టీ కన్సల్టెంట్ కొలియర్స్ తాజా నివేదికలో ఈ విషయం తెలిపింది. రియల్టీ రంగంలో కార్యకలాపాలు సాగిస్తున్న టాప్ 50 లిస్టెడ్ కంపెనీల లాభదాయకత, అవి ప్రదర్శిస్తున్న వేగం, మార్కెట్లో వాటి స్థాయి వంటి వి మదింపు చేసి ఈ నివేదిక రూపొందించినట్లు కొలియర్స్ తెలిపింది. 2021 ఆర్థిక సంవత్సరంలో రియల్టీ రంగానికి స్థూల బ్యాంకు రుణాలు రూ.17.8 లక్షల కోట్లుండగా ఈ ఏడాది మార్చి నాటికి రూ.35.4 లక్షల కోట్లకు చేరినట్లు తెలియచేసింది. తీవ్ర ఆటుపోట్ల మధ్యన కూడా ఈ రంగం ఆర్థిక సుస్థిరత ఎంతగానో మెరుగుపడిందని, ఆర్థిక రంగంలోని ఇతర విభాగాలకన్నా మెరుగైన పనితీరు ప్రదర్శిస్తోందని పేర్కొంది. బ్యాంకులు అందిస్తున్న మొత్తం రుణాల్లో సుమారు ఐదింట ఒక శాతం రియల్టీ రంగానికే అందుతున్నట్టు తెలిపింది. ఇతర రంగాల్లోని కంపెనీలతో పోల్చితే వరవతి రేటింగ్ పెంచుకున్న కంపెనీల్లో రియల్టీ రంగానికి చెందినవే అధికంగా ఉన్నట్టు కొలియర్స్ సీఈఓ బాదల్ యాజ్ఞిక్ అన్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో టాప్ 50 కంపెనీల్లో 62% కంపెనీల లాభదాయకత పెరిగిందని, 60 శాతం పైగా కంపెనీల రుణభార స్థాయిలు కూడా సౌకర్యవంతంగా ఉన్నాయని ఆయన చెప్పారు.వృద్ధిపై ఆశావహ దృక్పథంరాబోయే ఆరు నెల కాలానికి దేశీయ ప్రాపర్టీ మార్కెట్ వృద్ధిపై రియల్ ఎస్టేట్ డెవలపర్లు, ఆర్థిక సంస్థలు ఆశావహ దృక్పథంతో ఉన్నట్టు నరెడ్కో, నైట్‌ఫ్రాంక్ అధ్యయనంలో తేలింది. ఈ సంస్థలు 45వ ఎడిషన్ రియల్ ఎస్టేట్ సెంటిమెంట్ ఇండెక్స్‌ను విడుదల చేశాయి. నాలుగు త్రైమాసికాల పతన క్రమానికి స్వస్తి చెప్పిన ఈ సూచీ జనవరి-మార్చి త్రైమాసికంతో పోల్చితే ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 54 పాయింట్లు నుంచి 56 పాయింట్లకు పెరిగింది. రియల్టీ రంగంలో పెరిగిన ఆశావహ వైఖరికి ఇది దర్పణమని నరెడ్కో ప్రెసిడెంట్ హరిబాబు అన్నారు. ఇండస్ట్రియల్, వేర్‌హౌసింగ్ జోరుఈ ఏడాది జూన్‌తో ముగిసిన ఆరు నెల కాలంలో దేశంలో ఇండస్ట్రియల్, వేర్‌హౌసింగ్ విభాగాల లీజింగ్ 63% వృద్ధితో 2.71 కోట్ల చదరపు అడుగులకు పెరిగినట్టు సీబీఆర్ఈ తెలిపింది. ప్రధానంగా 25 శాతం వాటాతో ఇ-కామర్స్ కంపెనీలు డిమాండులో వృద్ధికి దోహదం చేసినట్టు తెలియచేసింది. ద్వితీయ శ్రేణి నగరాల్లో డిమాండ్ మరింతగా పెరిగినట్టు కంపెనీ సీఈఓ, చైర్మన్ అన్షుమన్ మాగజైన్ అన్నారు. నగరాలవారీగా చూసినట్లయితే 73 లక్షల చదరపు అడుగులతో ఢిల్లీ-ఎన్‌సీఆర్ అగ్రస్థానంలో నిలిచింది. 36 లక్షల చదరపు హైదరాబాద్ మూడో స్థానంలో నిలిచింది.

# ఆగస్టు 28 నుంచి దులీప్ ట్రోఫీ



ముంబై: ప్రతిష్టాత్మక దులీప్ ట్రోఫీ షెడ్యూల్ విడుదలైంది. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ) గ్రౌండ్స్ వేదికగా ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 15 దాకా జరుగనుంది. ఒక సీజన్ విరామం తర్వాత మళ్లీ జోనల్ వారీగా జరుగబోయే ఈ టోర్నీలో ఆరు జట్లు (సౌత్, సెంట్రల్, వెస్ట్, ఈస్ట్, నార్త్, నార్త్ ఈస్ట్ జోన్) తలపడనున్నాయి.సౌత్, వెస్ట్ జోన్ జట్లు నేరుగా సెమీఫైనల్స్‌కు అర్హత సాధించగా.. నార్త్ జోన్ ఈస్ట్ జోన్, సెంట్రల్ జోన్ నార్త్ ఈస్ట్ జోన్ మధ్య క్వార్టర్స్ జరుగుతాయి. సెప్టెంబర్ 4 నుంచి 7 దాకా సెమీస్ మ్యాచ్‌లు, 11న ఫైనల్‌ను నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది ఇరానీ కప్‌నకు విదర్భ ఆతిథ్యమివ్వనుంది. రంజీ ట్రోఫీ చాంపియన్స్ కావడంతో విదర్భకు ఇరానీ కప్ ఆతిథ్యం దక్కింది.

# హైదరాబాద్‌లో బ్రిగేడ్ గ్రూప్ కొత్త ప్రాజెక్టులు

రూ.970 కోట్ల ఆదాయానికి అవకాశం ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బ్రిగేడ్ గ్రూప్ హైదరాబాద్‌లో మరో రెండు లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్టులు చేపట్టింది. నగరంలోని మోతీనగర్ ప్రాంతంలో పది ఎకరాల్లో ఈ రెండు ప్రాజెక్టులు చేపట్టినట్టు తెలిపింది. ఈ గ్రూప్ ఇప్పటికే మోతీనగర్‌లో బ్రిగేడ్ సిటాడెల్ పేరుతో ఒక ప్రీమియం రెసిడెన్షియల్ ప్రాజెక్టు నిర్మిస్తోంది. దీనికి సమీపంలోనే బ్రిగేడ్ సిటాడెల్ 2, సిటాడెల్ 3 పేరుతో 10 లక్షల ఎస్ఎఫ్‌టీలో మరో రెండు రెసిడెన్షియల్ ప్రాజెక్టులు చేపడుతోంది.ప్రాజెక్టు ప్రత్యేకతలు 10 లక్షల ఎస్ఎఫ్‌టీలో 405 లగ్జరీ 3 బీహెచ్‌కే, 4 బీహెచ్‌కే ఫ్లాట్లు.రూ.970 కోట్ల ఆదాయానికి అవకాశంరెండు ప్రాజెక్టుల్లోనూ అత్యాధునిక సదుపాయాలు



# కుల్దీప్ అర్ష్‌దీప్ ఖరారేనా

**ఆసక్తికరంగా భారత జట్టు కూర్పు**
**రేపటినుంచే ఆఖరి టెస్టు**





**లండన్:** వీరోచిత పోరాటంతో నాలుగో టెస్టును డ్రా చేసుకున్న భారత్.. సిరీస్ ఆశలను సజీవంగా నిలబెట్టుకొంది. గురువారం నుంచి ఓవల్‌లో జరిగే ఐదో, ఆఖరి టెస్టులో గెలిచి సిరీస్‌ను సమం చేయాలన్న పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలో టీమిండియా తుది జట్టు కూర్పు ఆసక్తిగా మారింది. అయితే, పరిస్థితులను బట్టి ఊహించిన దానికంటే ఎక్కువ మార్పులు చోటు చేసుకొనే అవకాశం ఉందని సమాచారం. ముఖ్యంగా వికెట్ల పడగొట్టగల బౌలర్ కోసం భారత్ వెదుకుతోంది. స్టార్ పేసర్ బుమ్రా విషయం సస్పెన్స్‌గా మారింది. మాంచెస్టర్ టెస్ట్‌లో పేస్ తగ్గింది బౌలింగ్ చేయడంతో అతడి ఫిట్‌నెస్‌పై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కానీ, బుమ్రా బౌలింగ్ చేసేంత ఫిట్‌గా ఉన్నాడని బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్ చెప్పాడు. కానీ, టీమ్ మేనేజ్‌మెంట్ మాత్రం మ్యాచ్ ముందు మాత్రమే బుమ్రాపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. నాలుగు టెస్ట్‌ల్లో కలిపి బుమ్రా దాదాపు 120 ఓవర్లు బౌల్ చేశాడు. ఒక్క ఓల్డ్ ట్రాఫోర్డ్‌లోనే 33 ఓవర్లు వేశాడు. ఒకవేళ బుమ్రాకు విశ్రాంతినిస్తే.. అతడి స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలనేది పిచ్ పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. కాగా, స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను గత నాలుగు మ్యాచ్‌లూ బెంచ్‌కే పరిమితం చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో అతడికి ఆఖరి టెస్ట్‌లో ఆడించడం ఖాయంగా భావిస్తున్నారు. గాయపడిన పేసర్లు అర్ష్‌దీప్, ఆకాశ్‌దీప్ కూడా ఫిట్‌నెస్ సాధించారని కోచ్ గంభీర్ తెలిపాడు. అయితే, అన్షుల్ కాంబోజ్, శార్దూల్ ఠాకూర్‌పై వేటు పడుతుందన్న ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి.కాంబోజ్ స్థానంలో ఆకాశ్‌దీప్ రీఎంట్రీ ఇవ్వనుండగా.. బుమ్రా దూరమైతే ఆ స్థానం కోసం అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ పోటీలో ఉన్నారు.గాయపడిన పేసర్లు అర్ష్‌దీప్, అయితే అర్ష్‌దీప్ ఎంపిక దాదాపు ఖరారైనట్టే చెబుతున్నారు. ఇక శార్దూల్ బంతితో తీవ్రంగా నిరాశపర్చడం.. కుల్దీప్‌కు మార్గం సుగమం చేసిందని భావిస్తున్నారు. బ్యాటింగ్ విభాగంలో పెద్దగా మార్పులు లేవని తెలుస్తోంది. గాయపడిన రిషబ్ పంత్ సిరీస్ నుంచి అవుట్ కాగా.. అతడి స్థానంలో ధ్రువ్ జురెల్ ఆడడం దాదాపుగా ఖరారైంది.

# డౌన్ ట్రెండ్‌లో బంగారం క్రమేణా క్షీణిస్తున్న ధరలు



బంగారం, వెండి ధరలు రోజురోజుకింత పడిపోతున్నాయి. దేశ రాజధాని నగరం ఢిల్లీలో మంగళవారం 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పుత్తడి 10 గ్రాముల రేటు మరో రూ.200 క్షీణించి రూ.98వేల మార్కుకు దిగువన రూ.97,820గా నమోదైంది. ఈ మేరకు అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. నిజానికి గత 5 రోజులుగా పసిడి విలువ అంతకంతకూ దిగజారిపోతూనే వస్తున్నది. ఈ డౌన్ ట్రెండ్‌లో మొత్తంగా రూ.3,200 తగ్గడం గమనార్హం. కాగా, అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఈయూ)ల మధ్య వాణిజ్య ఒప్పందం, డాలర్‌కు మద్దతుగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఈసారి ద్రవ్యసమీక్షలో వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచుతుందన్న అంచనాలు.. గోల్డ్ మార్కెట్‌లో ధరల పతనానికి దారి తీశాయని మార్కెట్ విశ్లేషకులు చెప్తున్నారు. హైదరాబాద్ మార్కెట్‌లోనూ బంగారం, వెండి ధరలు దిగొస్తున్నాయి. వరుసగా ట్రేడింగ్ జరిగిన గత 5 రోజుల్లో తులం 24 క్యారెట్ పసిడి ధర రూ.2,510, 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) రేటు రూ.2,300 చొప్పున క్షీణించాయి. మంగళవారం 24 క్యారెట్ బంగారం విలువ 10 గ్రాములు రూ.110 తగ్గి రూ.99,820 వద్ద, 22 క్యారెట్ రూ.100 దిగి రూ.91,500 వద్ద నిలిచాయి. అంతర్జాతీయ మార్కెట్ విషయానికొస్తే.. స్పాట్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ రేటు 9.48 డాలర్లు పెరిగి 3,324.11 డాలర్లుగా ఉన్నది. వెండి 38.14 డాలర్లు పలికింది.వెండి ధర.ఢిల్లీ మార్కెట్‌లో మార్కెట్‌లోనూ బంగారం,కిలో వెండి ధర మంగళవారం స్థిరంగా రూ.1,13,000గానే ఉన్నది. అయితే గత 5 రోజుల్లో రూ.5,000 పడిపోయింది. ఈ నెల 23న కిలో వెండి రేటు రూ.4,000 ఎగిసి మునుపెన్నడూ లేనివిధంగా ఆల్‌టైమ్ హై రికార్డును నెలకొల్పుతూ రూ.1,18,000 పలికిన విషయం తెలిసిందే. తులం పసిడి ధర సైతం రూ.1,000 పుంజుకొని రూ.1,01,020గా నమోదైంది. మరో రూ.581 పెరిగితే.. ఈ ఏడాది ఏప్రిల్‌లో నమోదైన ఆల్‌టైమ్ హై రికార్డు కనుమరుగయ్యేది. ఏప్రిల్ 22న తొలిసారి 1,01,600 స్థాయిని తాకింది.

# ప్రీక్వార్టర్స్‌కు సాత్విక్ ద్వయం

మకావు: సాత్విక్-చిరాగ్ జోడీ మకావు ఓపెన్‌లో ప్రీక్వార్టర్స్‌కు చేరుకోగా.. గాయత్రి జంటకు తొలి రౌండ్‌లోనే షాక్ తగిలింది. పురుషుల డబుల్స్‌లో మంగళవారం జరిగిన తొలి రౌండ్‌లో రెండో సీడ్ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జంట 21-13, 21-15తో మలేసియాకు చెందిన లో హాంగ్ యి-ఎన్జి ఇంగ్ చియాంగ్‌పై సునాయాసంగా గెలిచింది. కాగా, మహిళల డబుల్స్‌లో టాప్ సీడ్ గాయత్రి గోపీచంద్-ట్రీసా జాలీ జంట 21-16, 20-22, 15-21తో చైనీస్ తైపీకి చెందిన లిన్ గ్జియా మిన్-పెంగ్ యు వి చేతిలో ఓడింది..టాప్-10లోకి సాత్విక్ జోడీ..: బీడబ్ల్యూఎఫ్ పురుషుల డబుల్స్ ర్యాంకింగ్స్‌లో సాత్విక్ జోడీ మళ్లీ టాప్-10లోకి దూసుకొచ్చింది. తాజా ర్యాంక్ జాబితాలో సాత్విక్-చిరాగ్ జంట మూడు స్థానాలు మెరుగుపర్చుకొని 9వ ర్యాంక్‌లో నిలిచింది. సింగిల్స్‌లో లక్ష్య సేన్ రెండు ర్యాంక్‌లు మెరుగుపర్చుకొని 17వ స్థానంలో, ప్రణయ్ 33వ ర్యాంక్‌లో ఉన్నారు. పీవీ సింధు 15వ ర్యాంక్‌లో నిలకడగా కొనసాగుతుండగా.. 17 ఏళ్ల ఉన్నతి హుడా కెరీర్ బెస్ట్ 31వ ర్యాంక్ సాధించింది.

## రిషబ్ శెట్టితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కొత్త చిత్రం

కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక కొత్త చిత్రాన్ని నిర్మించబోతోంది. ఈ మేరకు చిత్ర నిర్మాణ సంస్థ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. చిత్రానికి అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ విషయాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సోషల్ మీడియాలో తెలుపుతూ.. "అన్ని తిరుగుబాటులకు యుద్ధరంగమే ఆధారం కాదు. కొన్ని విధిచేత ఎంపిక చేయబడతాయి, ఇది ఒక తిరుగుబాటుదారుని కథ" అంటూ పోస్ట్ చేసింది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తుండగా, సాయి సౌజన్య కూడా ఈ నిర్మాణంలో పాలుపంచుకుంటుంది. ఫార్చ్యూన్ 4 సినిమాస్ శ్రీకర స్టూడియోస్ ఈ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నాయి. రిషబ్ శెట్టి చివరిగా 'కాంతార' చిత్రంతో దేశవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు ఆయన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తో కలిసి పనిచేయడం, మరియు అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహించడం ఈ సినిమాపై భారీ అంచనాలను




పెంచాయి. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

## ఆ హీరోయిన్‌ని నాగార్జున 15 సార్లు చెంపదెబ్బ కొట్టాడా

తాజాగా ఓ నటి నాగార్జునకి సంబంధించిన సీక్రెట్ బయటపెట్టి అందరు ఉలిక్కిపడేలా చేసింది. నాగార్జున తన చెంపపై ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 15 సార్లు కొట్టాడని చెప్పుకొచ్చింది. మరి ఆ నటి ఎవరనే కదా మీ డౌట్. ఫిజా సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఇషా కొప్పికర్. ఈ అమ్మడు హిందీతోపాటు తెలుగు చిత్రాల్లో కూడా నటించింది. అక్కినేని నాగార్జున నటించిన చంద్రలేఖ సినిమాలో కనిపించి ఎంతగానో అలరించింది. అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఈ భామ కాంటేలోని ఇష్క్ సముందర్ కంపెనీలోని ఖల్లాస్ వంటి స్పెషల్ సాంగ్స్ చేసింది. అయితే చంద్రలేఖ సినిమాలో ఈ భామ తన నటనతో ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకర్షించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో చంద్రలేఖ సినిమా షూటింగ్ సమయంలో జరిగిన సంఘటనని పంచుకుంది. చంద్రలేఖ చిత్రం నాకు రెండో సినిమా కాగా, ఇందులో నాగ్ నన్ను కోపంగా కొట్టే సీన్ ఒకటి ఉంటుంది. అయితే ఆయన మొదట నన్ను మెల్లగా కొట్టారు. సీన్ పండలేదు. గట్టిగానే కొట్టండి అని నాగార్జునకి చెప్పాను. అయితే ఆ సీన్ బాగా రావడం కోసం నా చెంపపై నాగార్జున 14,15 సార్లు కొట్టారు. సీన్ పూర్తయ్యాక నా ముఖం అంతా కందిపోయింది. చెంపపై వాతలు పడ్డాయి. నాగార్జున నా పరిస్థితి చూసి క్షమాపణలు చెప్పారు. అప్పుడు సన్నివేశం డిమాండ్ చేసినప్పుడు ఇలాంటివి సహజమే అని అన్నాను అంటూ ఇషా కొప్పికర్ ఆనాటి విషయాలని గుర్తు చేసుకుంది. 1997లో వరప్రసాద్ అనే సినిమాలో గెస్ట్ రోల్ చేసింది. ఇక తన రెండో సినిమాగా చంద్రలేఖ చిత్రం చేసింది. ఆ తర్వాత తెలుగు, తమిళం,హిందీ భాషలలో పలు సినిమాలు చేసింది. 2017లో నిఖిల్ హీరోగా వచ్చిన కేశవ చిత్రంలో కూడా కనిపించింది. దాదాపు 80కి పైగా సినిమాలు



చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడ మరాఠి, హిందీ చిత్రాలలో నటిస్తూ బిజీగా ఉంది. మరోవైపు వెబ్ ఇషా కొప్పికర్ ఆనాటి సిరీస్‌లు కూడా చేస్తుంది. ఆ మధ్య ఇండస్ట్రీలో తనకు ఎదురైన అనుభవాల గురించి బహిరంగంగా మాట్లాడారు. దాదాపు 29 ఏళ్ల నాటి విషయాన్ని బయటపెట్టింది. 18 ఏళ్ల వయసులో ఒక నటుడు నా దగ్గరకు వచ్చి తనతో స్నేహంగా ఉండాలని.. అప్పుడే అవకాశాలు వస్తాయని చెప్పారు. ఆ స్టార్ హీరో తనను ఒంటరిగా కలవడానికి రమ్మన్నాడు. అంతేకాదు.. నా వెంట డ్రైవర్ కూడా ఉండకూడదని చెప్పాడు. ఒంటరిగా రావాలని నిర్మాతలుచాలాసార్లు చెప్పారు అని పేర్కొంది ఇషా.

## పూరితో డార్లింగ్ ముచ్చట్లు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తాజా చిత్రం 'ది రాజా సాబ్' షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఈ మధ్య వచ్చిన మూవీ టీజర్ తో ఈ సినిమాపై అందరి అంచనాలు అంబరాన్ని తాకా యి. విఎఫ్ఎక్స్ వర్క్ ఈ మధ్య కాలంలో ఏ సినిమాలోనూ లేనంత గొప్పగా ఉందంటూ ప్రశంసలు దక్కాయి. విశేషం ఏమంటే... జూలై 29న ప్రముఖ బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ బర్త్ డే సందర్భంగా 'ది రాజా సాబ్' టీమ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ ఓ పోస్టర్ ను రిలీజ్ చేసింది. ఇదే రోజు... ఈ సినిమా షూటింగ్ లో పాల్గొన్న ప్రభాస్ ఫోటో అన్ అఫీషియల్ గా బయటకు వచ్చేసింది. ఈ ఫోటోను పూరి జగన్నాథ్ టీమ్ విడుదల చేసింది. 'రాజా సాబ్' షూటింగ్ స్పాట్ కు పూరి జగన్నాథ్ ఛార్మి వెళ్ళి ప్రభాస్ ను కలిశారు. ప్రభాస్...



పూరి ఆత్మీయంగా ఆలింగం చేసుకుని కాసేపు మాట్లాడాడు. ఆ స్టిల్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ప్రభాస్ హీరోగా పూరి జగన్నాథ్ 2008లో 'బుజ్జిగాడు' ఆ తర్వాత సంవత్సరమే 'ఏక్ నిరంజన్' చిత్రాలను రూపొందించాడు. ఇవి గొప్ప విజయాలను అందుకోకపోయినా ప్రభాస్ కు ఆ సమయంలో కాస్తంత ఓదార్పును కలిగించాయి. ఎందుకంటే 'బుజ్జిగాడు' కంటే ముందు వచ్చిన 'పౌర్ణమి, మున్నా' సినిమాలు కమర్షియల్ గా ఆడలేదు. అలానే 'ఏక్ నిరంజన్' కు ముందు వచ్చిన 'బిల్లా' సినిమా సైతం కాస్ట్ ఫెయిల్యూర్ అయ్యింది. అయితే పూరి తనదైన శైలిలో 'బుజ్జిగాడు' తీశాడు. అందులో ప్రభాస్, త్రిష జంట, మోహన్ బాబు ప్రత్యేక పాత్ర జనాలను ఆకట్టుకుంది. అలానే 'ఏక్ నిరంజన్' మూవీతోనే బాలీవుడ్ భామ కంగనా రనౌత్ టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఈ రెండు సినిమాలు మ్యూజికల్ హిట్స్. అప్పటి నుండి ప్రభాస్ కు పూరి అంటే ప్రేమ, గౌరవం కూడాను. ఇక ఛార్మి... ప్రభాస్ చిత్రాలు 'చక్రం, పౌర్ణమి'లో నటించింది. సో... ఓల్డ్ ఫ్రెండ్స్ ముగ్గురూ మళ్ళీ కలుసుకున్నట్టు అయ్యింది. ఇదిలా ఉంటే... మారుతీ దర్శకత్వంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేతి టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న పాన్ ఇండియా మూవీ 'ది రాజా సాబ్' డిసెంబర్ 5న విడుదల కాబోతోంది. పూరి జగన్నాథ్ ప్రస్తుతం విజయ్ సేతుపతిహీరోగాఓ సినిమాను తెరకెక్కిస్తున్నారు.

## బెట్టింగ్ యాప్ కేసులో దూకుడు పెంచిన ఈడీ

## అధికారులు విచారణకు ప్రకాశ్ రాజ్

బెట్టింగ్ యాప్ కేసుకి సంబంధించి ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఇటీవల బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసిన ఈడీ, ఇటీవల ప్రముఖ నటుడు ప్రకాశ్‌రాజ్ కు కూడా నోటీసులు పంపింది. ఈడీ అధికారుల నుంచి వచ్చిన సమన్ల మేరకు ప్రకాష్‌రాజ్(బుధవారం, జూలై 30) విచారణకు హాజరు అయ్యారు. బషీర్ బాగ్ లోని ఈడీ కార్యాలయానికి కొద్ది సేపటి క్రితమే ప్రకాశ్ రాజ్ వచ్చారు. ఆయన 'జంగిల్ రమ్మీ' అనే బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన యాడ్‌లో నటించినట్టు చెబుతూ, అదే ఆధారంగా నోటీసులో ఆయన పేరు చేర్చినట్లు తెలుస్తోంది. ఈ కేసులో తెలంగాణ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు దర్యాప్తు మొదలుపెట్టారు. సినీ ప్రముఖులు బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేయడం వల్ల ఎంతోమంది ఆకర్షితులై, భారీగా ఆర్థిక నష్టాలు మూటగట్టుకున్నారని, కొందరు తీవ్ర నిర్ణయాలు కూడా తీసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటివరకు 36 మంది సినీ ప్రముఖులకు ఈడీ నోటీసులు పంపినట్టు సమాచారం. వారి ప్రమోషన్ల వల్లే ప్రజలు బెట్టింగ్‌కు ఆకర్షితులయ్యారని, దానివల్ల మానసిక, ఆర్థిక దెబ్బతిన్నారని బాధితులు పోలీసులకు ఫిర్యాదులు చేశారు. బెట్టింగ్ యాప్స్‌ను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు దర్యాప్తును వేగవంతం చేయగా, అదే సమయంలోసినీ ప్రముఖులు బెట్టింగ్ యాప్స్‌ను ఈడీ కూడా తనదైన శైలిలో విచారణను కొనసాగిస్తోంది. ఈ కేసులో ప్రకాష్‌రాజ్ విచారణ ఎలా సాగుతుందో, తదుపరి చర్యలు ఏలా ఉంటాయి అన్నది ఇప్పుడు అందరిలో ఆసక్తిగా మారింది. ఇప్పటికే టాలీవుడ్ నటులకు సినీ ప్రముఖులు బెట్టింగ్ యాప్స్‌ను ఈడి నోటీసులు పంపగా, రానా దగ్గుబాటి ఈ నెల 23న హాజరు కావల్సి ఉంది. పలు కారణాల వలన తర్వాత హాజరు అవుతానని చెప్పినట్టు సమాచారం. ఇక ప్రకాష్ రాజ్ ఈ నెల 30న హాజరు కాగా , మంచు లక్ష్మి ఆగస్ట్ 13న విచారణకు హాజరు కావాలి అని ఈడి నోటీసులు పంపిన విషయం తెలిసిందే.



## రవితేజ మల్టీప్లెక్స్ ఓపెనింగ్ ఫీచర్స్ మాములుగా లేవుగా

సూపర్ స్టార్ మహేశ్ బాబు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తరహాలో టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ సైతం బిజినెస్ రంగంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వారి లాగానే ఏఆర్టీ సినిమాస్ అంటూ మల్టీప్లెక్స్ రంగంలోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటివరకు మల్టీప్లెక్స్ మొఖం ఎరుగని హైదరాబాద్ తూర్పు (ఈస్ట్)లో ఏసియన్ సునీల్ భాగస్వామ్యంతో నిర్మించిన ఓ భారీ మల్టీప్లెక్స్‌ను గురువారం కింగ్డమ్ సినిమాతో గ్రాండ్‌గా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి విజయ్ దేవరకొండఅండ్ టీమ్ రానున్నట్లు సమాచారం. అయితే ముందుగా పవన్ కల్యాణ్ హారిహర వీరమల్లు సినిమాతోనే ఈ మల్టీప్లెక్స్‌ను ప్రారంభించాలని అనుకున్నప్పటికీ నిర్మాణానంతర పనుల వల్ల జాప్యం జరిగింది. ప్రతి రోజూ లక్షలాది వాహనాల రాకపోకలు, ప్రయాణికులు, స్థానికులతో నిత్యం సందడిగా ఉండే విజయవాడ హైవేపై వనస్థలిపురంప్రధాన కూడలిలో ఉన్న ఈ మల్లీప్లెక్స్ సెంటరాఫ్ ఎట్రాక్షన్ కానుంది. కాగా ఈ మల్లీప్లెక్స్‌లో ఆరు స్క్రీన్లు ఉండనుండగా, ఇందుకోసం కోసం హై టెక్నాలజీని ఉపయోగించారు. అలాగే ప్రపంచ స్థాయి సినిమా అనుభవం కోసం ప్రత్యేకమైన ఫీచర్స్ ఉన్న 4కే క్వాలిటీ ప్రొజెక్షన్, అల్ట్రా క్లియర్ విజువల్స్‌తో 57 అడుగుల వెడల్పు భారీ స్క్రీన్ సైతం ఏర్పాటు చేశారు. వీటిలో 1,



2, 5, స్క్రీన్లు డాల్బీ 7.1 లేజర్ ప్రొజెక్షన్ 7.1 తో ఉండగా 3,4,6 స్క్రీన్లు డాల్బీ అట్మోస్ లేజర్ ప్రొజెక్షన్ తో ఉన్నాయి. అయితే ఇందులోనే 6వ నంబర్ స్క్రీన్ ఎపిక్ స్క్రీన్‌గా భారీగా ఉండనుంది. కాగా బుధవారం రవితేజ సమక్షంలో పూజలు నిర్వహించి జూలై 31న విజయ్ దేవరకొండ కింగ్డమ్ సినిమాతో ఈ మల్టీప్లెక్స్‌ను ప్రారంభించనున్నారు. ఈ రోజు మధ్యాహ్నం నుంచి టికెట్లు సైతం అందుబాటులోకి రానుండగా మహావతార్ నరసింహా, హారిహర వీరమల్లు, ఫెంటాస్టిక్ ఫోర్, సియారా సినిమాలు సైతం ప్రదర్శితం కానున్నాయి. అయితే.. తత్వ మాల్‌గా పిలవబడే ఈ మాల్, ఈ మల్టీప్లెక్స్ ఎర్పాటుతో ఎన్నాళ్ల నుంచో ఎల్బీ నగర్ పరిసర ప్రాంతాల చిరకాల కోరిక నెరవేరినట్లైంది. ప్రసాద్స్, జీవీకే, ఇనార్బిట్ మాల్‌లో ఉండే షాపింగ్, కిడ్స్ ప్లే జోన్లు కూడా ఇందులో ఉండనున్నాయి.

## విజయ్ దేవరకొండ భారీ కటౌట్

టాలీవుడ్ ఇండస్ట్రీలో రూపొందుతోన్న భారీ చిత్రాల్లో 'కింగ్‌డమ్' ఒకటి. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా కోసం అడియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ముఖ్య పాత్రలు పోషిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై నిర్మిస్తున్నారు. విడుదలకు ముందే పోస్టర్స్, సాంగ్స్ ద్వారా క్యూరియాసిటీ పెరిగింది. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జూలై 31న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాను గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నారు. ఇటీవల విడుదలైన ట్రైలర్ హైప్ క్రియేట్ చేసింది. విడుదలకు ముందే పోస్టర్స్, సాంగ్స్ ద్వారా క్యూరియాసిటీ పెరిగింది. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జూలై 31న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాను గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నారు. ఇటీవల విడుదలైన ట్రైలర్ హైప్ క్రియేట్ చేసింది. ఇదిలా ఉంటే.. ఈ సినిమా విడుదలను పురస్కరించుకుని హైదరాబాద్ లోని సుదర్శన్ థియేటర్ వద్ద ఫ్యాన్స్ 75 అడుగుల విజయ్ దేవరకొండ కటౌట్ ఏర్పాటు చేశారు. కింగ్ డమ్ మూవీ లుక్ లో విజయ్ భారీ కటౌట్ పెట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇదిలా ఉంటే.. ఈ సినిమా విడుదలను పురస్కరించుకుని హైదరాబాద్ లోని సుదర్శన్ థియేటర్ వద్ద ఫ్యాన్స్ 75 అడుగుల విజయ్ దేవరకొండ కటౌట్ ఏర్పాటు చేశారు. కింగ్ డమ్ మూవీ లుక్ లో విజయ్ భారీ కటౌట్ పెట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం విజయ్ భారీ కటౌట్ ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. ఈ సినిమా కోసం ప్రతి ఒక్కరు ప్రాణం పెట్టి పనిచేశారని.. అభిమానులకు కచ్చితంగా ఈ మూవీ నచ్చుందని ప్రీ రిలీజ్ వేడుకలో అన్నారు విజయ్ దేవరకొండ. అభిమానులు తనకు దేవుడు ఇచ్చిన వరమని అన్నారు. ప్రస్తుతం విజయ్ భారీ కటౌట్ ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. ఈ సినిమా కోసం ప్రతి ఒక్కరు ప్రాణం పెట్టి పనిచేశారని.. అభిమానులకు కచ్చితంగా ఈ మూవీ నచ్చుందని ప్రీ రిలీజ్ వేడుకలో అన్నారు విజయ్ దేవరకొండ. అభిమానులు తనకు దేవుడు ఇచ్చిన వరమని అన్నారు. కింగ్ డమ్ సినిమా విజయ్ కెరీర్ లో మైల్ స్టోన్ గా నిలుస్తుందని అన్నారు సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్. ఈ సినిమాకు ఆయన సంగీతం అందిస్తుండగా.. ఇదివరకు విడుదలైన పాటలు ఆకట్టుకున్నాయి. 'కింగ్‌డమ్' కథ చాలా బలంగా, అద్భుతంగా ఉందని ట్రైలర్ తో స్పష్టమైంది. కింగ్ డమ్ సినిమా విజయ్ కెరీర్ లో మైల్ స్టోన్ గా నిలుస్తుందని అన్నారు సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్. ఈ సినిమాకు ఆయన సంగీతం అందిస్తుండగా.. ఇదివరకు విడుదలైన పాటలు ఆకట్టుకున్నాయి. 'కింగ్‌డమ్' కథ చాలా బలంగా, అద్భుతంగా ఉందని ట్రైలర్ తో స్పష్టమైంది





Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com